ప్రభాత
# నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | TGTEL/25/A0100 | వాస్తవాలే వార్తలుగా..
17.5.2025 శనివారం Saturday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 328 | పేజీలు : 10 Pages : 10 | Published from : Karimnagar Circulated to : Telangana

రిపోర్టర్లు కావలెను
జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.
తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.
9119949944
7897222788 - 7897222789

# ట్రైలర్ మాత్రమే చూపాం
## అసలు సినిమా చూస్తామంటే చూపిస్తాం



- ఉగ్రవాదాన్ని ఆపకపోతే తడాఖా చూపుతాం
- మరోమారు పాక్‌కు రాజ్‌నాథ్ ఘాటు హెచ్చరిక
- భుజ్ ఎయిర్‌బేస్‌ను సందర్శించిన రక్షణ మంత్రి

భుజ్, మే 16: దేశ రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పాకిస్తాన్‌కు మాస్ వార్నింగ్ ఇచ్చారు. పాక్ గుండెల్లో రైళు పరిగెత్తించిన ఆపరేషన్ సిందూర్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు చూసిందంతా ఓ ట్రైలర్ మాత్రమేనని అన్నారు. శుక్రవారం భుజ్ ఏయిర్‌బేస్‌లో రాజ్‌నాథ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఇండియన్ ఏయిర్‌ఫోర్స్ అధికారులతో ముచ్చటించారు. ఆయన మాట్లాడుతూ.. ' ఆపరేషన్ సిందూర్ ముగియలేదు. ఇప్పటి వరకు చూసిందంతా ట్రైలర్ మాత్రమే. సరైన సమయం వచ్చినపుడు ప్రపంచం మొత్తానికి పూర్తి సినిమా చూపిస్తాం. పాకిస్తాన్‌ను ఇప్పుడు ప్రొబేషన్ పీరియడ్‌లో పెట్టాము. పాక్ తన బుద్ధి మార్చుకుంటే పర్లేదు. లేకపోతే కఠినమైన శిక్షలు వేస్తాం' అని అన్నారు. ఏయిర్‌ఫోర్స్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

04



## ఆపరేషన్ సిందూర్‌తో భారత్ శక్తి చాటాం
- కేంద్ర హోం మంత్రి అమిత్ షా

# రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్
## నాణ్యమైన విద్యుత్ సరఫరా కీలకం

- వచ్చే మూడేళ్లలో మరింతగా పెరిగే ఛాన్స్
- డిమాండ్‌కు అనుగుణంగా ఉత్పత్తికి లక్ష్యం
- ట్రాన్స్‌ఫార్మర్లు, సబ్‌స్టేషన్ల అప్‌గ్రేడేషన్‌పై దృష్టి
- ఫ్యూచర్ సిటీలో అండర్ గ్రౌండ్ విద్యుత్
- స్మార్ట్ పోల్స్ వినియోగంపై దృష్టి సారించాలి
- సీఎం రేవంత్ స్పష్టీకరణ

**హైదరాబాద్, మే 16:** వచ్చే మూడేళ్లలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరుగుతుందని, అందుకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఈ మేరకు సబ్‌స్టేషన్లు అప్‌గ్రేడ్ చేసుకోవాలని అధికారులకు సీఎం సూచించారు. విద్యుత్‌శాఖపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు. భవిష్యత్‌లో డేటా సెంటర్ల హబ్‌గా హైదరాబాద్ మారబోతోంది. విద్యుత్ లైన్ల ఆధునికీకరణపై దృష్టి సారించాలి. ఫ్యూచర్‌సిటీలో పూర్తిగా భూగర్భ విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయాలన్నారు. అక్కడ విద్యుత్ టవర్లు, లైన్లు, స్తంభాలు కనిపించకూడదు. గ్రేటర్ పరిధిలో స్మార్ట్‌పోల్స్‌ను ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేయాలని అన్నారు. ఓఆర్ఆర్‌లో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు.

మిగతా 2 లో



## వానకాలం పంటలకు సన్నద్ధత
- అందుబాటులో ఎరువులు, విత్తనాలు
- అధికారులను ఆదేశించిన సీఎం
- సచివాలయంలో అధికారులు, మంత్రి తుమ్మలతో సమీక్ష

02



02

# ఆరుగురు ఉగ్రవాదుల హతం
- ప్రకటించిన భారత బలగాలు

జమ్మూ కశ్మీర్‌లోని రెండు వేర్వేరు ప్రాంతాల్లో మొత్తం ఆరుగురు ఉగ్రవాదులను ఇండియన్ ఆర్మీ మట్టుబెట్టింది. నిఘా వర్గాల సమాచారంతో సెర్చ్ ఆపరేషన్ చేపట్టామని, 48 గంటల్లో ఆరుగురు ఉగ్రవాదుల్ని మట్టుబెట్టినట్లు- ఫోర్స్ మేజర్ జనరల్ ధనంజయ్ జోషి తెలిపారు.



## మంత్రి కొండా సురేఖ నిజాలు మాట్లాడారు
- తెలంగాణలో కాంగ్రెస్ కమిషన్ సర్కార్
- ఎక్స్ వేదికగా పోస్ట్ చేసిన కేటీఆర్
- తన వ్యాఖ్యలపై దుష్ప్రచారం చేస్తున్నారన్న సురేఖ

03



# హజ్ యాత్రికులకు వీడ్కోలు

శుక్రవారం నాంపల్లి హజ్ హౌజ్ వద్ద హజ్ యాత్రికుల బస్సులను సీఎం రేవంత్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. యాత్రికులకు శుభాభినందనలు తెలిపారు. హజ్ యాత్రికుల సౌకర్యార్థం రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలోని మామిడిపల్లిలో వసతి భవనం (రూబత్) నిర్మించాలని ప్రభుత్వం సంకల్పించిందని చెప్పారు.



03

# ఆపరేషన్ సిందూర్ విజయోత్సవం
- ఆర్మీకి కృతజ్ఞతగా నేడు బిజెపి తిరంగా యాత్ర
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి



## బీజేపీ బలంగా ఉంది
- ఇండియా బ్లాక్ బలపడితేనే ఎదుర్కోగలం
- మాజీ మంత్రి చిదంబరం వ్యాఖ్యలు

03

## మంత్రివర్గ విస్తరణను అడ్డుకుంటున్నదే రేవంత్



02

- రాష్ట్రం దివాళా తీసిందన్నా పట్టించుకోని భట్టి
- ఇద్దరి మధ్య తారాస్థాయిలో విభేదాలు
- బిజెఎల్‌పి నేత సంచలన వ్యాఖ్యలు

# కొనసాగుతున్న సరస్వతీ పుష్కరాలు
- రెండోరోజు పుణ్యస్నానం ఆచరించిన భట్టి దంపతులు

02

కాళేశ్వరంలో సరస్వతి పుష్కరాలు అట్టహాసంగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలోనే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దంపతులు శుక్రవారం సరస్వతి పుష్కరాలల్లో పుణ్యస్నానం చేశారు.



# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




# 48 గంటల్లో ఆరుగురు ఉగ్రవాదుల హతం



**శ్రీనగర్, మే 16 :** జమ్మూ కశ్మీర్‌లోని రెండు వేర్వేరు ప్రాంతాల్లో మొత్తం ఆరుగురు ఉగ్రవాదులను ఇండియన్ ఆర్మీ మట్టుబెట్టింది. నిఘా వర్గాల సమాచారంతో సెర్చ్ ఆపరేషన్ చేపట్టామని, 48 గంటల్లో ఆరుగురు ఉగ్రవాదుల్ని మట్టుబెట్టినట్లు- ఫోర్స్ మేజర్ జనరల్ ధనంజయ్ జోషి తెలిపారు. గత మార్చిలో జరిగిన ఓ హత్యలో ఈ ఆరుగురు ఉగ్రవాదుల్లో ఒకరి ప్రమేయం ఉందని తెలిపారు. పుల్వామా పరిధి కేలార్‌లోని ఎత్తైన ప్రాంతాల్లో ఉగ్రవాదులు దాగి ఉన్నట్లు- మే 12న ఇండియన్ ఆర్మీకి సమచారం అందింది. దీంతో వారిని మట్టుబెట్టేందుకు రంగంలోకి దిగింది. ఈ క్రమంలో మొదటగా అనుమానిత ప్రాంతంలోని ప్రజలందరినీ ఖాళీ చేయించారు. మరుసటి రోజు ఉదయం ఉగ్రవాదుల కదలికలను గమనించిన సైనికులు కాల్పులు జరిపారు. అయితే ఇందుకు ప్రతిగా ఉగ్రవాదులు కూడా ఎదురు కాల్పులు చేశారు. అయినా ఇండియన్ ఆర్మీ మరింత దీటుగా కాల్పులు చేసి, ముగ్గురు ఉగ్రవాదులనూ గుర్తించి మట్టుబెట్టారు. ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంకు దగ్గర్లో ఉన్న ప్రముఖ పర్యాటక ప్రాంతం బైసరన్ లోయలో ఉగ్రవాదులు మారణహోమానికి పాల్పడిన సంగతి తెలిసిందే. సైనిక దుస్తుల్లో వచ్చినవారు పర్యాటకులను అతి సమీపం నుంచి కాల్చి చంపారు. ఈ ఘటనలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. దానికి ప్రతిగా పీఓకే, పాక్‌లోని ఉగ్రస్థావరాలను ఆపరేషన్ సిందూర్ పేరిట భారత్ ధ్వంసం చేసింది. అది జీర్ణించుకోలేని పాక్ తర్వాత రెచ్చగొట్టే చర్యలకు పాల్పడటంతో రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. అయితే భారత్ ధాటిని తట్టు-కోలేని పాక్ వెనక్కి తగ్గటంతో కాల్పులు విరమణ ఒప్పందం కుదిరింది.

# మంత్రివర్గ విస్తరణను అడ్డుకుంటున్నదే రేవంత్

## బిజెఎల్‌పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి వ్యాఖ్యలు

**హైదరాబాద్, మే 16:** మంత్రివర్గ విస్తరణ జరగకుండా అడ్డుకుంటున్నదే సిఎం రేవంత్ రెడ్డి అని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కొత్త మంత్రివర్గ విస్తరణను అడ్డుకుంటున్న సూత్రధారి, కుట్రదారుడు సీఎం రేవంత్ రెడ్డి అని అన్నారు. శుక్రవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మహేశ్వర రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రం దివాలా తీసిందని సీఎం ప్రకటించినా కూడా.. డిప్యూటీ- సీఎం భట్టి ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. సీఎం, భట్టికి విభేదాలు ఉన్నాయన్నారు. ఉద్యోగుల విషయంలో రేవంత్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి వర్గంలో విబేధాలు వచ్చాయని తెలిపారు. ముఖ్యమంత్రికి మంత్రులు మద్దతుగా లేరన్నారు. రాష్ట్రంలో ఫైనాన్షియల్ ఎమర్జెన్సీని పెట్టి సంక్షేమ పథకాలు, ఉద్యోగుల బకాయిలు ఎగ్గొట్టేందుకు చూస్తున్నారని విమర్శించారు. ఆర్థిక ఎమర్జెన్సీ స్టేట్‌మెంట్‌ను మిగతా మంత్రులు వ్యతిరేకిస్తున్నారని.. మంత్రి మండలి రెండుగా చీలిందంటూ వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రికి హైకమాండ్‌కు గ్యాప్ కంటిన్యూ అవుతోందన్నారు. అందుకే మొన్న రాహుల్ గాంధీ హైదరాబాద్ వచ్చినా కూడా రేవంత్‌ను పలకరించలేదని తెలిపారు. రేవంత్ వ్యాఖ్యలు పదేళ్లు కాంగ్రెస్ అధికారంలో లేకుండా చేసేలా ఉన్నాయని బహిరంగగానే కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్నారని చెప్పారు. ఫైనాన్సియల్ ఎమర్జెన్సీ పెట్టాలనే ఆలోచనతోనే చీఫ్ సెక్రటరీగా రామకృష్ణ నియామకం జరిగిందన్నారు. మంత్రులకు సీఎం అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని తెలిపారు. రివ్యూస్ అన్నీ కూడా ముఖ్యమంత్రి నివాసంలో పెట్టడంతో సీనియర్ మంత్రులు ఇబ్బంది పడుతున్నారన్నారు. కొన్ని శాఖల్లో రేవంత్ జోక్యం చేసుకోవడం మంత్రులకు నచ్చడం లేదని చెప్పుకొచ్చారు. భూముల వ్యవహారంలో సీఎం, రెవెన్యూ మినిస్టర్‌కు గ్యాప్ పెరిగిందని స్పష్టం అవుతోందని ఆయన అన్నారు. మంత్రి వర్గంలో అనుకూలం కంటే వ్యతిరేక మంత్రులే ఎక్కువ అని రేవంత్ భావిస్తున్నారని... అందుకే మంత్రి వర్గ విస్తరణను ముఖ్యమంత్రి ఆపుతున్నారని వ్యాఖ్యలు చేశారు. కేబినెట్ విస్తరణ రేవంత్‌కు ఇష్టం లేదన్నారు. తనకు అనుకూలమైన వారికి మంత్రి పదవులు వచ్చే ఛాన్స్ లేదని.. తన దగ్గరున్న ముఖ్యమైన శాఖలు కొత్త వారికి వెళ్తే .. ఆ శాఖలపై పట్టు- పోతుందనే భయం రేవంత్‌కు ఉందని అన్నారు. బీసీలకు పనికి రాని శాఖలు (దేవాదాయ , ఆర్టీసీ) ఇచ్చారని మండిపడ్డారు. మంత్రి పదవులపై ఆశావహులను రెచ్చగొట్టి ముఖ్యమంత్రి రేవంత్ కన్ఫ్యూస్ చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి మీద వస్తోన్న అనేక ఆరోపణల ఫైల్ రాహుల్ దగ్గర ఉందంటూ ఏలేటి మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.

# భారత్ శక్తి చాటాం: అమిత్ షా

**న్యూఢిల్లీ, మే 16:** ఇటీవలి ఆపరేషన్ సిందూర్ భారతదేశపు త్రివిధ దళాల శక్తి సంపన్నతను ప్రపంచానికి చాటి చెప్పిందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా చెప్పారు. ప్రధాని మోడీ స్థిరమైన రాజకీయ సంకల్పం, మరోవైపు పలు కీలక సంస్థల నిర్దిష్ట ఇంటలిజెన్స్ సమాచార క్రోడీకరణ, దేశ సాయుధ బలగాల పోరాట పటిమ, ఈ మూడు అంశాలు భారత్ అంటే ఏమిటీ,మన శక్తి ఏ పాటిది? అనే కీలక విషయాలను వెల్లడించిందని వివరించారు. దేశ రాజధానిలో శుక్రవారం అధునాతన మల్టి ఏజెన్సీ సెంటర్ ప్రారంభం తరువాతి సభలో ఆయన మాట్లాడారు. ఎప్పటికప్పుడు ఇంటలిజెన్స్ సమాచార సేకరణ , పలు సంస్థల మధ్య పంపిణీ, సముచిత సమన్వయం నిర్వహణకు ఈ కీలక కేంద్రం ఏర్పాటు- జరిగింది. ఓ ధృఢమైన నాయకత్వం, గురి తప్పని సమాచార సేకరణ, నిరుపమాన దాడుల శక్తియుక్తులు ఇప్పుడు దేశాన్ని మరింత శక్తివంతం చేశాయని అమిత్ షా ఈ సందర్భంగా తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి తరువాత చోటు- చేసుకున్న మన అత్యంత కీలకమైన ఆపరేషన్ సిదూర ప్రధాని మోడీ చెక్కుచెదరని రాజకీయ చిత్తశుద్ధికి, మొక్కవోని ధక్షతకు నిదర్శనం అయిందని పేర్కొన్నారు. ఇక్కడ ప్రారంభం అయిన మల్టీ ఏజెన్సీ సెంటర్ దేశ ఇంటలిజెన్స్ బ్యూరో పరిధిలో పనిచేస్తుంది. 26/11 ముంబై దాడుల తరువాతి క్రమంలో దేశంలో పలు స్థాయిల నిఘా సమాచార వ్యవస్థల మధ్య సత్వర సమగ్ర రీతి సమన్వయానికి ఈ మల్టీ ఏజెన్సీ సెంటర్ ఏర్పాటు- జరిగింది. సకాలంలో సమాచారం సేకరించడం తరువాతి క్రమంలో పలు సంస్థల సమన్వయంతో తీసుకోవల్సిన చర్యల గురించి ఆలోచించి తాత్సారం లేకుండా స్పందించడం ఈ ఏజెన్సీ ముఖ్య ఉద్ధేశం

# రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్


మొదటి పేజీ తరువాయి




ఈ ఏడాది విద్యుత్ డిమాండ్ 17,162 మెగావాట్లకు చేరినట్లు అధికారులు సీఎంకు తెలిపారు. గతేడాదితో పోలిస్తే విద్యుత్ డిమాండ్ 9.8 శాతం పెరిగిందన్నారు. 2025-26లో విద్యుత్ డిమాండ్ 18,138 మెగావాట్లకు పెరుగుతుందని, 2034-35 నాటికి విద్యుత్ డిమాండ్ 31,808 మెగావాట్లకు చేరుతుందని అధికారులు వివరించారు. ఈ క్రమంలో విద్యుత్ శాఖపైన సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది అత్యధికంగా 17,162 మెగావాట్లకు విద్యుత్ డిమాండ్ చేరుకుందని సీఎంకి అధికారులు వివరించారు. గత ఏడాదితో పోల్చితే విద్యుత్ డిమాండ్ 9.8 శాతం పెరిగింది అన్నారు. 2025-26లో 18,138 మెగావాట్లకు డిమాండ్ పెరుగు తుందని అంచనా వేశారు. 2034-35 నాటికి 31,808 మెగావాట్లకు విద్యుత్ డిమాండ్ చేరుకుంటుందని పేర్కొన్నారు. ఎలాంటి అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ ను అందిస్తున్నట్లు- ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. వచ్చే మూడేళ్లలో ప్రభుత్వం తీసుకువచ్చే ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల వల్ల విద్యుత్ డిమాండ్ పెరుగుతుంది అన్నారు. విద్యుత్ అవసరాల కోసం ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో నిర్మించే నీటిపారుదల ప్రాజెక్టుల విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలి.. రైల్వే లైన్లు, మెట్రో, ఇతర మాస్ ట్రాన్స్ పోర్టులకు విద్యుత్ అవసరాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి అన్నారు. గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు- ఇతర కార్పొరేషన్లలో విద్యుత్ అవసరాలను లెక్కలోకి తీసుకోవాలి.. కొత్తగా ఏర్పాటు- చేయబోయే డేటా సెంటర్లు, పారిశ్రామిక వాడలకు కావాల్సిన విద్యుత్ ను దృష్టిలో పెట్టు-కుని ముందుకు కొనసాగాలని చెప్పుకొచ్చారు. భవిష్యత్తులో హైదరాబాద్ డేటా సెంటర్ల హబ్ గా మారబోతుంది.. హైదరాబాద్ లో డేటా సిటీ ఏర్పాటు చేయబోతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ తెలిపారు. అయితే, రీజనల్ రింగ్ రోడ్డు పరిధిలో నిర్మించే రేడియల్ రోడ్లు, శాటిలైట్ టౌన్ షిప్ లకు కావాల్సిన విద్యుత్ అవసరాలపైన హెచ్ఎండీఏతో సమన్వయం చేసుకోవాలని సీఎం రేవంత్ పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా సబ్ స్టేషన్లను అప్ గ్రేడ్ చేసుకోవాలన్నారు. విద్యుత్ లైన్ల ఆధునీకరణ పైనా దృష్టి సారించాలి.. ఫ్యూచర్ సీటీలో పూర్తి భూగర్భ విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు. ఫ్యూచర్ సిటీలో విద్యుత్ టవర్లు, పోల్స్, లైన్స్ బహిరంగంగా కనిపించడానికి వీలులేదు.. హై టెన్షన్ లైన్లను కూడా అక్కడి నుంచి తరలించాల్సి ఉంటుందని అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో స్మార్ట్ పోల్స్ ను ప్రయోగాత్మకంగా ఏర్పాటు- చేయాలని సూచించారు. అలాగే, సెక్రటె-రియట్, నెక్లస్ రోడ్, కేబీఆర్ పార్కు లాంటి ప్రాంతాల్లో స్మార్ట్ పోల్స్ ను అందుబాటులోకి తీసుకు రావాలని సీఎం వెల్లడించారు.

# వానకాలం పంటలకు సన్నద్ధత

**హైదరాబాద్, మే 16:** వానకాలం పంటల సాగుకు సన్నద్ధంగా ఉండాలని వ్యవసాయ శాఖ అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. అన్ని జిల్లాల్లో సాగు విస్తీర్ణానికి సరిపడేన్ని విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. నకిలీ విత్తనాలు, రైతులను మోసం చేసే కంపెనీలు వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయించే వ్యాపారులపై ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు. కల్తీ, నకిలీ విత్తనాల దందాను అరికట్టేందుకు అన్ని జిల్లాల్లో కలెక్టర్లు, పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాల వారీగా వ్యవసాయ శాఖ, పోలీస్ విభాగం సంయుక్తంగా టాస్క్ ఫోర్స్ దాడులు నిర్వహించాలని, రాష్ట్ర సరిహద్దులు అన్ని చోట్ల టాస్కోర్స్ నిఘా ఉంచాలని చెప్పారు. రైతులను మోసం చేసే వారిపై కఠినంగా వ్యవహరించాలని హెచ్చరించారు. ఎవరెవరు కల్తీ విత్తనాలు విక్రయిస్తున్నారు, ఎక్కడ నిల్వలులున్నాయ.. ఎక్కడ నుంచి రవాణా అవుతున్నాయనే వివరాలన్నీ అధికారులకు సమాచారం ఉందని, ఎవరినీ ఉపేక్షించకుండా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. నకిలీ దందా చేసే వ్యాపారులపై పీడీ యాక్ట్ కేసులు పెట్టాలన్నారు. విత్తనాలు, ఎరువులకు సంబంధించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, పోలీస్ కమిషనర్లతో మాట్లాడాలని సీఎస్ రామకృష్ణారావును సీఎం ఆదేశించారు. సచివాలయంలో వ్యవసాయ శాఖ అధికారులతో రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వానాకాలం పంటల సాగుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్కుమార్ సుల్తానియా, వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్ రావు, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపితో పాటు ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఇప్పటికే అన్ని జిల్లాల్లో సరిపడే విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉన్నాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సీజన్లో వరి, పత్తి సాగు విస్తీర్ణం ఎక్కువగా ఉంటుందని, రైతుల నుంచి డిమాండ్ ఉన్న అన్ని కంపెనీల విత్తనాలు మార్కెట్లో ఉన్నాయని చెప్పారు. ఎరువులు, విత్తనాల గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి రైతులకు భరోసానిచ్చారు. ఈసారి రుతుపవనాలు ముందే వస్తుండటంతో, రాష్ట్రంలోనూ వానలు ముందుగానే కురిసే అవకాశముందని వాతావరణ శాఖ చేసిన సూచనలను రైతులు గమనించాలన్నారు. అందుకు అనుకూలంగా సరైన అదనులో పంటలు వేసుకోవాలని, నకిలీ విత్తనాలు కొని మోసపోవద్దని రైతులను అప్రమత్తం చేశారు. ప్యాక్డ్ విత్తనాలు తప్ప లూజ్ విత్తనాలు కొనుగోలు చేయవద్దని, విత్తన పాకెట్లు ఎత్తున కొనేటప్పుడు తప్పకుండా బిల్లును, పాకెటున పంట కాలం ముగిసేంత వరకు భద్రపరుచుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. నకిలీ కంపెనీలు, కల్తీ విత్తనాల బారిన పడి రైతులు మోసపోకుండా పెద్ద అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖకు ఆదేశించారు.

# నకిలీ సర్టిఫికెట్ల దందా

## ఆరుగురి ముఠా అరెస్ట్

**హైదరాబాద్, మే 16:** గత తొమ్మిదేళ్లుగా నకిలీ సర్టిఫికెట్ల దందాను కొనసాగిస్తున్న ముఠాను పోలీసులు పట్టుకున్నారు. కొంతకాలంగా ధనార్జనే ధ్యేయంగా దందా సాగుతున్నట్లు గుర్తించామన్న రాచకొండ సీపీ సుధీర్‌బాబు తెలిపారు. ఒక్కో నకిలీ డాక్యుమెంట్‌ను రూ.5వేల నుంచి రూ.20వేల వరకు విక్రయిస్తున్నారని వివరించారు. నకిలీ సర్టిఫికెట్లు విక్రయిస్తూ అక్రమ దందాకు పాల్పడుతున్న ముఠాను హైదరాబాద్ ఎల్బీనగర్ పోలీసులు అరెస్టు చేశారు. ఆరుగురిని అరెస్టు చేయగా.. మరో ఏడుగురు పరారీలో ఉన్నారని తెలిపారు. భానుప్రకాశ్, సాగరిక దంపతులు సరూర్‌నగర్ మున్సిపల్ కార్యాలయం ఎదురుగా సాత్విక్ ఎంటర్‌ప్రైజెస్ పేరుతో నోటరీ షాపు నిర్వహిస్తున్నారు. అధిక డబ్బుల కోసం ఆశపడి నకిలీ బర్త్, ఇన్‌కమ్, క్యాస్ట్ సహా భూమి క్రయవిక్రయాలకు సంబంధించిన ఫేక్ డాక్యుమెంట్లు-, ఫోర్జరీ పత్రాలు సృష్టించే వారని రాచకొండ సీపీ సుధీర్‌బాబు తెలిపారు. ఇందుకోసం నిందితులు కొందరు వ్యక్తులతో చేతులు కలిపి ఓ వ్యవస్థనే ఏర్పాటు చేశారని వెల్లడించారు.





# పిల్లమర్రిని సందర్శించిన అందాల భామలు

**మహబూబ్‌నగర్, మే 16:** జిల్లా కేంద్రంలోని పిల్లల మర్రిలో మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్ సందడి చేశారు.సుమారు 750 సంవత్సరాల చరిత్ర గల పిల్లల మర్రి చెట్టు చరిత్రని గైడ్స్ వివరించారు. పిల్లల మర్రి చెట్టు దగ్గర ఏర్పాటు పోతరాజు, బోనాలు ఆకట్టుకున్నాయి. 22 మంది అతివలు రెండు గ్రూపులుగా విడిపోయి టూరిస్ట్ ప్లేసులను సందర్శించారు. తెలంగాణ చరిత్రను తెలిపే శిల్పాలను పరిశీలించారు. పురావస్తు మ్యూజియాన్ని, రాజరాజేశ్వరి సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానాన్నిసందర్శించారు. మే 17న గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో మిస్ వరల్డ్ స్పోర్ట్స్ ఫినాలే ఉండనుంది. మే 17న తెలంగాణ ఎక్స్ పీరియం ఎకో టూరిజం పార్క్ సందర్శన, తెలంగాణ ఫుడ్ ఫెస్టివల్, కల్చరల్ ఈవెంట్. మే 19న కం-టె-స్టెంట్ల స్టేట్ సెక్రటేరియట్ టూర్, ట్యాంక్ బండ్, అంబేద్కర్ విగ్రహం, తెలంగాణ కమాండ్ కంట్రోల్ సెంటర్ విజిట్. మే 20, 21న టీ- హబ్ ఆధ్వర్యంలో కాంటినెంటల్ ఫినాలే. మే 21న శిల్పారామంలో ఆర్ట్స్, క్రాఫ్ట్స్ సెషన్ ఉంటుంది.

# కొనసాగుతున్న సరస్వతీ పుష్కరాలు



**కాళేశ్వరం,మే16:** కాళేశ్వరంలో సరస్వతి పుష్కరాలు అట్టహాసంగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలోనే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దంపతులు శుక్రవారం సరస్వతి పుష్కరాలల్లో పుణ్యస్నానం చేశారు. పుష్కరాలకు వెళ్లిన భట్టి దంపతులకు వేద పండితులు, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఘన స్వాగతం పలికారు. అనంతరం త్రివేణి సంఘమంలో భట్టి దంపతులు పుణ్యస్నానం ఆచరించారు. తర్వాత సరస్వతి మాత నదికి ప్రత్యేక పూజలు చేసి పట్టు చీరతో సారే అప్పజేప్పారు. భట్టి సరస్వతి నది హారతి కార్యక్రమంలో పాల్గొని వీక్షించారు. భట్టి పర్యటన నేపథ్యంలో పోలీసులు భారీ భద్రత ఏర్పాటు- చేశారు. గురువారంనుంచి సరస్వతి పుష్కరాలు ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా కాళేశ్వర ముక్తేశ్వర క్షేత్రంలోని త్రివేణి సంగమం వద్ద పవిత్ర సరస్వతి పుష్కర మహోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. సీఎంకు అర్చకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం సరస్వతి నదిలో మంత్రులతో కలిసి రేవంత్ రెడ్డి పుణ్యస్నానమాచరించారు. తర్వాత ఏకశిలా విగ్రహాన్ని ఆవిష్కరించి.. సరస్వతి మాతకు ప్రత్యేక పూజలు చేశారు. కాగా, ఈ నెల 15 నుంచి 26 వ తేదీ వరకు 12 రోజులపాటు- సరస్వతీనది పుష్కరాలు వైభవంగ జరుగనున్నాయి . ఈ సమయంలో సరస్వతి నదితీరంలో పితృదేవతలకు పిండ ప్రదానం చేస్తారు. ఏ నదిలో పుష్కరాలు జరుగుతున్నాయో ఆ నదిలో పవిత్ర స్నానాలు ఆచరిస్తే పాపాల నుంచి విముక్తి కలుగుతుందని పండితులు చెబుతున్నారు. ప్రస్తుతం సరస్వతి నది పుష్కరాలకు సిద్దమవుతుంది. తెలంగాణలోని కాళేశ్వరంలో సరస్వతినదిలో పవిత్ర స్నానాలు చేసేందుకు లక్షలాది మంది భక్తులు సిద్ధమవుతున్నారు. ఈ పుష్కరాలు కాళేశ్వరం ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను పెంచుతుంది. -టె-ంపుల్ టూరిజంపై తెలంగాణ ప్రభుత్వం చూపిస్తున్న ఆసక్తిని కూడా ప్రతిబింబించే అవకాశం ఉంది. భక్తులు ఎలాంటి ఇబ్బంది పడకుండా అన్ని ఏర్పాట్లు- చేస్తామని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. తెలంగాణా రాష్ట్రంలోని కాళేశ్వరంలోని త్రివేణీ సంగమంలోను సరస్వతీ నదీ పుష్కరాలు జరుగుతాయి.

# ఆపరేషన్ సిందూర్ విజయోత్సవం

- ఆర్మీకి కృతజ్ఞతగా నేడు బిజెపి తిరంగా యాత్ర
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి



**హైదరాబాద్, మే 16 :** భారత్‌పై దాడి చేస్తే ప్రతిదాడి ఎలా ఉంటుందో ఆపరేషన్ సిందూర్ ద్వారా పాకిస్థాన్‌కు నిరూపించామని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెప్పారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. పాక్ దిక్కుతోచని స్థితిలో కాళ్ల బేరానికి వచ్చిందని అన్నారు. దాని వైమానిక స్థావరాలు భారత్ దాడిలో ధ్వంసం అయ్యాయని అన్నారు. ఉగ్రవాదులకు ఊతమిస్తే ఇక పాక్ అంతుచూస్తామని ప్రధాని మోడీ హెచ్చరించారని అన్నారు. ప్రధాని మోదీ ఉగ్రవాదుల అంతు చూస్తున్నారని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. పాక్‌తో పోరులో భారత సైన్యం చరిత్ర రాసే ప్రయత్నం చేసిందని పేర్కొన్నారు. భాజపా నిర్వహించే తిరంగా యాత్రలో అందరూ పాల్గొనాలని కోరారు. ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్ బేస్ నుంచే ఆపరేషన్ సిందూర్‌ను విజయవంతం చేసింది. పాక్ ఆర్మీకి చెందిన 11 కీలకమైన స్థావరాలను మన దేశ సైనికులు ధ్వంసం చేశారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన నేపథ్యంలో శనివారం సాయంత్రం ట్యాంక్‌బండ్ వద్ద తిరంగా యాత్ర నిర్వహిస్తున్నాం. అంబేద్కర్ విగ్రహం నుంచి మిలటరీ ట్యాంక్ వరకు ఈ యాత్ర ఉంటుందన్నారు. అనేక మంది ప్రముఖులు ఈ యాత్రలో పాల్గొనబోతున్నారు. రాజకీయాలకు అతీతంగా నిర్వహిస్తున్న ఈ తిరంగా యాత్రలో ఎమ్మెల్యేలు, యువత, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఇది సైనికులకు ఆత్మస్థయిర్యం నింపేలా, వారికి మద్దతుగా చేస్తున్నదని అన్నారు. ఇందులో రాజకీయాలకు తావు లేదన్నారు. ఇకపోతే ఈ దాడితో భారత సైనికపాటవాన్ని ప్రపంచం గుర్తించిందని అన్నారు.

# యజమాని భార్యతో అక్రమ సంబంధం

- కోటి రూపాయల డిమాండ్‌తో పోలీసులకు ఫిర్యాదు



**హైదరాబాద్, మే 16:** హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో ఓ కారు డ్రైవర్ దాష్టీకం బయట పడింది. యజమాని భార్యతో కారు డ్రైవర్ వివాహేతర సంబంధం పెట్టుకోవడమే గాకుండా బ్లాక్‌మెయిల్‌కు తెగించాడు. యజమానిని బెదరించి భారీగా నగదు డిమాండ్ చేశాడు. అంతేకాకుండా.. అందుకు సంబంధించిన వీడియోలు సైతం బయట పెడతానంటూ యజమానిని బ్లాక్ మెయిల్ చేస్తున్నాడు. అలా చేయకుండా ఉండాలంటే.. తనకు రూ. కోటి నగదు ఇవ్వాలని డిమాండ్ చేసాడు. అలాగే భార్యకు సైతం విడాకులు ఇవ్వాలంటూ యజమానిని బెదిరించాడు. దీంతో సదరు యజమాని శుక్రవారం బంజారాహిల్స్ పోలీసులను ఆశ్రయించాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇదే విషయంపై కొన్ని రోజులుగా యజమానిని డ్రైవర్ ఇఫ్తికార్ ఆహ్మద్ బ్లాక్ మెయిల్ చేస్తున్నారు. అతడి భార్యతో కలిసి ఉన్న ఫొటోలు, వీడియోలు.. యజమాని సెల్ ఫోన్‌కు పంపాడు. వీటిని అతడి భార్యకు చూపించేందుకు యజమాని ప్రయత్నించాడు. అంతలోనే ఈ ఫొటోలు, వీడియోలను డ్రైవర్ డిలీట్ చేశాడు. దీంతో యజమాని మధ్యవర్తుల ద్వారా ఈ కేసు సెటిల్ చేసుకోవాలని భావించాడు. మధ్యవర్తుల వద్ద తనకు రూ. కోటి చెల్లించడంతోపాటు- అతడి భార్యకు సైతం విడాకులు ఇవ్వాలంటూ డ్రైవర్ డిమాండ్ చేశాడు. ఈ నేపథ్యంలో సదరు యజమాని విసిగిపోయి.. బంజారాహిల్స్ పోలీసులను ఆశ్రయించాడు. దీంతో డ్రైవర్ ఇఫ్తికార్ ఆహ్మద్‌పై పోలీసులకు యజమాని ఫిర్యాదు చేశాడు. అతడి కోసం పోలీసులు గాలిస్తున్నట్లు సమాచారం.

# ముగిసిన కాళేశ్వరం కమిషన్ విచారణ

## ప్రభుత్వానికి నివేదిక ఇచ్చేందుకు కసరత్తు

**హైదరాబాద్, మే 16:** కాళేశ్వరంపై విచారణ చేస్తున్న కమిషన్ తన విచారణ పక్రియను పూర్తి చేసింది. రాష్ట్ర ప్రభుత్వానికి అందించాల్సిన నివేదికను జస్టిస్ పీసీ ఘోష్ ఇప్పటికే సిద్ధం చేస్తున్నారు. నివేదికకు తుది మెరుగులు దిద్ది ఈనెల మూడో వారంలో రాష్ట్ర ప్రభుత్వానికి జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తన నివేదికను సమర్పించనుంది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకు సంబంధించిన లోపాలు, వైఫల్యాలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ గతేడాది నుంచి విచారణ చేస్తోంది. బ్యారేజీల డిజైన్, నిర్మాణం, నాణ్యత, నిర్వహణ అంశాలపై కమిషన్ విచారణ జరిపింది. సాంకేతిక, ఆర్థిక, విధానపరమైన అంశాలపై ఇంజినీర్లు, ఉన్నతాధికారులు, ఇతరులను విచారించింది. వారి నుంచి అఫిడవిట్లు- తీసుకొని వాటి ఆధారంగా క్రాస్ ఎగ్జామినేషన్ చేసింది. కాగ్, విజిలెన్స్, ఎన్డీఎస్‌ఏ నివేదికలను కూడా కమిషన్ పరిశీలించింది. అన్ని అంశాలను కమిషన్ పరిగణనలోకి తీసుకొంది. గత ప్రభుత్వంలో ఉన్న పెద్దలు కేసీఆర్, హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌ను కూడా విచారణకు పిలవాలని కమిషన్ మొదట భావించింది. అయితే, ప్రస్తుత పరిస్థితుల్లో వారిని విచారణకు పిలవాల్సిన అవసరం లేదన్న అభిప్రాయానికి కమిషన్ వచ్చినట్టు- సమాచారం.





# మంత్రి కొండా సురేఖ నిజాలు మాట్లాడారు

## తెలంగాణలో కాంగ్రెస్ కమిషన్ సర్కార్

## ఎక్స్ వేదికగా పోస్ట్ చేసిన కేటీఆర్

## తన వ్యాఖ్యలపై దుష్ప్రచారం చేస్తున్నారన్న సురేఖ

**హైదరాబాద్, మే 16:** వరంగల్‌లో గురువారం మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు తీవ్ర రాజకీయ దుమారాన్ని రేపాయి. మంత్రులు డబ్బులు తీసిన తర్వాతే ఫైళ్లపై సంతకాలు పెడతారని ఆమె చెప్పిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేతలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఎక్స్ వేదికగా శుక్రవారం స్పందించారు. కొండా సురేఖ మాట్లాడిన కొన్ని నిజాలకు అభినందనలు అని, తెలంగాణలో ప్రస్తుతం కాంగ్రెస్ కమిషన్ సర్కార్ నడుస్తోందని విమర్శించారు. 30 శాతం కమిషన్ లేకుండా ఫైళ్లపై మంత్రులు సంతకాలు పెట్టరని వారి సహచర మంత్రులే చెబుతున్నారని, సచివాలయం లోపల కాంట్రాక్టర్లు ధర్నాలు చేయడం చూస్తే, ఈ వ్యవస్థలో కమిషన్ వ్యవహారం ఎంత లోతుగా ఉందో స్పష్టమవుతోందన్నారు. మంత్రుల పేర్లను బహిర్గతం చేసి ప్రజలకు సత్యం చెప్పాలని కొండా సురేఖని కోరుతున్నానని, రేవంత్ రెడ్డి లేదా రాహుల్ గాంధీ, ఈ ఆరోపణలపై విచారణకు ఆదేశిస్తారా? అంటూ కేటీఆర్ విమర్శల వర్షం కురిపించారు. అయితే దీనిపై కొండా సురేఖ వివరణ ఇచ్చారు. తాను చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ తప్పుగా ప్రచారం చేస్తోందని, తన మాటల ఉద్దేశం గత ప్రభుత్వంలో పనిచేసిన మంత్రులపైనేనని స్పష్టం చేశారు. పనులకు అప్పటి మంత్రులు డబ్బులు తీసుకునేవారు అన్నదే నా మాట. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ నేతలపై ఎలాంటి విమర్శలు చేయలేదంటూ మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. తప్పుడు ప్రచారానికి తావు ఇవ్వడం సరైంది కాదని ఆమె పేర్కొన్నారు. ఓ అభివృద్ధి కార్యక్రమానికి భూమి పూజ సందర్భంగా తెలంగాణ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు కలకలం సృష్టించాయి. వరంగల్‌లోని కృష్ణా కాలనీలో బాలికల జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి అరబిందో ఫార్మా కంపెనీ కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద రూ. 4. 5కోట్లతో భవనం నిర్మించేందుకు ముందుకు వచ్చిందని తెలిపారు. 'క్లియరెన్స్ కోసం మంత్రుల వద్దకు కొన్ని ఫైల్స్ వస్తుంటాయి. మామూలుగా మంత్రులు అలాంటి ఫైల్స్ వచ్చినప్పుడు డబ్బులు తీసుకుని క్లియరెన్స్ ఇస్తుంటారు. మేం మాత్రం మాకు నయా పైసా ఇవ్వాల్సిన అవసరం లేదు.. సామాజిక బాధ్యతగా స్కూల్‌ను అభివృద్ధి చేయాలని కోరాం' అని ఆమె వ్యాఖ్యానించడం వివాదాస్పదమైంది. తన వ్యాఖ్యలు కలకలం సృష్టించడంతో కొండా సురేఖ వివరణ ఇచ్చారు. భారాస ప్రభుత్వంలో పనిచేసిన మంత్రులను ఉద్దేశించి తాను చేసిన వ్యాఖ్యలను వక్రీకరించారన్నారు. ఇలా తప్పుడు ప్రచారం చేయడం సహేతుకం కాదని చెప్పారు. ఏ పని-కై-నా అప్పటి మంత్రులు డబ్బులు తీసుకునేవారని అన్నానని తెలిపారు.

# హరీష్ రావు నివాసానికి కేటీఆర్

## అమెరికాకు కవిత ప్రయాణం

**హైదరాబాద్, మే 16:** తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తికర రాజకీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. తాజాగా, మాజీ మంత్రి, సిద్దిపేట్ ఎమ్మెల్యే హరీశ్ రావు నివాసానికి ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెళ్లారు. ఈ సందర్భంగా దాదాపు రెండు గంటల పాటు- హరీష్ రావుతో సమావేశం అయినట్లు- తెలుస్తుంది. తాజా రాజకీయలపై ప్రధానంగా చర్చించినట్లు సమాచారం. దీంతో పాటు హరీష్ రావు తండ్రి ఆరోగ్య పరిస్థితిని కూడా కేటీఆర్ అడిగి తెలుసుకున్నట్లు తెలుస్తుంది. అయితే, మరోవైపు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అమెరికాకు ప్రయాణమై వెళ్ళనున్నారు. తన కుమారుడి గ్రాడ్యుయేషన్ కార్యక్రమం కోసం ఆమె అమెరికాకు వెళ్తున్నారు. ఇప్పటికే యూఎస్ లో కవిత భర్త అనిల్ ఉన్నారు. ఈ నెల 23న తిరిగి హైదరాబాద్ చేరుకోనున్నారు. ఇటువంటి సమయంలో కేటీఆర్, హరీశ్ రావు సమావేశం కావడం పార్టీ వర్గాల్లో ఉత్కంఠ రేపుతుంది. కాగా శుక్రవారం ఉదయం మాజీ మంత్రి హరీష్‌రావు నివాసానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెళ్లారు.

# కల్వకుంట్ల కుటుంబలో విభేదాలు

## బిఆర్ఎస్‌లో ముసలం తప్పదన్న విప్



**హైదరాబాద్, మే 16:** కల్వకుంట్ల కుటుంబంలో విభేదాలు తారాస్థాయికి చేరుకున్నాయని, బిఆర్ఎస్‌లో ముసలం మొదలైందని ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ ఆరోపించారు. శుక్రవారం సీఎల్పీలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పార్టీ ప్లీనరీలో హరీష్‌రావుకు ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. ఎప్పుడూ లేని విధంగా హరీష్ రావు ఇంటికి కెటిఆర్ వెళ్లి రెండు గంటలు చర్చలు జరపడం పలు అనుమానాలకు తావు ఇస్తోందని ఆయన పేర్కొన్నారు. హరీష్ రావు ఇంట్లో జరిగిన వేడుకలకు గతంలో కెటిఆర్ కుటుంబం దూరంగా ఉందన్నారు. ఇప్పుడు అకస్మాత్తుగా హరీష్ రావుపై కెటిఆర్‌కు ఎందుకు ప్రేమ వచ్చిందని ఆయన ప్రశ్నించారు. హరీష్ రావు కొత్త పార్టీ ఏర్పాటు చేస్తొన్నట్లు విస్తృత ప్రచారం జరుగుతుందని ఆయన ఆరోపించారు. కల్వకుంట్ల కుటుంబసభ్యుల మధ్య ఆధిపత్యపోరు జరుగుతోందని, రాజకీయ ఆధిపత్యం కోసం కొట్లాడుకుంటు-న్నారని ఆయన వెల్లడించారు. హరీష్‌రావుతో చర్చల మతలబు ఏమిటో ప్రజలకు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

# బీజేపీ అన్ని విధాలుగా బలంగా ఉంది

## ఇండియా బ్లాక్ బలపడితేనే ఎదుర్కోగలం

## మాజీ మంత్రి చిదంబరం వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, మే 16:** బీజేపీ అన్ని విధాలుగా బలంగా ఉందని కాంగ్రెస్ సీనియర్ నేత పి. చిదంబరం కొనియాడారు. అదే సమయంలో విపక్ష ఇండియా బ్లాక్ భవిష్యత్తుపై అనుమానం వ్యక్తంచేశారు. కూటమిలో అనిశ్చితి నెలకొన్న విషయం వాస్తవమేనని అంగీకరించారు. అయితే ఇండియా బ్లాక్ బలంగా ఉంటనే బిజెపికి చెక్ పెట్టడం సాధ్యమని అన్నారు. ఓ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో చిదంబరం మాట్లాడుతూ.. ఇండియా బ్లాక్ చెక్కుచెదరకుండా ఉంటే చాలా సంతోషం. కానీ అది బలహీనంగా కనిపిస్తోంది. కానీ అది పుంజుకోవడానికి సమయం ఉంది. అదే భాజపా విషయానికొస్తే.. వ్యవస్థీకృతంగా బలంగా ఉందన్నారు. కాంగ్రెస్ కూటమి బలంగా ఉండాల్సిందేనంటూ.. అందులోని పార్టీలో మరింత పారదర్శకంగా నిలబడాల్సి ఉందన్నారు. నా అనుభవం, చరిత్ర చూస్తే.. ప్రతి విభాగంలోనూ పటిష్టంగా ఉన్న భాజపా లాంటి పార్టీ మరొకటి లేదు. ప్రతి వ్యవస్థను నియంత్రించగల, స్వాధీనం చేసుకోగల శక్తి కలిగిఉంది. అలాగే దానిని సవాలు చేయాలంటే.. విపక్ష కూటమి అన్ని విభాగాలను మెరుగుపరచుకోవాలి. ఈ పరిస్థితుల్లో 2029 ఎన్నికలు అత్యంత కీలకమని చిదంబరం అభిప్రాయపడ్డారు. దీనిపై బీజేపీ స్పందించింది. వరుస ఓటములు కాంగ్రెస్‌ను బాధించాయని ఆ పార్టీ నేత అమిత్ మాలవీయ ఎద్దేవా చేశారు. చిదంబరం అంచనా ప్రకారం.. విపక్ష కూటమిలో అనిశ్చితి ఉంది. భాజపా బలమైన పార్టీ. కాంగ్రెస్‌కు భవిష్యత్తు లేదని రాహుల్ గాంధీ అత్యంత సన్నిహితులకు కూడా తెలుసని మరో నేత ప్రదీప్ బండారీ వ్యంగ్యాస్త్రాలు విసిరారు. కాంగ్రెస్ ఎప్పటికీ ఇక కోలుకోలేదన్నారు. అది నిలబడడం అన్నది కల్ల అన్నారు.



# వేములవాడలో సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్

## సిరిసిల్లలో భూభారతిపై అవగాహన కార్యక్రమంలో మంత్రి పొంగులేటి

**సిరిసిల్ల, మే 16 :** వేములవాడకి కొత్తగా సబ్ రిజిస్టర్ ఆఫీస్ మంజూరు చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సిరిసిల్లలో భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి పొంగులేటి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ధరణి చట్టం నలుగురి మధ్యలో నలుగురి కోసం మాత్రమే తయారు చేశారని.. భూ భారతి మాత్రం పేదల చట్టమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా దేశ వ్యాప్తంగా మన భూ భారతి చట్టం మోడల్‌గా తీసుకునే విధంగా ఉంటుందన్నారు. ధరణి చట్టంతో అనాడు పేద ప్రజలు ఇబ్బందులు పడ్డారని, ప్రతి భూ సమస్యను పరిష్కారమే విధంగా భూ భారతి చట్టం రూపొందించామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 283 సర్వేయర్‌లు ఉన్నారు. కొత్తగా 6 వేల మంది సర్వేయర్లు ఏర్పాటు- చేస్తున్నామని తెలిపారు. 953 రెవెన్యూ గ్రామాల్లో వీఆర్ఎస్, వీఆర్వోలు ఉండే వారని.. బీఆర్ఎస్ వల్ల వాళ్లంతా రోడ్ల పాలయ్యారని విమర్శించారు. ప్రతి గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమిస్తున్నామని చెప్పారు. అనాడు భూ సమస్య వస్తే కోర్టుకి వెళ్లాల్సి ఉండేదని.. కానీ ఇప్పుడు మన దగ్గరే సమస్య పరిష్కారం చేసుకోవచ్చని అన్నారు. సిరిసిల్ల జిల్లాలో 1500 అప్లికేషలు వచ్చాయని.. అవి జూన్ 2 వరకు పూర్తి స్థాయిలో పరిష్కారం అవుతాయన్నారు. మీ సమస్యలు చెబితే రెవెన్యూ అధికారులు మీ దగ్గరికే వస్తారని.. ఇందిరమ్మ ప్రభుత్వంలో చిత్తశుద్ధితో సమస్యల పరిష్కారం జరుగుతుందని పేర్కొన్నారు. రెవెన్యూ అధికారులు జాగ్రత్తగా ఉండాలని.. రైతులను ఇబ్బంది పెట్టవద్దు, మీరు కూడా రైతు బిడ్డలేనని అన్నారు. ఏ అధికారి అయినా రైతులను ఇబ్బంది పెడితే వారిపై చర్యలు తీసుకునే విధంగా చట్టం ఉందని గుర్తు చేశారు.

## సంపాదకీయం



# అకాల వర్షాలతో కుదేలు!

ఏ ప్రభుత్వం వచ్చినా అన్నదాతలను ఆదుకోవడం లేదన్నది అర్థం అయ్యింది. అకాల వర్షాలతో పంటలు నష్టపోయి రైతులు లబోదిబోమంటున్నా అధికారులు మాత్రం రైతుల వద్దకు వెళ్లడం లేదు. మార్కెట్ కమిటీలు ఉన్నా ఉత్తిదే అని తేలింది. మంత్రులు ప్రకటనలకే పరిమితం అయ్యారు. ఇటీవల ధాన్యం అకాల వర్షాలకు పూర్తిగా తడిసిపోయింది. అలాగే ధాన్యం కొనుగోళ్లు చురుకుగా సాగడం లేదు. గత ప్రభుత్వం ప్రచారార్భాటం చేసిందే తప్ప కొనుగోళ్లపై చిత్తశుద్ధి ప్రకటించలేదు. ఇప్పుడేమో ధర్నాలు, ఆందోళనలకు బిఆర్‌ఎస్ పిలుపునివ్వడం సిగ్గుచేటు. ఇకపోతే కాంగ్రెస్ కూడా అదే దారిలో నాడుస్తోంది. క్షేత్రస్థాయిలో మార్కెటింగ్ సిబ్బందిని పంపి ధాన్యం మొత్తాన్ని కొనేలా ప్రణాళికలు సిద్ధం చేయలేదు. దీంతో ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకోవడం అన్నదాతలకు కష్టంగా మారింది. ఇప్పటికే ధరల హెచ్చు తగ్గులతో తీవ్రంగా నష్టపోతుండగా, పంటను అమ్ముకోలేని పరిస్థితి నెలకొంది. వరి, వేరుశనగ, జొన్న,మక్క జొన్న ఇలా పంట ఏదైనా కొనుగోళ్లు సక్రమంగా లేవు. మిల్లుల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోవడంతో రైతులు ఆందోళనకు దిగుతున్నారు. కొన్నిచోట్ల రైతులు మార్కెట్ కార్యాలయానికి వెళ్లి అధికారులకు ఫిర్యాదు చేయగా వ్యాపారులను అడగాలని సూచించారు. రైతులు మిల్లుల వద్దకు వెళ్లి కొనుగోలు చేయాలని కోరగా కొందరు నిరాకరించారు. ఓ వైపు మబ్బులు కమ్ముకొస్తున్న వేళ ఉదయం నుంచి సాయంత్రం వరకు చూసి ఎవరూ కొనుగోలు చేయకపోవడంతో చేసేదేమీ లేక జిల్లాల్లో వేరుశనగ రైతులు మళ్లీ బస్తాల్లో నింపుకొని ఇళ్లకు తీసుకెళ్లారు. పంట పండించడం ఒక ఎత్తయితే పంట అమ్ముకోవడం మరో ఎత్తవుతున్నది. మార్కెట్‌లో వేరుశనగను ఎవరూ ఖరీదు చేయకపోవడంతో అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదు. మిల్లుల వద్దకు వెళ్లి అడిగితే తక్కువ ధరకు కొంటామంటున్నరు. ఎకరానికి 10 క్వింటాళ్లకు పైగా దిగుబడి రావాల్సి ఉండగా, 5 క్వింటాళ్లే వచ్చింది. దిగుబడి తగ్గి నష్టపోగా, ధర లేకపోవడం, వ్యాపారులు కొనుగోలు చేయడానికి ముందుకు రాకపోవడంతో సాగుచేయడం భారంగా మారుతోంది. పెట్టిన పెట్టుబడి రాక ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తోంది. మద్దతు ధర చెల్లించడంలో ప్రభుత్వం విఫలమైంది. ధాన్యం కొనుగోళ్లలో జాప్యంతో అకాల వర్షానికి వడ్ల బస్తాలు తడిసి ముద్దయ్యాయని రైతులు ఆగ్రహం వ్యక్తంచేశారు. ధాన్యం తూకం వేయకుండా, తూకం వేసిన ధాన్యం తరలించకుండా నిర్వాహకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. ధాన్యం కొనుగోళ్లు నిలిచిపోయాయని, రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి ధాన్యం తడుస్తున్నదని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో కాంటాల సంఖ్య పెంచి లారీల కొరత తీరుస్తామని హామీ ఇవ్వాలని కోరుతున్నారు. తామే కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన ధాన్యం పది రోజుల నుంచి తూకం చేయడం లేదు. సొసైటీ వాళ్లను అడిగితే రైస్‌మిల్లర్లు వద్దని చెబుతున్నారని సమాధానం ఇస్తున్నారు. జిల్లాస్థాయి అధికారులు స్పందించి ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేసి మా రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు. ధాన్యం కొనకపోవడంతో అకాల వర్షాలకు ధాన్యం తడిసింది. మొలకలు వస్తున్నాయి. అధికారులు స్పందించి ధాన్యం వెంటనే కొనుగోలు చేయాల్సి ఉంది. ఇకపోతే ఇటీవల కురిసిన అకాల వర్షం రైతులకు అపార నష్టం మిగిల్చింది. పలు గ్రామాల రైతులు విక్రయానికి తీసుకొచ్చిన జొన్నలతోపాటు తూకం వేసిన జొన్న బస్తాలు వర్షానికి తడిసి ముద్దయ్యాయి. జొన్నలను కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చామని, తూకం వేసిన అనంతరం లారీల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొన్నదని రైతులు తెలిపారు. జొన్న బస్తాలను తరలించేందుకు ఒక్కో బస్తాకి రూ.10-రూ.20 తీసుకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్రం అంతటా ఇదే దుస్థితి నెలకొంది. వెంటనే ధాన్యం కొనుగోళ్లు చేపట్టి రైతులకు ఊరట కల్పించాల్సి ఉంది. ఇకపోతే గత నాలుగేళ్లుగా తీవ్ర వర్షాభావ పరిస్థితులతో అల్లాడుతున్న రైతన్నలకు వాతావరణశాఖ శుభవార్త అందజేసింది. ఈ ఏడాది ముందుగానే నైరుతి రుతుపవనాలు కేరళను తాకే అవకాశం ఉంది. మే 27ననే నైరుతి రుతుపవనాలు రానున్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది.. వాతావరణశాఖ అంచనాల ప్రకారం ఈ ఏడాది సాధారణం కన్నా ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నట్లు తెలిపింది. రుతుపవనాల సీజన్‌లో 106 శాతం వర్షపాతం నమోదు కావచ్చని అంచనా వేసింది. ఆగస్టు-సెప్టెంబరు నాటికి ఎక్కువ వర్షపాతం నమోదు కావచ్చని వెల్లడించింది. వాయవ్య, తూర్పు, ఈశాన్య రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాలు మినహా దేశంలోని చాలా ప్రాంతాల్లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది. గతేడాది నైరుతి రుతుపవనాలు రాక ఆలస్యం కావడంతోపాటు..దేశంలోనూ వివిధ ప్రాంతాలకు ఆలస్యంగా విస్తరించడంతో తొలకరి జల్లుల కోసం రైతులు కళ్లు కాయలు కాసే వరకు ఎదురు చూశారు. పైగా నైరుతి రుతుపవనాల ప్రభావం కూడా తొలినాళ్లలో పెద్దగా లేకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. మండుతున్న ఎండాకాలం ప్రజలందరికీ వాతావరణశాఖ చల్లటి కబురు పంపింది. నైరుతి రుతుపవనాలు ఇప్పటికే అండమాన్‌ను తాకాయి. ఇప్పటికే వర్షాలు లేక జలాశయాలన్నీ ఖాళీ అయ్యాయి. రుతుపవనాలు రాకతో విస్తరంగా వర్షాలు కురవనున్నాయి. సరైన సమయంలో రుతుపవనాలు పలకరిస్తే....సకాలంలో పంటలు వేయడం వల్ల ఆ తర్వాత వచ్చే తుపాన్‌లు, వరదల నుంచి పంటను కాపాడుకునే అవకాశం ఉంది. వాతావరణశాఖ తెలిపిన చల్లని కబురుతో రైతుల ముఖంలో వెలుగులు నిండాయి. ఇప్పటికే పంటపొలాలను సిద్ధం చేసుకుని వర్షాల కోసం ఎదురుచూస్తున్నారు. మనదేశంలో నైరుతి రుతుపవనాల వల్లే విస్తరంగా వర్షాలు కురుస్తాయి. వర్షాధార పంటలకూ ఇవే ఆధారం. దేశంలో జూన్, జులై నెలలో పడే వర్షాలే అత్యంత కీలకం. సాధారణంగా నైరుతి రుతుపవనాలు కొంచెం అటు, ఇటుగా జూన్ తొలివారంలోనే దేశంలోకి ప్రవేశిస్తాయి. గతేడాది జూన్ 8న రాగా...ఈసారి వారం రోజులు ముందుగానే పలకరించనున్నాయి. ఒకసారి కేరళలోకి ప్రవేశించిన తర్వాత వారం పదిరోజుల్లోనే దేశవ్యాప్తంగా విస్తరిస్తాయి. తెలంగాణ ఏపీ భూభాగంపైకి విస్తరించి సమృద్ధిగా వర్షాలు కురిపిస్తాయి. వర్షాధార పంటలపైనే ఆధారపడే తెలుగు రాష్ట్రాల ప్రజలకు నైరుతి రుతుపవనాల రాక ఎంతో కీలకం. అనుకున్న సమయం కన్నా ఆలస్యం కావడం వల్ల తొలినాళ్లలో వర్షాలు లేక ఇబ్బందిపడిన రైతులు... ఆ తర్వాత పంటలు చేతికొచ్చే సమయంలో కుంభవృష్టితో మరోసారి నష్టపోయారు. ఈసారి సకాలంలో వర్షాలు కురుస్తాయన్న వాతావరణశాఖ కబురుతో రైతుల్లో మళ్లీ ఆశలు చిగురించాయి.

# ట్రైలర్ మాత్రమే చూపాం

మొదటి పేజీ తరువాయి



ఎయిర్‌ఫోర్స్ అధికారుల పని తీరును పొగడటానికి తనకు మాటలు సరిపోవటం లేదన్నారు. యావత్ దేశం తరపునుంచి మరోసారి ఎయిర్‌ఫోర్స్ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. పాకిస్తాన్ గడ్డమీద ఉన్న 9 ఉగ్రవాద స్థావరాలను మీరు ఎలా ధ్వంసం చేశారో ప్రపంచం మొత్తం చూసింది. తర్వాత కూడా వారి ఎయిర్‌బేస్‌లను ధ్వంసం చేశారు. భారత్ యుద్ధ నియమాలు, టెక్నాలజీ మారిందని ప్రపంచానికి మీరు చాటి చెప్పారు. ధైర్య, సాహసాలకు ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ ప్రతీకగా నిలిచింది. ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్‌కు నా కృతజ్ఞతలు. అసాధ్యాన్ని సుసాధ్యం చేశారు' అంటూ పొగడ్తల వర్షం కురిపించారు.గురువారం జమ్మూకాశ్మీర్ పర్యటనలో భాగంగా పాకిస్తాన్‌పై ఫైర్ అయ్యారు. పాకిస్తాన్ దగ్గర ఉన్న అణు బాంబులను లాక్కోవాలని ఇంటర్ నేషనల్ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీకి విజ్ఞప్తి చేశారు. పాకిస్థాన్ ఎన్నోఏళ్లుగా పెంచి..పోషిస్తున్న ఉగ్రవాదాన్ని భారత సైన్యం కేవలం 23 నిమిషాల్లో తుడిచిపెట్టేసిందని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ప్రస్తుతం పాక్ చర్యలను భారత్ పరిశీలిస్తుందని.. తేడా వస్తే చర్యలు మరింత కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. గుజరాత్‌లోని భుజ్ వైమానిక దళ సైనికులతో సమావేశమైన కేంద్ర మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. అంతర్జాతీయ ద్రవ్య నిధి నుంచి వచ్చిన నిధులలో ఎక్కువ భాగాన్ని పాకిస్థాన్ తన దేశంలో ఉగ్రవాద మౌలిక సదుపాయాల కోసం ఖర్చు చేస్తుందన్నారు. అప్పు చేసి మరీ దాయాది దేశం ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తుందని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో ధ్వంసమైన ఉగ్రవాద స్థావరాలను పునర్నిర్మించడానికి జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్‌కు రూ.14 కోట్ల ఇస్తున్నట్లు పాక్ ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. పాక్‌కు నిధులు మంజూరు చేస్తే పరోక్షంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహించినట్లే అవుతుందని రాజ్‌నాథ్ అన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఐఎంఎఫ్ పాక్‌కు నిధులు సమకూర్చడంపై పునరాలోచించాలని కోరారు. భవిష్యత్తులోనూ ఆ దేశానికి ఎలాంటి సహాయం అందించొద్దని కోరారు. ఆపరేషన్ సిందూర్‌లో పాక్‌కు భారత్ అర్ధరాత్రి ఉదయపు వెలుగు ఎలా ఉంటు-ందో చూపించిందని.. మన సైనికుల పరాక్రమం చూసి దేశ, విదేశాల్లోని భారతీయులు గర్విస్తున్నారని రాజ్‌నాథ్ అన్నారు. ఈ ఆపరేషన్ ప్రపంచం దృష్టిని ఆకర్షించిందని తెలిపారు. మన బ్రహ్మోస్ క్షిపణి శక్తిని దాయాది దేశం కూడా అంగీకరించిందని పేర్కొన్నారు. భుజ్ వైమానిక స్థావరం అనేక పాకిస్థాన్ డ్రోన్‌లను కూల్చడాన్ని ప్రస్తావిస్తూ..సైన్యాన్ని ప్రశంసించారు. 1965లోనూ పాకిస్థాన్‌పై మన విజయానికి భుజ్ సాక్షిగా నిలిచిందని గుర్తు చేశారు. ఇదిలావుంటే ఆపరేషన్ సిందూర్ అనంతరం పాకిస్థాన్‌కు రుణం ఇవ్వకూడదని భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసినప్పటికీ అంతర్జాతీయ ద్రవ్య నిధి నుంచి 1 బిలియన్ డాలర్ల నిధులు (దాదాపు రూ.8,540 కోట్లు-) ఆ దేశానికి మంజూరయ్యాయి. పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ గురువారం జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్‌కు నష్టపరిహారం ఇవ్వనున్నట్లు- ప్రకటించారు. భారత్ చేసిన వైమానిక దాడుల్లో 14 మంది మసూద్ కుటు-ంబసభ్యులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం ఇస్తామని ఆ దేశ ప్రధాని పేర్కొన్నారు. ఈ క్రమంలో కేవలం మసూద్ కుటు-ంబానికి రూ.14 కోట్లు- చెల్లించే అవకాశం ఉంది. అదనంగా భారత్ దాడుల్లో ధ్వంసమైన ఇళ్లను పునర్నిర్మిస్తామని పాక్ ప్రధాని హామీ ఇచ్చారు.

# పాక్‌తో దూరంగా తాలిబన్ ప్రభుత్వం

## జైశంకర్‌తో విదేశాంగ మంత్రి చర్చలు



**న్యూఢిల్లీ, మే 16:** భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతల వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇటీవల జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని తాలిబన్ ప్రభుత్వం ఖండించిన సంగతి తెలిసిందే. అయితే, 'ఆపరేషన్ సిందూర్' సమయంలో పాక్ సంచలన ఆరోపణలు చేసింది. భారత్ ప్రయోగించిన ఓ క్షిపణి అఫ్గాన్ భూభాగంలో పడినట్లు తప్పుడు ప్రచారం చేసింది. దీన్ని కాబూల్ ఖండించింది. తమకు ఎలాంటి హాని జరగలేదని, అదంతా అవాస్తవమేనని తాలిబన్ రక్షణశాఖ ప్రతినిధి వెల్లడించారు. అటు న్యూదిల్లీ కూడా పాక్ ప్రచారాన్ని తిప్పికొట్టింది. ఈక్రమంలో తాజాగా అఫ్గానిస్థాన్‌లోని తాలిబన్ ప్రభుత్వంలో తాత్కాలిక విదేశాంగ మంత్రిగా ఉన్న ఆమిర్‌ఖాన్ ముత్తాఖీతో.. భారత విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్. జైశంకర్ ఫోన్‌లో మాట్లాడారు. పహల్గాం ఉగ్రదాడిని తాలిబన్లు ఖండించడాన్ని జైశంకర్ స్వాగతించారు. ఈవిషయాన్ని కేంద్రమంత్రి 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. తాలిబన్ ప్రభుత్వంతో న్యూదిల్లీ మంత్రిత్వ స్థాయి చర్చలు జరపడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. అఫ్గాన్ తాత్కాలిక విదేశాంగ మంత్రి ఆమిర్ ఖాన్‌తో మంచి సంభాషణ జరిగింది. పహల్గాం ఉగ్రదాడిని ఆయన ఖండించడం హర్షణీయం. భారత్-అఫ్గానిస్థాన్ మధ్య విభేదాలు సృష్టించేందుకు ఇటీవల అవాస్తవ, నిరాధార ప్రచారం జరిగింది. దాన్ని ఆయన తోసిపుచ్చడాన్ని స్వాగతిస్తున్నా. అఫ్గాన్ ప్రజలతో మా స్నేహబంధాన్ని కొనసాగిస్తాం. వారి అభివృద్ధికి నిరంతర మద్దతు అందిస్తాం. ఇరు దేశాల మధ్య పరస్పర సహకారాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే అంశంపై మేం చర్చలు జరిపామని జైశంకర్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. 2021 ఆగస్టులో అఫ్గాన్‌లో తాలిబన్ పాలన ఏర్పడిన సంగతి తెలిసిందే. ఆ ప్రభుత్వాన్ని భారత్ అధికారికంగా గుర్తించనప్పటికీ దౌత్య సంబంధాలు మాత్రం కొనసాగిస్తోంది. ఈ ఏడాది జనవరిలో దుబాయ్ వేదికగా ఇరు దేశాల మధ్య ఉన్నత స్థాయి చర్చలు జరిగాయి. మరోవైపు, అఫ్గాన్‌లో అల్‌ఖైదా, ఐసిస్, తెహ్రీక్ ఇ తాలిబన్ పాకిస్థాన్ వంటి ఉగ్రముఠాల ఉనికిపై న్యూదిల్లీ ఆందోళన వ్యక్తం చేస్తూనే ఉంది. ఈ నేపథ్యంలోనే తాజాగా తాలిబన్ మంత్రితో జైశంకర్ చర్చలు జరపడం తాజా పరిస్థితుల్లో ప్రాధాన్యం సంతరించుకుంది. పాక్ ఒంటరి అయ్యిందనడానికి ఇది కూడా కీలక పరిణామంగా చూడాలి



# గులాబీలతో ఆర్టీసీ ఆహ్వానం

**హైదరాబాద్, మే 16:** ఆర్టీసీ వినూత్న ప్రచారానికి శ్రీకారం చుట్టింది. ప్రయాణికులను ఆకట్టుకోవడంతో పాటు, వారిని మర్యాదగా పలకరిస్తూ.. గులాబీ పూలు ఇస్తూ ఆహ్వానిస్తున్నారు. అంతేగాకుండా ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించాలని సిబ్బంది విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రైవేటు వాహనాల్లో వెళుతూ ప్రమాదాల బారిన పడొద్దన్న కండక్టర్లు.. సురక్షితమైన, సౌకర్యవంతమైన ఆర్టీసీ బస్సుల్లో గమ్యస్థానాలకు చేరుకోవాలని కోరుతున్నారు. ఈ మేరకు హైదరాబాద్ వనస్థలిపురంలో బస్సెక్కిన ప్రయాణికులకు కండక్టర్లు గులాబీ పూలు అందించారు. కండక్టర్ల అభ్యర్థనపై కొంత మంది హర్షం, మరికొందరు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

# బస్టాండ్లలో శానిటరీ నాప్‌కిన్ వెండింగ్ మిషన్లు: సీతక్క

**హైదరాబాద్,మే16:** దేశంలోనే ఆర్టీసీ బస్టాండ్‌లో తొలిసారిగా శానిటరీ నాప్కిన్ వెండింగ్ మిషన్లను అందుబాటులోకి తెస్తున్నామని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. పైలెట్ ప్రాజెక్టులో భాగంగా సహేలి అనే స్వచ్ఛంద సంస్థ సహకారంతో ములుగు, హనుమకొండ బస్టాండ్‌లో నాప్కిన్ వెండింగ్ మిషన్లను త్వరలో పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభించనున్నట్లు- వెల్లడించారు. ఇందుకు సంబంధించిన గోడపత్రికను మంత్రి సీతక్క, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌లు శుక్రవారం ప్రజాభవన్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ నెలసరి సమస్యలు ఎదుర్కొంటున్న మహిళా ప్రయాణికుల సౌలభ్యం కోసం ఈ వినూత్న ఆలోచన చేసినట్లు- తెలిపారు.

# ఆపరేషన్ సిందూర్‌తో పెరగనున్న రక్షణ బడ్జెట్

## మరో 50వేల కోట్లు కేటాయించున్న కేంద్రం

### తాజా కేటాయింపులపై సన్నాహాలు?



**న్యూఢిల్లీ, మే 16:** భారత్-పాక్ ఉద్రిక్తతల వేళ రక్షణరంగం విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు- సమాచారం. ఆ రంగానికి రూ.50,000 కోట్ల మేర బడ్జెట్‌లో అదనపు కేటాయింపులు చేపట్టవచ్చని తెలుస్తోంది. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో ప్రభుత్వం ఈ దిశగా సన్నాహాలు చేస్తుందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఈ ఏడాది రక్షణశాఖ కేటాయింపులు రూ.6.81 లక్షల కోట్లుగా ఉన్నాయి. తాజాగా పెంపునకు పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఆమోదం లభించే అవకాశాలున్నాయి. దాంతో రక్షణశాఖకు కేటాయించిన నిధులు రూ.7 లక్షల కోట్లు- దాటుతాయని ఆ వర్గాలు తెలిపాయి. ఇండియన్ ఆర్మీ వరుస విజయాలు సాధించిన నేపథ్యంలో.. భవిష్యత్ అవసరాల దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రక్షణ శాఖకు మరో 50 వేల కోట్ల రూపాయల నిధుల్ని కేటాయించాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. పహల్గామ్ దాడి తర్వాత భారత్ ఏ విధంగా స్పందిస్తుందా.. అని ప్రతీ భారత పౌరుడితో పాటు ప్రపంచం మొత్తం ఎంతో ఆత్రుతగా ఎదురు చూసింది. ఎవ్వరూ ఊహించని విధంగా ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదుల గుండెల్లో రైళ్లు పరుగెత్తించింది. పాకిస్తాన్‌లోకి చొచ్చుకెళ్లి మరీ ఇండియన్ ఆర్మీ ఉగ్రవాదులపై దాడులు చేసింది. వంద మంది ఉగ్రవాదులు ఈ దాడుల్లో చనిపోయారు. తర్వాత రెండు దేశాల మధ్య జరిగిన యుద్ధంలో కూడా భారత్ తన సత్తా ఏంటో చూపించింది. పాకిస్తాన్‌లోని ఎయిర్‌బేస్‌లు, ఆర్మీ పోస్టులను ధ్వంసం చేసింది. 2025..2026 సంవత్సరానికి భారత ప్రభుత్వం రక్షణ శాఖకు 6.81 లక్షల కోట్లను కేటాయించింది. గత సంవత్సరం కంటే ఇది చాలా ఎక్కువ. 2024..2025 సంవత్సరానికి గానూ కేంద్రం 6.22 కోట్లను కేటాయించింది. 2025..2026 సంవత్సరానికి ఆ నిధుల్ని 9.2 శాతం పెంచేసింది. వచ్చే బడ్జెట్.. అంటే 2026, 2027 సంవత్సరానికి గాను 6.81 లక్షల కోట్లకు మరో 50 వేల కోట్లు వచ్చి చేరే అవకాశం ఉంది. మొత్తంగా రక్షణ శాఖ బడ్జెట్ ఏకంగా 7 లక్షల కోట్లకు పైకే చేరుతుంది. ఇందుకు సంబంధించిన ఫైల్ వచ్చే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఆమోదం పొందనుంది. ఏడు లక్షల కోట్ల బడ్జెట్ మొత్తాన్ని రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్, ఆయుధాల కొనుగోళ్లు, ఇతర అవసరమైన వస్తువుల కొనుగోలుకు వాడనున్నారు. 2014లో నరేంద్ర మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రక్షణ శాఖపై ఎక్కువగా శ్రద్ధ చూపుతున్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరమే ఏకంగా రూ. 2.29 లక్షల కోట్లను కేటాయించారు. చైనా, పాకిస్థాన్ నుంచి భద్రతా సవాళు ఎదురవుతున్న నేపథ్యంలో రక్షణరంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ ఆర్థిక సంవత్సరానికి కేంద్రం బడ్జెట్‌లో కేటాయింపులను ప్రభుత్వం పెంచిన సంగతి తెలిసిందే. రూ.50వేల కోట్ల అనుబంధ బడ్జెట్‌లో నిధులను పరిశోధన, ఆయుధాలు, అవసరమైన పరికరాల కొనుగోలుకు ఉపయోగించే అవకాశాలున్నాయి. 2014-15 ఆర్థిక సంవత్సరానికి ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో డిఫెన్స్ కేటాయింపులు రూ.2.29 లక్షల కోట్లుగా ఉన్నాయి. మొత్తం వార్షిక పద్దులో 13 శాతం రక్షణకే కేటాయించారు.

# కేకేఆర్, ఆర్సీబీ మ్యాచ్‌కు సైతం వర్షం అడ్డంకి

## సంక్లిష్టం కానున్న కేకేఆర్ ప్లే ఆఫ్ అవకాశాలు



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025లోని 58వ మ్యాచ్ శనివారం, మే 17న రాత్రి 7:30 గంటలకు జరగనుంది. బెంగళూరులోని ఎం. చిన్నస్వామి స్టేడియంలో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు, డిఫెండింగ్ ఛాంపియన్స్ కోల్‌కతా నైట్ రైడర్స్ మధ్య జరగనుంది. ఆర్‌సీబీ ప్రస్తుతం పాయింట్ల పట్టికలో 2వ స్థానంలో ఉండగా.. మరో విజయంతో ప్లేఆఫ్ స్థానాన్ని దక్కించుకోవాలని ఆర్సీబీ భావిస్తోంది. అదే సమయంలో ఆరవ స్థానంలో ఉన్న కేకేఆర్ ఇంకా ప్లే ఆఫ్ రేసులో నిలవాలంటే తరువత మ్యాచ్ లో తప్పనిసరిగా విజయం సాధించాలి. కానీ ప్రతికూల వాతావరణం కేకేఆర్ అవకాశాలను దెబ్బతీసే అవకాశం ఉంది. గురువారం బెంగళూరు నగరంలో భారీ వర్షం కురిసింది. తాజా వాతావరణ నిపుణుల అంచనాల ప్రకారం, శనివారం సైతం వర్షం కురిసే అవకాశం ఉంది. ఇదివరకే వర్షం కారణంగా కేకేఆర్ ఆడాల్సిన ఓ మ్యాచ్ రద్దు అయింది. వర్షం కారణంగా శనివారం జరగాల్సిన కేకేఆర్ %జం% ఆర్‌సీబీ మ్యాచ్ కనుక రద్దు అయితే, రెండు జట్లకు ఒక్కో పాయింట్ లభిస్తుంది. ఆర్‌సీబీ ఆ ఒక్క పాయింట్‌తో ప్లేఆఫ్ అర్హత సాధించనుంది. మరోవైపు వర్షం కేకేఆర్ ప్లే ఆఫ్ అవకాశాలను తుడిచిపెట్టినట్లే. కోల్‌కతా ఈ సీజన్‌లో ఇప్పటివరకు 14 లీగ్ దశ మ్యాచ్‌లలో 12 మ్యాచ్‌లు ఆడి, 5 గెలిచింది, 6 ఓడింది. ఒక మ్యాచ్ వర్షం కారణంగా రద్దు అయింది. వారికి ఖాతాలో ప్రస్తుతం 13 పాయింట్లు ఉన్నాయి. 2 లీగ్ దశ మ్యాచ్‌లు (మే 17న ఆ, మే 25న ఎస్ఆర్‌హెచ్‌తో) మిగిలి ఉన్నాయి. కేకేఆర్, ఆర్‌సీబీ మ్యాచ్ వర్షం కారణంగా రద్దు అయితే మ్యాచ్ నుంచి లభించే ఒక్క పాయింట్ వారిని 14కి తీసుకువెళుతుంది. అది టాప్ ఫోర్ ఫినిష్‌కు సరిపోదు. కనుక కేకేఆర్ ప్లేఆఫ్ ఆశలు సజీవంగా నిలవాలంటే కనీసం 16 పాయింట్లకు దాటాలి. అప్పుడు కనీసం చివరి వరకు ఇతర మ్యాచ్‌ల ఫలితాలపై ఆధారపడి కేకేఆర్ ప్లే ఆఫ్ ఆశలు ఉంటాయి. 16 పాయింట్లు పొందడానికి లీగ్ చివరి మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై కచ్చితంగా విజయం సాధించాల్సి ఉంటుంది. ఆర్‌సీబీ, ఎస్ఆర్‌హెచ్‌లపై విజయం సాధిస్తేనే కోల్‌కతాకు ప్లే ఆఫ్ ఆశలు ఇంకా మిగిలి ఉంటాయి. ఐపీఎల్ లీగ్ దశలో కనీసం 16 పాయింట్లు సాధించిన జట్లకు ప్లేఆఫ్స్‌లో స్థానం దక్కుతోంది. అయితే 16 పాయింట్లు దక్కినా సరైన రన్ రేట్ లేకపోతే ఆ జట్టు ఇంటి దారి పట్టనుంది. కోల్‌కతా నైట్ రైడర్స్ శనివారం రాత్రి రాయల్ చాలెంజర్స్ బెంగళూరును ఓడించగలిగితే, వారు కీలకమైన 2 పాయింట్లను సాధిస్తారు. పాయింట్స్ టేబుల్‌లో 15 పాయింట్లకు చేరతారు. అయితే, ప్లేఆఫ్స్‌కు చేరుకోవడానికి కేకేఆర్ కచ్చితంగా మిగిలిన 2 మ్యాచ్ లలో ఆర్సీబీ, సన్‌రైజర్స్ లపై విజయం సాధించక తప్పదు. అప్పుడు డిఫెండింగ్ ఛాంపియన్ కేకేఆర్ లీగ్ దశను 17 పాయింట్లతో ముగించి ప్లే ఆఫ్ ఆశలను సీజవంగా నిలుపుకుంటుంది. భారత్ మరియు పాకిస్తాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతల కారణంగా ఐపీఎల్ 2025 ఒక వారం పాటు నిలిపివేయబడింది. ఈ టోర్నమెంట్ ఇప్పుడు మే 17 నుండి ఆర్‌సీబీ %జం% కేకేఆర్ మ్యాచ్‌తో ప్రారంభమవుతుంది.

## ఐపీఎల్‌కు మిచెల్ స్టార్క్ దూరం..



ఇండియా, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో.. విదేశీ క్రికెటర్లు ఐపీఎల్‌ను వీడి వెళ్లిన విషయం తెలిసిందే. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌ను అర్ధాంతరంగా ఆపివేయడంతో.. కొందరు విదేశీ ఆటగాళ్లు తమ దేశానికి వెళ్లిపోయారు. అయితే శనివారం నుంచి మళ్లీ మ్యాచ్‌లు పునర్ ప్రారంభంకానున్న నేపథ్యంలో. . కొందరు ఆటగాళ్లు తిరిగి వచ్చేందుకు వెనుకాడుతున్నారు. ఢిల్లీ క్యాపిటల్స్ తరపున ఆడుతున్న స్పీడ్ బౌలర్ మిచెల్ స్టార్క్.. మళ్లీ ఐపీఎల్‌లో ఆడేందుకు రావడం లేదని స్పష్టం చేశారు. జట్టుతో మళ్లీ కలవడం లేదని ఫ్రాంచైజీలకు స్టార్క్ చెప్పినట్లు సమాచారం ఉన్నది. ఢిల్లీ క్యాపిటల్స్ జట్టులో మిచెల్ స్టార్క్ ప్రధాన బౌలర్‌గా ఉన్నాడు. ఈ సీజన్‌లో ఆ జట్టు తరపున అతను 11 మ్యాచుల్లో 14 వికెట్లను తీశాడు. అయితే ఢిల్లీ జట్టు ప్లేఆఫ్స్‌కు వెళ్లాలన్న సంకల్పంతో ఉన్న నేపథ్యంలో స్టార్క్ లేకుండా మిగితా టోర్నీ ఆడడం ఆ జట్టుకు కష్టమే కానున్నది. డీసీ జట్టుకు మళ్లీ ఫా డూప్లిసెస్ జత కలుస్తాడో లేదో ఇంకా స్పష్టంగా తెలియదు. కేవలం లీగ్ దశలో ఆడేందుకు మాత్రమే మళ్లీ జట్టుతో కలవనున్నట్లు ట్రిస్టన్ స్టబ్స్ తెలిపాడు. ఆ తర్వాత వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్‌కు వెళ్లనున్నట్లు అతను పేర్కొన్నాడు. జేక్ ఫ్రేజర్ మెగుర్క్ స్థానంలో ముస్తాఫిజుర్ రెహ్మాన్‌ను డీసీ తీసుకున్ని. జేక్ ఫ్రేజర్ మళ్లీ ఇండియాకు రావడం లేదు. ముస్తఫిజుర్ రెహ్మాన్ కు బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు నుంచి క్లియరెన్స్ సర్టిఫికేట్ రావాల్సి ఉంది. ఆస్ట్రేలియా పేస్ బౌలర్ జోష్ హేజిల్‌వుడ్ .. ఆర్సీబీ జట్టుతో జత కలిసేందుకు ఆసక్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. ఆస్ట్రేలియా వెళ్లిన అతను మళ్లీ ఐపీఎల్‌లో ఆడేందుకు ఇండియా వస్తున్నాడు. ఈ విషయాన్ని అతను కన్ఫర్మ్ చేశాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ప్లేఆఫ్స్‌కు అర్హత కోల్పోయినా.. ఆ జట్టు ఆటగాళ్లు పాట్ కమ్మిన్స్, ట్రావిస్ హెడ్ మళ్లీ ఐపీఎల్‌లో ఆడేందుకు వస్తున్నారు. మ్యాచ్‌లు ముగిసిన తర్వాత ఆ క్రికెటర్లు నేరుగా లండన్‌లో జరిగే వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్‌కు వెళ్తారు.

## ఆర్‌సీబీ మహిళల జట్టు ఒక టైటిల్ గెలిచింది

### త్వరలోనే పురుషుల జట్టు కూడా టైటిల్ అందుకుంటుంది

### ఆర్‌సీబీ జట్టు కెప్టెన్ రజత్ పటీదార్



రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ)కి ఒక్క ఐపీఎల్ ట్రోఫీ లేదని, ఈ సారి గెలుస్తారా? అన్న ప్రశ్నకు ఆ జట్టు కెప్టెన్ రజత్ పటీదార్ ఆగ్రహానికి గురయ్యాడు. ఆర్‌సీబీకి ట్రోఫీ లేదని ఎవరూ అనలేరని, తమ మహిళల జట్టు ఒక టైటిల్ గెలిచిందని చెప్పాడు. త్వరలోనే పురుషుల జట్టు కూడా టైటిల్ అందుకుంటుందని ధీమా వ్యక్తం చేశాడు. ప్రముఖ క్రికెట్ హెూస్ట్ మయంతి లాంగర్‌తో జరిగిన పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో రజత్ పటీదార్ ఈ వ్యాఖ్యలు చేశాడు.'మాకు ఒక ట్రోఫీ ఉంది. మా మహిళల జట్టు టైటిల్ గెలిచింది. వాళ్ల విజయం ఆదర్శం. మాకు ట్రోఫీ లేదని ఎవరూ అనలేరు. నేను కెప్టెన్ అయిన తర్వాతే ఆర్‌సీబీ ఎంత పెద్ద ఫ్రాంచైజీ అనే విషయం తెలిసిందే. నాకు కూడా ఆర్‌సీబీ అంటే చాలా ఇష్టం ఉండేది. విరాట్ భాయ్, ఏబీ డివిలియర్స్, క్రిస్ గేల్ కారణంగానే నేను ఐపీఎల్ చూడటం స్టార్ట్ చేశాను. వారిని టీవీలో చూస్తూ నేను కూడా జీవితంలో ఒక్కసారైనా ఆర్‌సీబీకి ఆడాలనుకునేవాడిని.'అని తెలిపాడు. ఆర్‌సీబీ జట్టులోకి తాను రిప్లేస్‌మెంట్ ఆటగాడిగా రావాలనుకోలేదని, బ్యాకప్ ప్లేయర్‌గా బెంచ్‌పై కూర్చోవడం తనకు నచ్చదని తెలిపాడు. వేలంలో ఆర్‌సీబీ కొనుగోలు చేయకపోవడంతో తీవ్ర ఆగ్రహానికి గురైనట్లు చెప్పుకొచ్చాడు. 'ఐపీఎల్ 2022 మెగా వేలానికి ముందు నిన్ను తీసుకుంటాం. రెడీగా ఉండని ఆర్‌సీబీ ఫ్రాంచైజీ నుంచి మెసేజ్ వచ్చింది. కానీ మెగా ఆక్షన్‌లో నన్ను ఆర్‌సీబీ కొనుగోలు చేయలేదు. దాంతో తీవ్ర కోపం వచ్చింది. బాధగా అనిపించింది. ఆ తర్వాత లవ్నిత్ సిసోడియా గాయపడటంతో నన్ను రీప్లేస్‌మెంట్‌గా తీసుకున్నారు. నిజం చెప్పాలంటే రీప్లేస్‌మెంట్‌గా రావడం నాకు ఇష్టం లేదు. ఎందుకంటే అక్కడ నాకు ఆడే అవకాశం రాదని తెలుసు. డగౌట్‌లో కూర్చోవడం నాకు ఎప్పుడూ ఇష్టం ఉండదు' అని రజత్ పటీదార్ చెప్పుకొచ్చాడు. ఆ సీజన్‌లో రీప్లేస్‌మెంట్ ఆటగాడిగా జట్టులోకి వచ్చిన రజత్ పటీదార్ అసాధారణ ప్రదర్శనతో దుమ్మురేపాడు. ఆ తర్వాత జట్టులో తన స్థానాన్ని పదిలం చేసుకొని ఈ సీజన్‌లో సారథ్య బాధ్యతలు అందుకున్నాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో ఆర్‌సీబీ అద్భుత ప్రదర్శన కనబరుస్తోంది. 11 మ్యాచ్‌ల్లో 8 విజయాలు సాధించి పాయింట్స్ టేబుల్‌లో రెండో స్థానంలో నిలిచింది. ప్లే ఆఫ్స్‌కు విజయం దూరంలో నిలిచింది.

## విరాట్ ఇంకో రెండేళ్లు ఆడతాడనుకున్నా

### వన్డేల్లో ఆడాలని అనుకుంటున్నాడు

### అలాగే ఇంకా ఫ్రాంచైజీ క్రికెట్‌లోనూ ఆడతాడు

### విరాట్ రిటైర్మెంట్‌పై రవిశాస్త్రి కీలక వ్యాఖ్యలు



టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ టెస్టు ఫార్మాట్ నుంచి తప్పుకోవడం తనను షాక్‌కు గురిచేసిందని మాజీ హెడ్ కోచ్ రవిశాస్త్రి అన్నాడు. మరో 2- 3ఏళ్లు టెస్టు క్రికెట్‌లో కొనసాగే ఫిట్‌నెస్ అతడికి ఉందని శాస్త్రి అభిప్రాయపడ్డాడు. అయితే అతడు రిటైర్మెంట్ ప్రకటించే వారం ముందే విరాట్‌తో మాట్లాడినట్లు రవిశాస్త్రి చెప్పాడు. వాళ్లిద్దరి మధ్య జరిగిన చర్చ గురించి రవిశాస్త్రి తాజాగా షేర్ చేసుకున్నారు. 'విరాట్‌తో రిటైర్మెంట్ ప్రకటించే వారం ముందే అతడితో మాట్లాడాను. రెండు, మూడు ప్రశ్నలు అడిగాను. విరాట్ తన నిర్ణయం పట్ల చాలా క్లారిటీగా ఉన్నాడు. జట్టు కోసం తాను చేయాల్సింది అంతా చేశానని చెప్పాడు. తనలో ఎలాంటి విచారం, కన్ఫ్యూజన్ లేదు. క్లారిటీగా ఉన్నాడు. తన సమాధానం విన్నాక రిటైర్మెంట్ ఇచ్చేందుంకు 'ఇదే కరెక్ట్ టైమ్' అని నాకు కూడా అనిపించింది. ఇక వన్డేల్లో ఆడాలని అనుకుంటున్నాడు. అలాగే ఇంకా ఫ్రాంచైజీ క్రికెట్‌లోనూ ఆడతాడు' అని విరాట్‌తో జరిగిన సంభాషణ గురించి శాస్త్రి పేర్కొన్నాడు. 'విరాట్ ఇంకో రెండేళ్లు ఆడతాడనుకున్నా. కానీ, సడెన్‌గా రిటైర్మెంట్ అనౌన్స్ చేసి షాకిచ్చాడు. అయితే అతడు మానసికంగా అలసిపోయాడు. జట్టులో అందరికంటే శారీరకంగా ఫిట్‌గా ఉన్నా, మానసికంగా అలసిపోయాడు. సాధారణంగా ఓ ప్లేయర్ మ్యాచ్‌లో తన పని పూర్తి చేసి ప్రశాంతంగా ఉంటాడు. కానీ, విరాట్ అలా కాదు. బరిలోకి దిగితే అన్ని క్యాచ్‌లు పట్టాలి, పూర్తి స్థాయిలో బ్యాటింగ్ చేయాలి, అన్ని వికెట్లు తనే తీసుకోవాలి అన్నట్లు చురుగ్గా ఉంటాడు. ఆట తీవ్రత ఆ స్థాయిలో ఉంటే రెస్ట్ అనేకి కచ్చితంగా అవసరం. లేకపోతే మానసికంగా అలసిపోక తప్పదు' అని రవిశాస్త్రి అన్నాడు. కాగా, విరాట్ తన 14 ఏళ్ల టెస్టు కెరీర్‌కు ఇటీవల వీడ్కోలు పలికాడు. 2011లో టెస్టుల్లో అరంగేట్రం చేసిన విరాట్ గతేడాది ఆసీస్?పై చివరి మ్యాచ్ ఆడాడు. 123 టెస్టుల్లో 9230 పరుగులు చేశాడు. ఇందులో 30 సెంచరీలు, 31 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఇక ఇప్పటికే టీ20 లకూ రిటైర్మెంట్ ఇచ్చేసిన కోహ్లీఇకపై కేవలం వన్డేల్లోనే కొనసాగనున్నాడు.

## ఇంగ్లండ్ పర్యటనకు శ్రేయస్ అయ్యర్ దూరం..



ఐపీఎల్ 2025 సీజన్ ముగిసిన వెంటనే టీమిండియా 5 టెస్ట్‌ల సిరీస్ కోసం ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనుంది. ఈ సిరీస్‌తో డబ్ల్యూటీసీ 2027 సైకిల్ ప్రారంభం కానుంది. టీమిండియా స్టార్ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలకడంతో ఇంగ్లండ్ పర్యటనకు భారత జట్టు ఎంపిక సెలెక్టర్లకు సవాల్‌గా మారింది. కోహ్లీ స్థానాన్ని భర్తీ చేసే ఆటగాడు ఎవరా? అనేది చర్చనీయాంశమైంది. అయితే కోహ్లీ స్థానాన్ని శ్రేయస్ అయ్యర్ మాత్రమే భర్తీ చేయగలడని మాజీ క్రికెటర్లతో పాటు అభిమానులు అభిప్రాయపడుతున్నారు. ఈ క్రమంలోనే ఇంగ్లండ్ పర్యటనకు ఎంపిక చేసే జట్టులో శ్రేయస్ అయ్యర్‌కు చోటు దక్కుతుందని భావిస్తున్నారు. అయితే గతేడాది సొంతగడ్డపై ఇంగ్లండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్ మధ్యలోనే శ్రేయస్ అయ్యర్‌పై వేటు పడింది. ఫిట్‌నెస్ సమస్యలతో పాటు బ్యాటింగ్ టెక్నిక్‌లో లోపం ఉండటంతో సెలెక్టర్లు జట్టు నుంచి తప్పించారు. మరోసారి ఆ బలహీనతల కారణంగానే ఇంగ్లండ్ పర్యటనకు శ్రేయస్ అయ్యర్ దూరమయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. ముఖ్యంగా షార్ట్ బాల్స్ ఆడటంలో శ్రేయస్ అయ్యర్ తడబడ్డాడు. దాంతో ప్రతీ జట్టు శ్రేయస్ అయ్యర్ రాగానే షార్ట్ పిచ్ బాల్స్ వేస్తూ అందుకు అనుగుణంగా ఫీల్డ్ సెటప్ చేసి ఫలితం రాబట్టారు. ఈ బలహీనతపై వర్క్ చేసిన శ్రేయస్ అయ్యర్.. దాన్ని బలంగా మార్చుకున్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో షార్ట్ పిచ్ బాల్స్‌ను బౌండరీకి తరలించి పరుగులు రాబట్టాడు. ఐపీఎల్‌లోనూ చెలరేగుతున్నాడు. షార్ట్ పిచ్ బాల్స్ వేసిన బౌలర్లను తనదైన శైలిలో శిక్షిస్తున్నాడు. అయితే వైట్ బాల్ క్రికెట్‌లో రాణించినట్లు.. టెస్ట్ ఫార్మాట్‌లో షార్ట్ పిచ్ బాల్స్‌ను బౌండరీలకు తరలించడం అంత సులువు కాదని క్రికెట్ విశ్లేషకులు అంటున్నారు. విదేశీ పిచ్‌లు సహజంగానే బౌన్సీగా ఉంటాయి. ఈ క్రమంలోనే విదేశీ టెస్ట్ సిరీస్‌ల్లో శ్రేయస్ అయ్యర్‌ను ఆడించి రిస్క్ చేసే యోచనలో భారత సెలెక్టర్లు లేరు. సొంతగడ్డపై టెస్ట్ మ్యాచ్‌లు ఆడించిన తర్వాతే.. అతన్న విదేశీ పర్యటలకు ఎంపిక చేసే అవకాశం ఉంది. అయితే గతేడాదిగా దేశవాళీ క్రికెట్‌లో నిలకడగా రాణించిన శ్రేయస్ అయ్యర్.. అంతర్జాతీయ క్రికెట్‌లోనూ ఆ ఫామ్ కొనసాగిస్తున్నాడు.

## షెఫాలీ వర్మ, ఆల్ రౌండర్ స్నేహ్ రాణాకు పొట్టి ఫార్మాట్ లో చోటు



### ఇంగ్లాండ్ తో వన్డే, టీ20 సిరీస్ కు భారత జట్ల ప్రకటన

వచ్చే నెలలో ఇంగ్లాండ్ లో పర్యటించబోయే భారత మహిళా జట్టును బీసీసీఐ సెలెక్షన్ కమిటీ తాజాగా ప్రకటించింది. జూన్ 28 నుంచి ప్రారంభమయ్యే ఈ పర్యటనలో ఐదు టీ20ల సిరీస్, జూలై 16 నుంచి మూడు వన్డేల సిరీస్ ప్రారంభమవుతుంది. ఇటీవల శ్రీలంకలో జరిగిన ముక్కోణపు వన్డే సిరీస్ లో గెలిచి ఊపుమీదున్న భారత్.. ఈ పర్యటనలోనూ సత్తా చాటాలని తహతహలాడాలని భావిస్తోంది. సౌతాఫ్రికా, లంక పాల్గొన్న ఈ సిరీస్ లో ఫైనల్లో ఆసియా చాంపియన్ లంకను చిత్తు చేసి విజేతగా నిలిచింది. చాలా రోజుల తర్వాత విధ్వంసక ఓపెనర్ షెఫాలీ వర్మ, ఆల్ రౌండర్ స్నేహ్ రాణాకు పొట్టి ఫార్మాట్ లో చోటు దక్కింది. ఇక పేస్ బౌలింగ్ ఆల్ రౌండర్లు క్రాంతి గౌడ్, సయోలీ సత్ఘరే, స్పిన్నర్లు శ్రీ చరణి, శుచి ఉపాధ్యాయలకు తొలిసారిగా టీ20 జట్టులో చోటు దక్కింది. నాలుగు వారాలపాటు జరిగే ఈ టూర్ ను జూన్ 28న నాటింగ్ హామ్ లో జరిగే తొలి టీ20తో భారత్ ఆరంభిస్తుంది. ఆ తర్వాత వరుసగా జూలై 1 న బ్రిస్టల్ లో రెండో టీ20, నాలుగున ఓవల్ లో మూడో టీ20, 9న మాంచెస్టర్ లో నాలుగో టీ20, 12న బర్మింగ్ హాంలో ఐదో టీ20ని ఆడుతుంది. ఆ తర్వాత 16 జూలై నుంచి మొదలయ్యే వన్డే సిరీస్ లో తొలి మ్యాచ్ ను సౌతాంప్టన్ వేదికగా ఆడుతుంది. ఆ తర్వాత అదేనెల 19న క్రికెట్ మక్కా లార్డ్స్ లో రెండో వన్డే, 22న ఆఖరిదైన మూడో వన్డేను చెస్టర్ లీ స్ట్రీట్ లో ఆడుతుంది. ఈ రెండు ఫార్మాట్లకు కెప్టెన్ గా హర్మన్ ప్రీత్ కౌర్ వ్యవహరిస్తుండగా, ఆమెకు డిప్యూటీగా స్మృతి మంధాన బాధ్యతలు మోయనుంది. ఇంగ్లాండ్ తో టీ20 సిరీస్ కు భారత జట్టు: హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), షెఫాలీ వర్మ, జెమిమా రోడ్రిగ్స్, రిచా ఘోష్ (వికెట్ కీపర్), యాస్తికా భాటియా (వికెట్ కీపర్), హర్లీన్ డియోల్, దీప్తి శర్మ, స్నేహ్ రాణా, నల్లపురెడ్డి శ్రీ చరణి, శుచి ఉపాధ్యాయ్, అమంజోత్ కౌర్, అరుంధతి రెడ్డి, క్రాంతి గౌడ్, సయాలీ సత్ఘరే. ఇంగ్లాండ్ తో వన్డే సిరీస్ కు భారత జట్టు: హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), ప్రతీకా రావల్, హర్లీన్ డియోల్, జెమిమా రోడ్రిగ్స్, రిచా ఘోష్ (వికెట్ కీపర్), యాస్తికా భాటియా (వికెట్ కీపర్), తేజల్ హసబ్నిస్, దీప్తి శర్మ, స్నేహ్ రాణా, శ్రీ చరణి, శుచి ఉపాధ్యాయ్, అమన్‌జ్యోత్ కౌర్, అరుంధతి రెడ్డి, క్రాంతి గౌడ్. సయాలీ సత్ఘరే.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY








## ఎన్టీఆర్ నెగెటివ్ షేడ్‌లో వార్-2

### 20న టీఈజర్ విడుదలకు సన్నాహాలు




:బాలీవుడ్‌లో ఇదివరకు సంచలన విజయం అందుకున్న యాక్షన్ స్పై థ్రిల్లర్ 'వార్'కు సీక్వెల్‌గా రాబోతున్న చిత్రం 'వార్ 2'. 2019లో విడుదలైన మొదటి భాగంలో హృతిక్ రోషన్, టైగర్ ష్రాఫ్ యాక్షన్ సీన్స్‌తో ప్రేక్షకులను మెస్మరైజ్ చేశారు. ఇప్పుడు ఈ సీక్వెల్‌కి మరింత క్రేజీగా రూపొందించడానికి పాన్ ఇండియా స్టార్ ఎన్టీఆర్ రంగంలోకి దిగాడు. ఇది ఎన్టీఆర్‌కి బాలీవుడ్‌లో తొలి చిత్రం కావడంతోనే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రాన్ని 'బ్రహ్మాస్త్ర' వంటి విజువల్ వండర్‌ని తెరపైకి తీసుకొచ్చిన అయాన్ ముఖర్జీ డైరెక్ట్ చేస్తున్నారు. యశ్ రాజ్ ఫిలిమ్స్ నిర్మిస్తున్న ఈ భారీ యాక్షన్ చిత్రానికి సరికొత్త మేకింగ్ కథాంశం ఉండబోతున్నట్లు సమాచారం. ఈ సినిమాలో ఎన్టీఆర్ పాత్ర ఎలా ఉండబోతుందనేది అభిమానుల్లో పెద్ద క్యూరియాసిటీగా మారింది. కొన్ని లీకుల ప్రకారం, ఆయన నెగటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించనున్నారని, అయితే అది పూర్తిగా విలన్ కాదని.. గ్రే షేడ్స్ కలిగిన పవర్‌ఫుల్ క్యారెక్టర్ అని సమాచారం. కొత్త లుక్‌లో ఎన్టీఆర్ స్క్రీన్‌పై ఎలా కనిపిస్తాడన్నదే ఇప్పుడు ప్రధాన చర్చాంశం. ఇక ఈ సినిమాకు సంబంధించి టీజర్ విషయానికి వస్తే.. ఎన్టీఆర్ పుట్టినరోజు మే 20 సందర్భంగా చిత్ర యూనిట్ రిలీజ్ చేయాలనే ప్లాన్‌లో ఉంది.



## హరిహరవీరమల్లు..జూన్ 12న విడుదల

పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న భారీ చిత్రం హరి హర వీరమల్లు. ఈ సినిమా విడుదల ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న అభిమానులకు ఎట్టకేలకు శుభవార్త అందింది. అన్ని అడ్డంకులను దాటుకొని జూన్ 12న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతుంది. ఈ పీరియాడిక్ యాక్షన్ డ్రామాకు సంబంధించిన మొత్తం షూటింగ్ ఇప్పటికే పూర్తయింది. ఈ చిత్రం పాన్‌ఇండియా స్థాయిలో విడుదల అవుతుంది. తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో పెద్దెత్తున విడుదల కానుంది. అమెజాన్ ప్రైమ్ దీని డిజిటల్ రైట్స్‌ను భారీ ధరకు కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే. ఇక ఈ హరి హర వీరమల్లు సినిమా గత కొన్నేళ్లుగా ఆలస్యమవుతూ వచ్చింది. హీరో పవన్ కళ్యాణ్ రాజకీయాల కారణంగా ఈ సినిమా షూటింగ్ నిరవధికంగా ఆగిపోవడంతో ఆలశ్యం అయ్యింది. కానీ ఎట్టకేలకు పవన్ కళ్యాణ్ సినిమా షూటింగ్ లో పాల్గొని పూర్తి చేశారు. మే 6, 2025న సినిమా చిత్రీకరణ ముగిసినట్లు- నిర్మాతలు ప్రకటించారు. గతంలో ఈ సినిమా మార్చి 28, మే 9 తేదీలలో విడుదల అవుతుందని పలు వార్తలు వచ్చినా.. పలు కారణాల వల్ల వాయిదా పడింది.



## కీర్తి సురేష్ కోసం వాళ్ల ఎదురుచూపులు..!

మహానటి కీర్తి సురేష్ మొన్నటిదాకా సౌత్ లోనే సినిమాలు చేయగా జస్ట్ పెళ్లికి ముందే బాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది. అక్కడ బేబీ జాన్ అనే సినిమాతో అమ్మడు చేసిన ప్రయత్నం తెలిసిందే. అదేంటో తెలుగు, తమిళ్ లో పదుల సంఖ్యలో సినిమాలు చేసిన కీర్తి సురేష్ తనలోని హాలిలిట్ యాంగిల్ ని చూపించింది లేదు. కానీ అమ్మడు మాత్రం హిందీలో చేసిన తొలి సినిమాకే ఒక రేంజ్ లో రెచ్చిపోయింది. దీనికి ప్రత్యేకంగా కారణం అంటూ ఏది లేదు. సౌత్ భాలౌ ఎవరైనా బాలీవుడ్ వెళ్లగానే ముందు గ్లామర్ తోనే అక్కడ ఆడియన్స్ ని ఇంప్రెస్ చేయాలని ప్రయత్నిస్తారు. కీర్తి సురేష్ కూడా అదే దారిలో వెళ్లాలని చూస్తుంది. బేబీ జాన్ రిజల్ట్ ఆమెను సాటిస్ఫై చేయలేదు. ఐతే కీర్తి సురేష్ సౌత్ ఫ్యాన్స్ మాత్రం అమ్మడిలోని ఈ డిఫరెంట్ యాంగిల్ ని ఎంజాయ్ చేస్తున్నారు. ఇదిలాఉంటే లాస్ట్ ఇయర్ డిసెంబర్ లో కీర్తి సురేష్ తన బాయ్ ఫ్రెండ్ ఆంటోనిని పెళ్లాడింది. 15 ఏళ్లుగా సీక్రెట్ లవ్ స్టోరీని నడిపించిన కీర్తి సురేష్ ఫైనల్ గా పెళ్లితోనే తన సోల్ మేట్ ని ప్రేక్షకులకు పరిచయం చేసింది. పెళ్లి కాగానే బేబీ జాన్ ప్రమోషన్స్ లో పాల్గొన్న అమ్మడు ఆ తర్వాత ఇక హాలీడేస్ తీసుకుంది. భర్తతో ఎంచక్కా ప్రపంచ యాత్రలో ఉన్న కీర్తి సురేష్ నెక్స్ట్ కమిట్ మెంట్స్ ఉన్నా కూడా తీరిక చేసుకునే టైం కనిపించట్లేదు. పెళ్లైన ఏ హీరోయిన్ అయినా కూడా ఏడాది పాటు అలా విహరిస్తూ లైఫ్ ని ఎంజాయ్ చేస్తుంటారు. కీర్తి కూడా ప్రస్తుతం అలాంటి మూడ్ లోనే ఉంది. ఐతే ఆమె కమిటైన సినిమా మేకర్స్ ఆమె ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం కీర్తి సురేష్ తెలుగులో ఎల్లమ్మ సినిమాకు సైన్ చేసిందని తెలుస్తుంది. ఈ సినిమాకు ఆమె బ్లక్ డేట్స్ కావాలని అడిగారట. ఐతే కీర్తి మాత్రం ఎప్పుడు షూటింగ్ కి వస్తానన్నది క్లారిటీ ఇవ్వట్లేదట. ఆమె కోసం చిత్ర యూనిట్ అంతా ఎంతో ఈగర్ గా ఎదురుచూస్తున్నారని తెలుస్తుంది. ఐతే కీర్తి కూడా హాలీడేస్ టైం లో సినిమాల గురించి ఆలోచన వదిలేసి భర్తతో ప్రతి మూమెంట్ ని ఎంజాయ్ చేస్తుంది. అందుకే విహార యాత్రలు ముగించుకుని వచ్చిన తర్వాతే సినిమ యూనిట్ తో టచ్ లో ఉండాలని అనుకుందట. ఐతే త్వరలోనే ఎల్లమ్మ ఫస్ట్ షెడ్యూల్ మొదలు పెడుతున్నారని తెలుస్తుంది. నితిన్ హీరోగా తెరకెక్కుతున్న ఈ సినిమాను బలగం వేణు డైరెక్ట్ చేస్తున్నాడు. దిల్ రాజు నిర్మిస్తున్న ఈ సినిమాకు భారీ బడ్జెట్ కేటాయిస్తున్నట్టు తెలుస్తుంది.

## తీరిక లేని షెడ్యూళ్లతో నలిగిపోతున్న మిల్కీ



2005లో శ్రీ అనే చిత్రంతో కథానాయికగా ఆరంగేట్రం చేసింది తమన్నా భాటియా. దాదాపు రెండు దశాబ్ధాల కెరీర్ రన్ పూర్తి చేసింది. ఇలాంటి ఎగ్జయిటింగ్ కెరీర్ చాలా మంది సమకాలీన కథానాయికలకు లేదు. కెరీర్ పోరాటం సాగించలేక మిడిల్ డ్రాప్ అయిన కథానాయికలు ఉన్నారు. కానీ ముంబై టు హైదరాబాద్ తమన్నా జర్నీ ఇంట్రెస్టింగ్. చాంద్ షా రోషన్ తమన్నాకు హిందీలో డెబ్యూ మూవీ. ఆ తర్వాత శ్రీ సినిమాతో తెలుగు చిత్రసీమలో అడుగుపెట్టి, హ్యాపీడేస్ తో సంతృప్తికరమైన విజయాన్ని అందుకుంది. ఆ తర్వాత నెమ్మదిగా అగ్ర కథానాయకుల సరసన అవకాశాలు అందుకుంది. తెలుగు, తమిళంలో టాప్ హీరోయిన్ గా స్టార్ డమ్ అందుకున్న తమన్నా బాహుబలి లాంటి పాన్ ఇండియా సినిమాలోను నటించింది.

అయితే తమన్నా కెరీర్ లో విజయాల కంటే ఫ్లాపులే ఎక్కువ. అందువల్ల ప్రతిసారీ తమన్నా పని అయిపోయింది! అంటూ మీడియాలో ప్రచారం సాగేది. కానీ అన్నిటినీ అధిగమించి కెరీర్ బెస్ట్ ఫేజ్ కి ఎదిగింది తమన్నా. టాలీవుడ్ కోలీవుడ్ లో అగ్ర హీరోలందరి సరసనా కథానాయికగా నటించింది. దాదాపు రెండు దశాబ్ధాల తర్వాత కూడా తమన్నా కెరీర్ బెస్ట్ ఫేజ్ ని ఆస్వాధిస్తోంది. ప్రస్తుత సంవత్సరంలో వరుసగా అరడజను ప్రాజెక్టులతో బిజీ బిజీగా ఉంది. ఇటీవల ఆజ్ కీ రాత్.. నషా వంటి ఐటమ్ నంబర్లతోను తమన్నా మెరుపులు మెరిపించింది. హిమ్మత్ వాలా, రైడ్ 2 తర్వాత అజయ్ దేవగన్ తో కలిసి %-%రేంజర్%-% లో నటిస్తోంది. అడవి నేపథ్యంలో ఇది భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్. అలాగే వేదా తర్వాత మరోసారి జాన్ అబ్రహం తో జతకట్టనుంది. సిద్ధార్థ్ మల్హోత్రా, వరుణ్ ధావన్, అర్జున్ కపూర్, దిల్జిత్ దోసాంజ్ లతో కలిసి రెండు వేర్వేరు ప్రాజెక్టులలోను నటిస్తోంది. వీటితో పాటు ఒక భారీ క్రేజీ వెబ్ సిరీస్ లోను తమన్నా భాగమైంది. కెరీర్ పరంగా ఇది బెస్ట్ ఫేజ్ అని తమన్నా భావిస్తోంది. టాలీవుడ్ లో ఓదెల 2 ఇటీవలే విడులైన సంగతి తెలిసిందే. ప్రస్తుతం పలువురు దర్శకులు తమన్నాకు స్క్రిప్టులు వినిపిస్తున్నారని సమాచారం. ఈ ఏడాది డిసెంబర్ తో తమన్నా 20 ఏళ్ల కెరీర్ ని దిగ్విజయంగా పూర్తి చేసుకోనుంది.

## రామాయణంలో మండోదరిగా కాజల్ ?



టాలీవుడ్, బాలీవుడ్‌లో తనదైన ముద్ర వేసిన ప్రముఖ నటి కాజల్ అగర్వాల్ పెళ్లి తర్వాత సినిమాలకు గ్యాప్ ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే చాలా రోజుల తర్వాత సత్యభామ అంటూ ఇటీ-వల ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి హిట్ అందుకుంది. అయితే ఈ భామ తాజాగా మరో బంఫరాఫర్ కొట్టినట్లు- తెలుస్తుంది. బాలీవుడ్ దర్శకుడు నితీష్ తివారి తెరకెక్కిస్తున్న భారీ బడ్జెట్ చిత్రం రామాయణలో కాజల్ ఛాన్స్ కొట్టేసినట్లు- తెలుస్తుంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, ఈ సినిమాలో కాజల్ రావణుడి భార్య మండోదరి పాత్రలో కనిపించనున్నారు. నితీష్ తివారి 'రామాయణ' ప్రాజెక్ట్ అనౌన్స్ చేసినప్పటి నుంచి నటీనటుల ఎంపికపై అనేక ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే రాముడిగా రణబీర్ కపూర్, సీతగా సాయి పల్లవి ఖరారయ్యారు. ఇప్పుడు మండోదరి పాత్ర కోసం కాజల్ అగర్వాల్‌ను ఎంపిక చేసినట్లు- వార్తలు వస్తున్నాయి. కాజల్ అగర్వాల్ తన కెరీర్‌లో వైవిధ్యమైన పాత్రలు పోషించారు. ఆమె నటనకు మంచి గుర్తింపు ఉంది. 'మగధీర', 'డార్లింగ్', 'బృందావనం' వంటి తెలుగు చిత్రాలతో పాటు-, 'సింగం', 'స్పెషల్ 26' వంటి హిందీ చిత్రాల్లోనూ ఆమె తన ప్రతిభను చాటు-కున్నారు. ఇప్పుడు 'రామాయణం'

వంటి ప్రతిష్టాత్మక చిత్రంలో మండోదరి వంటి బలమైన పాత్రలో ఆమె ఎలా మెప్పిస్తారో చూడాలి. మండోదరి పాత్ర రామాయణంలో ఒక ముఖ్యమైన పాత్ర. రావణుడి పట్టపురాణిగా ఆమె రావణుడికి మంచి సలహాలు ఇస్తూ, ధర్మం వైపు నిలబడే ప్రయత్నం చేస్తుంది. తన భర్త తప్పులను ఎత్తిచూపుతూ, సీతను తిరిగి రాముడికి అప్పగించాలని సూచిస్తుంది. కాబట్టి, ఈ పాత్రకు కాజల్ వంటి అనుభవం ఉన్న నటి అయితే మరింత న్యాయం చేకూరుస్తుందని మేకర్స్ భావిస్తున్నట్లు- సమాచారం. అయితే, ఈ విషయంపై చిత్రబృందం నుంచి ఇంకా అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఒకవేళ ఈ వార్త నిజమైతే, కాజల్ అగర్వాల్ కెరీర్‌లో ఇది ఒక మైలురాయిగా నిలిచిపోతుంది అనడంలో సందేహం లేదు. నితీష్ తివారి 'రామాయణం' మూడు భాగాలుగా తెరకెక్కనున్నట్లు సమాచారం. ఈ చిత్రం భారతీయ సినిమా చరిత్రలో ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకుంటు-ందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. భారీ తారాగణం, అత్యున్నత సాంకేతికతతో ఈ చిత్రం రూపొందనుంది.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..




## ప్రతి కార్యకర్త నాయకులకు వైఎస్ఆర్సిపి పార్టీ అండగా ఉంటుంది

### వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు మృతదేహానికి నివాళులర్పించిన మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి, చిత్తూర్ వైఎస్ఆర్సిపి ఇన్చార్జి విజయానంద రెడ్డి



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** శ్రీ రంగరాజపురం మండలం 49 కొత్తపల్లి మిట్ట గ్రామంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు దాసరి సంపంగి అనారోగ్యంతో గురువారం సాయంత్రం మృతి చెందడం జరిగింది. సమాచారం అందుకున్న మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి, చిత్తూరు వైఎస్ఆర్సిపి ఇన్చార్జి విజయానంద రెడ్డి కీర్తిశేషులు సంపంగి మృతదేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి మాట్లాడుతూ..... ప్రతి కార్యకర్త నాయకులకు వైఎస్ఆర్సిపి పార్టీ అండగా ఉంటుందని బాధిత కుటుంబానికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షులు గురువారెడ్డి, ఎంపీపీ సరిత జనార్ధన్, యువ నాయకుడు శ్యామ్, స్కైలా, స్థానిక సర్పంచ్ డిల్లయ్య, ఎంపీటీసీ సభ్యులు కోటిరెడ్డి బాబు, రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి చందు రాజు, మాజీ మార్కెట్ కమిటీ సభ్యులు గోవింద్ రెడ్డి, కో ఆప్షన్ నెంబర్ యేసయ్య, జిల్లా క్రియాశీలక కార్యదర్శి కుప్పయ్య, రిటైర్డ్ టీచర్ దొరస్వామి, ప్రసాద్ రెడ్డి, హరి రెడ్డి, యుగంధర్,మణి, ముత్యాలు, బాబు, మహేష్ తదితరులు ఉన్నారు

## తుడా అభివృద్ధి వైపు అడుగులు పడ్డాయి

- డాలర్స్ అధినేత దివాకర్ రెడ్డికి తుడా చైర్మన్ పదవి ఇవ్వడం సరైన నిర్ణయం
- టిటిడి పాలక మండల సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి.



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి నిరంతర కృషిచేసిన డాలర్స్ అధినేత డాక్టర్ సి దివాకర్ రెడ్డికి తుడా చైర్మన్ పదవిని పార్టీ అధిష్టానం ఇవ్వడం సరైన నిర్ణయం అని టిటిడి పాలక మండలి సభ్యులు, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి భాను ప్రకాష్ రెడ్డి కొనియాడారు. తుడా చైర్మన్ గా ఎన్నికైన అనంతరం దివాకర్ రెడ్డి శుక్రవారం భాను ప్రకాష్ గారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈనెల 21వ తేదీ తుడా చైర్మన్ గా ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి రావాల్సిందిగా భాను ప్రకాష్ రెడ్డి గారిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా భాను ప్రకాష్ రెడ్డి గారు మాట్లాడుతూ... గతంలో తుడా చైర్మన్ గా పనిచేసిన వారి కన్నా, వినూత్నంగా ఆలోచించి తుడాను అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని సూచించారు. నిర్మాణ రంగంలోని బిల్డర్స్ కు అనుమతులు సులభతరం చేయాలన్నారు. తిరుపతి తుడా పరిధిలోని 8 నియోజకవర్గాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పృధ్వి రెడ్డి, గవ్వల అశోక్, జీవన్ రాయల్, ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ఏక్తా యాత్ర పోస్టర్ ఆవిష్కరణ




**నేటి సాక్షి,గన్నేరువరం,(బుర్ర అంజయ్య గౌడ్):** హనుమాన్ జయంతిని పురస్కరించుకొని మే 22 వ. తేదీన కరీంనగర్ పట్టణంలోని వైశ్య భవనంలో నిర్వహించనున్న హిందూ ఏక్తా యాత్ర సందర్భంగా గన్నేరువరం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల నుండి హిందూ బంధువులు అధిక సంఖ్యలో తరలి రావాలని బీజేపీ మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం కాసింపేటలోని మానసాదేవి ఆలయంలో హనుమాన్ శోభాయాత్ర పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండలంలోని 16 గ్రామాల హిందూ బంధువులందరూ శోభాయాత్రలో పాల్గొనాలని, మే 22న కరీంనగర్ వైశ్య భవనం వద్ద నిర్వహించే యాత్రకు తరలిరావాలని పిలుపునిచ్చారు రాష్ట్ర నాయకుడు సొల్లు అజయ్ వర్మ హాజరై, హిందూ ఏక్తా యాత్రను విజయవంతం చేయాలని హిందూ బంధువులను కోరారు. ఈ కార్యక్రమంలో మనసా దేవి ఆలయ చైర్మన్ ఏలేటి చంద్రా రెడ్డి, విలాసాగరం రాంచంద్రం,గుంటుక శంకర్,ఆటికం రామచంద్రం, బద్దం వెంకట రమణా రెడ్డి, బండి తిరుపతి, కాంతాల రాజీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గొలుసుకట్టు వ్యాపారాల జోలికి వెళ్ళవద్దు

- పేట జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్
- మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీములతో ప్రజలు అప్రమత్తంగా వుండాలి

**నేటి సాక్షి, నారాయణపేట, మే 16 :** ప్రజల సొమ్ము దోచుకోనేందుకు సైబర్ నేరగాళ్ళు రోజు,రోజుకి కొత్త కొత్త పోకడలతో ప్రజల బలహీనతలను పెట్టుబడిగాచేసుకోనేందుకు సైబర్ నేరగాళ్లు కొత్త పంథాలను ప్రయోగిస్తున్నారు. మోసపూరిత వాగ్దానాలు, ప్రకటనలతో మోసాలకు పాల్పడుతున్న మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీముల పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలని జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ గారు ప్రజలకు ఒక ప్రకటనలో తెలిపారు. గొలుసుకట్టు వ్యాపారాలు చేస్తూ ప్రజలను మోసం చేసే మల్టిలెవెల్ వ్యాపారాలు పెరుగుతున్నాయి అని నిత్యవసర సరుకులు, గృహోపకరణాలు, వ్యవసాయ అనుబంధ ఉత్పత్తులు, క్రిప్టో కరెన్సీ మొదలగు వాటి పేర్లు చెప్పి ప్రజలను ఆర్థిక మోసాలకు గురిచేసే మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయి. మీ క్రింద ఎక్కువ మంది ఎజెంట్లను చేర్పించి తక్కువ కాలంలో ఎక్కువ లాభాలు పొందండి అనే వాటిని నమ్మవద్దు అని ఎస్పీ అన్నారు. ఇలాంటి మల్టీలెవల్ వ్యాపారం చేస్తూ ప్రజల నుండి డబ్బులు సేకరించి ఆర్థికంగా మోసం చేస్తూ చైన్ సిస్టం మార్కెటింగ్ వ్యాపారాల ద్వారా ఆర్థికపరమైన మోసాలు జరుగుతున్నాయని ప్రజలు గుర్తించాలని కోరారు. ఎక్కువమంది ఏజెంట్లను చేర్పిస్తే రివార్డులు, పాయింట్లు లభిస్తాయని కేటుగాళ్లు ఆశ చూపుతారు. ఇలాంటి వారి మాయమాటలు నమ్మి అత్యాశకు పోతే భారీగా ఆర్థిక నష్టం జరుగుతుంది అన్నారు. సైబర్ మోసగాళ్ళు కొత్త పద్ధతుల్లో మోసాలకు పాల్పడుతున్నారు. సైబర్ మోసాల పట్ల ప్రజల్లో అవగాహన పెరగడంతో సైబర్ మోసగాళ్లు మల్టీలెవెల్ మార్కెటింగ్ పై దృష్టి సారించి గొలుసుకట్టు వ్యాపారాల పేరుతో వాట్సప్, టెలిగ్రామ్, ఫేస్బుక్ లాంటి సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రకటనలు చేసి అమాయకులను ఆకర్షించి మోసగించి ఆర్థిక నష్టాన్ని కలగజేస్తారు. మల్టీ లెవెల్ మార్కెటింగ్ ను చాలామంది విదేశాల్లో ఉండి ఒక రాకెట్ లా నడుపుతారు భారీ లాభాలు తోపాటు లగ్జరీ కార్లు, ఫారిన్ టూర్ల పేరిట తమ ముఠాలతో అమాయకులకు వలపన్నుతారని ఎలాంటి మాయ మాటలు నమ్మరాదు అని ఎస్పీ తెలిపారు. అతి తక్కువ కాలంలో అధిక లాభాలు వస్తాయని ఎవరైనా చెప్తే అది మోసమని గ్రహించాలి, లేదంటే ప్రజల్ని మాయలోకి దింపి డబ్బులు కొల్లగొడతారు, అత్యాశకు పోతే మోసపోవడం ఖాయం. గొలుసుకట్టు మార్కెటింగ్ లో ముందుగా చేరిన వారికి లాభాలు వస్తాయి ఆ తర్వాత చేరిన వారంతా తీవ్రంగా నష్టపోవాల్సిందే. ఇలాంటి




నెట్వర్క్ లో ఎవరు చేరొద్దు ఆయా సంస్థల నిర్వాహకులు, కంపెనీలు పెట్టే సభలు, సమావేశాలకు ఎవరు వెళ్ళవద్దు. సోషల్ మీడియాలో వచ్చే అబద్ధపు ప్రకటన పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలి, అనుమానాస్పద ప్రకటనలు, వెబ్ లింకులు, ఏపీకె ఫైల్స్ లాంటివి డౌన్లోడ్ చేయవద్దు. మోసపూరిత ప్రకటనలపై, ఆర్థిక మోసాలపై వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కు ఫిర్యాదు చేయండి అని ఎస్పీ తెలిపారు.

## రాజ్ కుమార్ రెడ్డిని కలిసిన ఎల్లారెడ్డిపల్లి గ్రామస్తులు



**నేటి సాక్షి, నారాయణపేట, మే 16 :** నారాయణపేట నియోజకవర్గం కోయిలకొండ మండలం ఎల్లారెడ్డిపల్లి గ్రామంలోని శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి దేవాలయంలో దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలకు భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డిని శుక్రవారం ఉదయం గ్రామస్థులు హైదరాబాదులోని ఫౌండేషన్ కార్యాలయంలో కలిసి ఆహ్వానించారు. జూన్ 1, 2, 3వ తేదీల్లో జరిగే శ్రీశ్రీశ్రీ పోచమ్మ దేవాలయంలో దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవానికి దేవతామూర్తుల విగ్రహాలను ఇప్పించాలని వారు కోరగా, అందుకు రాజ్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. దీంతో గ్రామస్థులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. రాజ్ కుమార్ రెడ్డిని కలిసిన వారిలో డాక్టర్ హన్నిరెడ్డి, లక్ష్మణ్ రెడ్డి, లక్ష్మణ్ గౌడ్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## మరికల్ లో ఆశా కార్యకర్తల ర్యాలీ




**నేటి సాక్షి, నారాయణపేట మే 16 :** మరికల్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారి ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ డెంగ్యూ డే సందర్భంగా మరికల్ పట్టణంలోని పలు వార్డులలో ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రాఘవేందర్ రెడ్డి, వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులు ఇవ్వాలని లక్ష్మి వాడ ప్రజల వినతి



**నేటి సాక్షి, నారాయణపేట, 16 :** నారాయణపేట జిల్లాలోని మండల కేంద్రమైన ధన్వాడ లక్ష్మి వాడలో అండర్ గ్రౌండ్ పైప్ లైన్ నిర్మాణ పనులు పూర్తి చేసిన అంజన్నకు పెండింగ్ బిల్లులు ఇవ్వాలని శుక్రవారం లక్ష్మి వాడ ప్రజలు గ్రామ కార్యదర్శి శ్రీనివాసరావుకు వినతి పత్రం అందించారు. లక్ష్మీవాడలోని పలు ఏరియాలో అండర్ గ్రౌండ్ పైప్ లైన్ నిర్మాణ పనులు చేపట్టి ఏండ్లు గడుస్తున్న బిల్లులు రావడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు కేంచే భాస్కర్, ఇర్ఫాన్,అహమ్మద్. కేంచే శ్రీనాథ్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## నల్ల పోచమ్మ తల్లి నాటక ప్రదర్శన



**నేటి సాక్షి,గన్నేరువరం,(బుర్ర అంజయ్య గౌడ్):** గన్నేరువరం మండలంలోని గునుకుల కొండాపూర్ గ్రామంలో నేడు17 న. శనివారం రేపు 18 న. ఆదివారం రోజున నల్ల పోచమ్మ తల్లి నాటక ప్రదర్శన కార్యక్రమం ఉంటుందని నల్ల పోచమ్మ కమిటీ అధ్యక్షులు జాగిరి శ్రీనివాస్ గౌడ్ ఆహ్వాన కమిటీ చైర్మన్ లింగంపల్లి తిరుపతి ప్రధాన కార్యదర్శి న్యాలపట్ల శంకర్ గౌడ్ లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 41 రోజు దీక్షతో నాటక ప్రదర్శన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించామని అన్నారు. నల్ల పోచమ్మ తల్లి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని నల్ల పోచమ్మ నాటక ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని అన్నారు. సోమవారం 19 న రోజున నల్ల పోచమ్మ తల్లికి ఒడి బియ్యం కార్యక్రమం ఉంటుందని అన్నారు. కనుమరుగవుతున్న కలలను తిరిగి పునరుద్ధరించడం కోసం ఇలాంటి దైనందిన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య సలహాదారులు కొరివి కొమురయ్య లింగంపల్లి అనిల్ నల్లపోచమ్మ భక్తులు గొల్లపల్లి బాలయ్యతాళ్లపల్లి రమేష్ వీరేశం సృజన్ తదితరులు పాల్గొన్నారు

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..
శనివారం
17 మే 2025


# పేదోడికి అండగా సీఎం రిలీఫ్ ఫండ్-మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్

## 40మందికి చెక్కులను అందజేసిన కిచ్చెన్న



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీ లోకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రికార్డు స్థాయిలో సీఎం రిలీఫ్ ఫండ్స్ ఇచ్చామని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.అనారోగ్యంతో ఆస్పత్రి పాలైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అండగా నిలుస్తుందని కొనియాడారు.తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో 40మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను కేఎల్ఆర్ అందజేశారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... పేదలకు ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందించటం జరుగుతుందన్నారు. ఆరోగ్యశ్రీ లేనివారికి చికిత్స అనంతరము సీఎం రిలీఫ్ ద్వారా కొంత ఆర్థిక ఉపశమనం కల్పిస్తున్నామని లక్ష్మారెడ్డి అన్నారు.తుక్కుగూడ కార్యాలయంలో ప్రత్యేక డెస్క్ పెట్టి సీఎంఆర్ఎఫ్ లను పార్టీలకు అతీతంగా మానవతా ధృక్పథంతో అందరికీ అందేలా చేస్తున్నామని కిచ్చెన్న అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, రోగులు, బంధువులు పాల్గొన్నారు. ఉచితంగా సేవలు అందిస్తున్నారని కాంగ్రెస్ నేతకు కృతజ్ఞతలు తెలిపారు.


# చౌకబారు విమర్శలు చేస్తే తగిన గుణపాఠం చెప్తాం

## మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్):** అభివృద్ధి ప్రదాత సబితా ఇంద్రారెడ్డి మంచి చేస్తారనే ఉద్దేశంతో ప్రజలు దీవించి ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపంచారు...మిమ్మల్ని 3 వ స్దానంలో ఉంచారు.అవగాహన లేకుండా మాట్లాడిన దేప.భాస్కర్ రెడ్డి వ్యాఖ్యలు ఖండించిన మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు లక్ష్మీ నరసింహ రెడ్డి మహేశ్వరం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల.అరవింద్ శర్మ మాట్లాడుతూ :- నిన్న జల్పల్లి మున్సిపాలిటీ ప్రెస్ మీట్ లో అవగాహన లోపంతో మాట్లాడి అభాసు పాలైన దేప భాస్కర్ రెడ్డి మీ స్థాయి మించి మాట్లాడడం సరికాదని కాంగ్రెస్ పార్టీ నాయకులందర్నీ కూడా ప్రశ్నిస్తా ఉన్నాం.. జల్పల్లి మున్సిపాలిటీతోపాటు మహేశ్వరం నియోజకవర్గంలో 2 వేల 600 కోట్ల నిధులతో మహేశ్వరము నియోజకవర్గము రూపురేఖలు మార్చిన ఘనత సబితా ఇంద్రారెడ్డి కే దక్కుతుంది.. గతంలో చేసిన అభివృద్ధి కరపత్రాలు ద్వారా తెలియజేశాము మీ దగ్గర లేకపోతే మరలా పంపిస్తాను కరపత్రము.. చూసి తెలుసుకొని మాట్లాడు.. కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల గురించి ప్రత్యేకంగా మాట్లాడావు, ఆ పథకం తీసుకొచ్చింది బిఆర్ఎస్ పార్టీ, 380 చెక్కులకే పెద్ద గొప్పగా మాట్లాడావు, అదే వేదికలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 1600 చెక్కులు ఒకేరోజు పంచడం జరిగింది కావాలంటే బాలాపూర్ ఎమ్మార్వో కార్యాలయం నుంచి ఆర్టిఐ యాక్ట్ ద్వారా తెలుసుకో.పదేపదే రాజీనామా చేయి రాజీనామా చెయ్ అని సబితా ఇంద్రారెడ్డి ని అడగటం హాస్యాస్పదంగా ఉన్నదని...ఇదే విషయం మీరు రేవంత్ రెడ్డికి చెప్పు ఆయనను రాజీనామా చేయించ గలరా అని...ఘాటుగా వ్యాఖ్యానించారు... మరియు ఎన్నో పర్యాయాలు ఎమ్మెల్యే ఎన్నో పర్యాయాలు మంత్రిగా చేశారు ఏం అభివృద్ధి చేశారు అని అడిగాడు,.. బరాబర్ సబితమ్మ ఎన్నో పర్యాయాలు ఎమ్మెల్యే ఎన్నో పర్యాయాలు మినిస్టర్,.. నువ్వేంది నువ్వు ఏ అర్హత ఉండి మాట్లాడుతున్నావ్ అది చెప్పు ముందు..జల్పల్లో ఎంటర్ అయ్యేటప్పుడు కమాన్ నుంచి మొదలుకొని నువ్వు ప్రెస్ మీట్ పెట్టిన ఆఫీసు వరకు నీ కారు బ్రేక్ లేకుండా గేరు మార్చకుండా వచ్చిందంటే అది సబితమ్మ చేసిన అభివృద్ధి కదా... రాత్రిపూట మిరమీట్లు కొలిపే కాంతులతో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసిన ఘనత సబితమ్మది కదా. నీ స్థాయి మాకు తెలుసు నువ్వు స్థాయి మరిచి సబితా ఇంద్రారెడ్డి మీద అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు తగిన గుణపాఠం చెప్తాం బిడ్డా. పాలన చేతగాని మీరు 6 గ్యారంటీలు 420 అలివి గాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారు తప్ప,గత ప్రభుత్వం మీద సబితా ఇంద్రారెడ్డి మీద ఆరోపణలు చేయడం మీ మూర[illegible]త్వానికి నిదర్శనము. ఖబడ్దార్ దేపా భాస్కర్ రెడ్డి మరొకసారి చౌకబారు విమర్శలు చేస్తే తగిన గుణపాఠం చెప్తాం.. అని హెచ్చరించారు.కార్యక్రమంలో మహేశ్వరం మండల పిఎసిఎస్ చైర్మన్, రంగారెడ్డి జిల్లా డీసీఎంఎస్ డైరెక్టర్ మంచే పాండు యాదవ్, మహేశ్వరం మండల పిఎసిఎస్ వైస్ చైర్మన్ దేవరంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ కర్రోళ్ల చంద్రయ్య ముదిరాజ్, మాజీ సర్పంచ్ స్వర్ణగంటి ఆనందం,నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మునగపాటి నవీన్, మహేశ్వరం మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఆదిల్ అలీ, మహేశ్వరం మండల పిఎసిఎస్ డైరెక్టర్ కాడమోని ప్రభాకర్, బిఆర్ఎస్ పార్టీ మహేశ్వరం గ్రామ శాఖ అధ్యక్షులు దుద్దు కృష్ణ యాదవ్, కటికల మహేందర్, మిద్దింటి సిద్ధులు, గాజుల శ్రీశైలం, ఉద్యమ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అమృత్ జల్ పథకం పనుల నిర్లక్ష్యంపై బిజెపి శ్రేణులు ఆందోళన




**నేటిసాక్షి, రాయికల్ :** రాయికల్ పట్టణ ప్రజలకు మంచినీటిని అందించే కేంద్ర ప్రభుత్వ పథకం అమృత్ జల్ పనులు ఎడాదిన్నర గడిచిన పనులు ప్రారంభించకపోవడంపై బిజెపి శ్రేణులు శుక్రవారం ఆందోళనకు దిగారు. భారతీయ జనతా పార్టీ రాయికల్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. పట్టణ అధ్యక్షుడు కుర్మ మల్లారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమృత్ జల్ 2.0 పథకాలు శ్రీకారం చుట్టిందని ఈ పథకం కింద రాయికల్ పట్టణానికి రూ. 15 కోట్లు 20 లక్షల నిధులు మంజూరు చేసిందని వివరించారు. 12 వార్డులు 5400 నివాసాలకు 20వేల మంది ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించవలసిన అధికారులు ఈ పథకం పనులు ప్రారంభించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని అసంతృప్తి వ్యక్తం చేసారు. ఇప్పటికి భూసేకరణ జరుపలేదని, నిధులు మంజూరై ఏడాదిన్నర గడిచిపోయిందని తెలిపారు. తక్షణం భూసేకరణ జరిపి పనులు ప్రారంభించాలని డిమాండ్ చేసారు. ఆనంతరం రాయికల్ మున్సిపల్ కమిషనర్ మనోహర్కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కుర్మామల్లారెడ్డి, బన్న సంజీవ్, కూనారపు భూమేష్, దాసరి రవి, తోపారం ఆశన్న , కడార్ల శ్రీనివాస్, అందే శంకర్, సుమన్, రాజేష్ , భీమలింగం, కొత్తపెల్లి అరవిందు, చింత రాజేష్, నరసయ్య , అజయ్, శీను , మగ్గిడి మురళి, తోకల శంకర్, బైరిసంతోష్, సింగని సతీష్, ఎల్లా గౌడ్, మారంపల్లి శేఖర్, చందు, సందెల అభి, వెంకటాద్రి , రాస మల్ల రాజయ్య , గట్టువిజయ్ , ఎర్ర సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# ఐఎంఏ పట్టణ అధ్యక్షులు డాక్టర్ గంగాసాగర్ కు సన్మానం



**నేటి సాక్షి, మెట్ పల్లి :** రాష్ట్ర ఐఎంఏ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షులు డాక్టర్ గంగాసాగర్ దంపతులకు శుక్రవారం సన్మానం జరిగింది. ఐఎంఏ ఐఎంఏ జాతీయ వైద్య విధాన రాజ్యాంగ సవరణ మరియు ఆమోదానికి సంబంధించిన కమిటీ మెంబర్ గా ఐఎంఏ పట్టణ అధ్యక్షులు డాక్టర్ గంగాసాగర్ ను ఐఎంఏ జాతీయ అధ్యక్షులు డాక్టర్ దిలీప్ భానుశాలి గారు నియమించారు.ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు డాక్టర్ దిలీప్ భానుశాలి కి మెట్ పల్లి ఐఎంఏ అసోసియేషన్ తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఐఎంఏ జాతీయ రాజ్యాంగ సవరణ మరియు ఆమోదానికి సంబంధించిన కమిటీ మెంబర్గా నూతనంగా నియమకైనా ఐఎంఏ మెట్పల్లి అధ్యక్షులు డాక్టర్ గంగాసాగర్ దంపతులను ఘనంగా శాలువతో సన్మానం చేసి అభినందించారు.అనంతరం పలువులు మాట్లాడుతూ ఐఎంఏ స్టేట్ కమిటీ మెంబర్గా స్టేట్ వైస్ ప్రెసిడెంట్ గా పలుమార్లు మెట్ పల్లి పట్టణ అధ్యక్షులుగా డాక్టర్ గంగాసాగర్ ఎన్నో పదవులు పొందారని తెలిపారు. పట్టణంలో పిల్లల డాక్టర్ గా పేరు సంపాదించుకొని బిజీ షెడ్యూల్లో కూడా ఐఎంఏ అసోసియేషన్ డాక్టర్ల తరపున సమస్యలు పరిష్కారం కోసం ఆయన ఎంతో కృషి చేశారని అన్నారు. ఆయన చేసే సామాజిక సేవకు జాతీయ స్థాయిలో రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు లభించిందని, అందుకే జాతీయ స్థాయి ఆరుగురు సభ్యులలో మెట్ పల్లి కి ఈ గౌరవం డాక్టర్ గంగాసాగర్ ద్వారా దక్కిందని పలువురు డాక్టర్లు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ పి రవి, జాయింట్ సెక్రెటరీ డాక్టర్ రమేష్ రెడ్డి, డాక్టర్ ఆనంద్ బాబు,డాక్టర్ జాకబ్ కిరణ్, డాక్టర్ రాజేశ్వర్,డాక్టర్ సాయి కృష్ణ,డాక్టర్ సాగర్ పటేల్, మహిళా డాక్టర్లు పలువురు పాల్గొన్నారు.

# పలు వివాహ నూతన గృహ ప్రవేశ కార్యక్రమాలకు హాజరైన సబితా ఇంద్రారెడ్డి



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లాలో పలు వివాహ శుభకార్యములకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గము శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి . మహేశ్వరం నియోజకవర్గం బీసీ సెల్ ఉపాధ్యక్షులు బంటు రమేష్ ముదిరాజ్ నూతనగృహప్రవేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి సత్యనారాయణ స్వామి వారి పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి రమేష్ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.. బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు

# రాయికల్లో ఎలక్ట్రిక్ బైక్ దగ్ధం



**నేటిసాక్షి, రాయికల్ :** రాయికల్ పట్టణానికి చెందిన నీలి పెద్ద రాము ఎలక్ట్రిక్ బైక్ శుక్రవారం దగ్ధమైంది. తన వ్యవసాయ భూమి వద్దకు వెళ్లిన రాము అట్టి బైక్ను పార్క్ చేసి వ్యవసాయ పనులు చేసుకుంటుండగా ఆకస్మాత్తుగా బైక్లో మంటలు లేచి పూర్తిగా కాలిపోయింది. మంటలు లేచిన సమయంలో రాము పరుగెత్తుకుంటూ వెళ్లి బ్యాటరీ స్విచ్ ఆఫ్ చేసిన ఫలితం లేకపోయిందని బాధిత రైతు వాపోయాడు.

# హనుమాన్ దీక్ష వారికి అన్నప్రసాదం



**నేటిసాక్షి,గన్నేరువరం,( బుర్ర అంజయ్య గౌడ్) :** మండలంలోని మైలారం గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మాజీ సంయుక్త కార్యదర్శి అల్లూరి శ్రీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో మండలం లోని అన్ని గ్రామాల హనుమాన్ దీక్ష స్వాములకు బిక్ష ఏర్పాటు చేశారు. అనంతరం హనుమాన్ స్వాములు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి కుటుంబానికి ఆశీర్వచనం అందించారు..

# సరస్వతి నది పుష్కరాల సందర్భంగా బందోబస్తు



**నేటి సాక్షి,కోటపల్లి :** కోటపల్లి మండలం పారుపల్లి చింత వద్ద 63 వ జాతీయ రహదారిపై సరస్వతీ నది పుష్కరాల సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లను మంచిర్యాల డిసిపి భాస్కర్ శుక్రవారం పరిశీలించారు.అనంతరం వారు మాట్లాడుతూ 63వ జాతీయ రహదారి గుండా ప్రయాణించే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భద్రత చర్యలు పూర్తి చేసినట్లు తెలిపారు.ప్రధాన కూడళ్ళలో,రిజర్వ్ ఫారెస్ట్ సమీపంలో బ్లూ కోర్ట్,పోలీస్ పెట్రో కార్ సిబ్బంది మూడు షిఫ్టులలో 24 గంటలు విధులు నిర్వహిస్తారని తెలిపారు.భక్తులు వారు వెళ్లే వాహనాలను రోడ్లపై నిలుపరాదని అలా చేయడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని కాబట్టి తగు జాగ్రత్తలు వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ వెంకటేశ్వర్లు,చెన్నూరు పట్టణ సీఐ దేవేందర్ రావ్,రూరల్ సీఐ సుధాకర్,కోటపల్లి ఎస్సై రాజేందర్,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు..

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...

9 శనివారం 17 మే 2025


# తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలి

## తిప్పారపు శ్రీనివాస్ సిపిఎం మండల కార్యదర్శి




**నేటి సాక్షి, బెజ్జంకి:** బెజ్జంకి తహసిల్దార్ కార్యాలయం ముందు న్యాయం కోరుతూ ఆందోళన చేస్తున్న దళిత కుటుంబానికి సిపిఎం పార్టీ సంఘీభావం తెలిపింది. వడ్లూర్ బేగంపేట గ్రామానికి చెందిన కాంపెల్లి మల్లేశం కు చెందిన భూమి (సర్వే నం. 874లో 35 గుంటలు) తప్పుగా ధరణి పోర్టల్‌లో బాపు రెడ్డి పేరిట నమోదైంది. ఈ తప్పుడు రికార్డును సరిదిద్దాలంటూ జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులు చేసినా, తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి ఎటువంటి చర్యలు తీసుకోలేదని మండల సిపిఎం కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్ విమర్శించారు. ఈ సందర్భంగా తిప్పారపు శ్రీనివాస్ మాట్లాడుతూ హైకోర్టు ఆదేశాలను, రాష్ట్ర SC/ST కమిషన్ నోటీసులను పట్టించుకోకుండా తహసిల్దార్ తన బదిలీ రోజు అక్రమంగా భూమిని మరొకరికి పట్టా చేసినట్లు ఆరోపించారు. దీనితో ఈ కుటుంబం తీవ్ర అన్యాయనికి గురైంది. ఈ దళిత కుటుంబానికి అన్యాయం చేసిన తహసిల్దార్ ఉత్కూర్ శ్రీనివాస్ రెడ్డి పై వెంటనే చర్యలు తీసుకుని ఉద్యోగం నుండి తొలగించాలని, అలాగే SC/ST అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. భూభారతి చట్టం అమలులోకి వచ్చిన తరువాత మల్లేశం కుటుంబానికి న్యాయం చేయాలని, ఈ విషయంలో మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రత్యేకంగా చొరవ చూపాలని సిపిఎం పార్టీ తరపున విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంపెల్లి మల్లేశం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజల భాగస్వామ్యంతోనే డెంగ్యూ నిర్మూలన సాధ్యం

## డా"వినయ్ కుమార్.



**నేటిసాక్షి , మునగాల (పాముల రాఘవేందర్) :** ప్రజల భాగస్వామ్యంతో సంపూర్ణ పారిశుధ్య చర్యలు పాటిస్తూ ప్రతి శుక్రవారం ఆరోగ్య సిబ్బంది నిర్వహించే డ్రైడేకు సహకరించడం ద్వారా డెంగ్యూ మహమ్మారి నిర్మూలించవచ్చునని మునగాల మండలంలోని రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వినయ్ కుమార్, ఆధ్వర్యంలో రేపాల గ్రామంలోని పీహెచ్‌సీ కార్యాలయాం ఆవరణతో పాటు గ్రామ సచివాలయం లో శుక్రవారం జాతీయ డెంగ్యూ వ్యాధి నివారణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా డెంగ్యూ వ్యాధి నిర్మూలనకు, వైరస్ వ్యాప్తి నిర్మూలనకు తీసుకోవలసిన చర్యలను వైద్య అధికారి వివరించారు. దోమల కాటు వల్ల వచ్చే వ్యాధుల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనంతరం డెంగ్యూ మహమ్మారిని తరిమికొట్టాలని, దోమలపై దండయాత్ర చేద్దాం అంటూ ర్యాలీ చేస్తూ వైద్యారోగ్య సిబ్బంది నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఏఎన్ఎంలు, ఆశాలు, గ్రామ ప్రజలు, పారిశుద్ధ సిబ్బంది పాల్గొన్నారు.

# స్వర్ణ ఆంధ్ర,స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు పక్కాగా నిర్వహణ

## వేసవి ఎండల రీత్యా జిల్లాలో అన్ని ప్రాంతాలలో చలివేంద్రాలు, చలువ పందిళ్ళు , షేడ్ నెట్ ఏర్పాటు ఉండాలి : జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** జిల్లాలో స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు పటిష్టంగా అమలు చేయాలని, వేసవి ఎండల రీత్యా జిల్లాలో అన్ని ప్రాంతాలలో చలివేంద్రాలు, చలువ పందిళ్ళు , షేడ్ నెట్ ఏర్పాటు ఉండాలని జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్ ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమాల అమలు, వేసవి ఎండల దృష్ట్యా సంబంధిత శాఖలు తీసుకోవాల్సిన అంశాలపై తిరుపతి నగరపాలక కమీషనర్ ఎన్. మౌర్య , డి.పి.ఓ. సుశీల దేవి, ఎంపిడిఒలు , తహాశీల్దార్లు, ఇతర సంబంధిత శాఖల అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు పటిష్టంగా అమలు చేయాలని, వేసవి ఎండల రీత్యా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, జిల్లాలో వాతావరణం కొంత చల్లా బడినప్పటికి కూడా వడదెబ్బ తగలకుండా ప్రజలకు జాగ్రత్తలు తీసుకునేందుకు అవగాహన కల్పించాలని, అన్ని ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు మరియు వాటిని నిర్వహణ చూసుకోవాలని అన్నారు. ఎక్కువ పాదచారులు నడిచే ప్రదేశంలో వైట్ కూల్ పెయింట్, అలాగే ప్రభుత్వ భవనాలపై రూఫ్ టాప్ గార్డెనింగ్, కూల్ పెయింటింగ్ కు వేసేందుకు చర్యలు తీసుకోవాలని, నగరంలోని ట్రాఫిక్ జంక్షన్ వద్ద షేడ్ నెట్స్ ఏర్పాటు , ప్రజలు ఎక్కువ తిరిగే ప్రదేశాలలో ఎండల తీవ్రత రీత్యా చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలని అన్నారు . చిన్నపిల్లలకు మరియు వయసు పైబడిన వారికి వడదెబ్బ తగలకుండా అవగాహన కల్పించడంలో భాగంగా క్యాంపెయిన్స్ , హెల్త్ క్యాంపులు నిర్వహించాలని అన్నారు. ప్రతి మూడో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరుగుతుందని ఈ కార్యక్రమాలకు గౌరవ ముఖ్యమంత్రి గారు ఏదో ఒక జిల్లాలో హాజరవుతున్నారని అన్నారు. ప్రతి మాసం ఒక థీమ్ బేస్డ్ గా కార్యక్రమం జరుగుతోందని ప్రతి జిల్లాకు ఒక ర్యాంకు కేటాయించడం జరుగుతుందని అన్నారు. ఈనెల బీట్ ద హీట్ క్యాంపెయిన్ ఉందని, గత 20 రోజుల వాతావరణంతో పోల్చుకుంటే ప్రస్తుతం వాతావరణం చల్లబడిందని జిల్లాలోని పశ్చిమ ప్రాంతాల్లో రుతుపవనాల ఆగమనం ఆలస్యం అవుతుందని జూలై 15 వరకు ఎండ తీవ్రత ఉంటుందని కావున గ్రామ, పంచాయితీ, మండల అధికారులు ఈ కార్యక్రమం పై శ్రద్ధ చూపాలని అన్నారు. జిల్లాలో పెన్షన్ పంపిణీ లో జిల్లా మొదటి మూడు స్థానాలలో ప్రతినెలా నిలుస్తోందని, అలాగే ఈ స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో మన జిల్లా ఉన్నత స్థానంలో నిలిపేందుకు సంబంధిత అధికారులు కృషి చేయగలిగితే జిల్లాకు మంచి ర్యాంకు సాధిస్తుందని ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆర్ డబ్ల్యూస్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పంచాయతీరాజ్ శాఖలు ఈ కార్యక్రమ అమలులో మరింత మెరుగ్గా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర కార్యక్రమాల నిర్వహణకు మున్సిపాలిటీ లలో మున్సిపల్ కమిషనర్లు నోడల్ అధికారులుగా వ్యవహరిస్తారని, మండలాల్లో ఎంపిడిఓ లు మీరు సంబంధిత ఎమ్మెల్యేలను, ప్రజా ప్రతినిధులను తమ నియోజకవర్గ పరిధిలో కార్యక్రమాలకు హాజరు అయ్యేలా సమన్వయం చేసుకోవాలని అన్నారు. బీట్ ద హీట్ క్యాంపెయిన్ తో పాటు స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాలు కూడా బాగా నిర్వహించేలా మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు చర్యలు తీసుకోవాలని అన్నారు. స్కూల్ పిల్లల్ని, ప్రజలను అందరిని ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని అన్నారు. నగరపాలక కమిషనర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న ప్రాంతాలలో చాలావరకు చలువ పందేళ్లు, ఏర్పాటు చలి వేంద్రాలు ఏర్పాటు, షెడ్ నెట్స్, పక్షులకు జంతువులకు పాత్రల్లో త్రాగు నీరు వంటివి ఏర్పాటు చేశామని, ఇంకా మిగిలి ఉన్న ప్రాంతాలలో కూడా వీటి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. రూఫ్ టాప్ గార్డెన్, ప్లాంటేషన్ వంటి వాటికి సంబంధించి సెక్రెటరీ లకు అవగాహన కల్పిస్తామని తెలిపారు. స్కూల్ పిల్లలకు ప్రస్తుతం వేసవి సెలవులు నేపథ్యంలో డ్రాయింగ్, పోస్టర్ మేకింగ్ , ఎస్సే రైటింగ్, వంటి వాటి కార్యక్రమాలు కార్పొరేషన్ పరిధిలో ఆసక్తి ఉన్న పిల్లలకు పెట్టడం జరుగుతుందని తెలిపారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ బ్యాన్, డోర్ టు డోర్ చెత్త సెగ్రిగేశన్ వంటి కార్యక్రమాలపై సెక్రటరీలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. డి.పి ఓ శుశీలా దేవి మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించాలని వివరించారు. తాగునీరు లేక పక్షులు చనిపోవడం చూస్తున్నామని పార్కులు, దేవాలయాలు వంటి ప్రాంతాలలో మట్టి పాత్రలలో నీళ్లు ఉంచగలిగితే పక్షులకు, ఇతర జంతువులకు ఎండల దృష్ట్యా నీరు అందించవచ్చు. అన్ని ప్రాంతాలలో నిర్వహించే స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొనే ప్రతి ఒక్కరిని యాప్ లో నమోదు చేయగలిగితే జిల్లా కు మంచి ర్యాంకు వస్తుందని దీనికి సంబంధిత అధికారులు శ్రద్ధ చూపాలని తెలిపారు. వాటర్ కన్జర్వేషన్, రైన్ వాటర్ హార్వెస్టింగ్ పై కమ్యూనిటీ లెవెల్, హౌస్ హోల్డ్ లెవెల్ లో అవగాహన నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు. జిల్లాలో దాదాపు 1200 పశువుల నీటి తొట్టెలు నిర్మించామని వీటిలో నీరు ఎప్పుడూ ఉండేలా చూసుకోవాలని ప్రతి రెండు వారాలకు ఒకసారి వీటిని శుభ్రపరచి నిర్వహణ చేయాలని ఎంపీడీవోలు , పంచాయతీ సెక్రటరీలు చూడాలని అన్నారు. రేపు ప్రతి పంచాయతీ పరిధిలో స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వీటిలో ప్రజలను భాగస్వామ్యం చేసి సంబంధిత ఫోటోలు యస్ యస్ ఎ యాప్ లో అప్లోడ్ చేయాలని తెలిపారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ లో సంబందిత అధికారులు పాల్గొన్నారు.

# నైపుణ్యాలను గుర్తించేందుకు సమ్మర్ క్యాంపు ఎంతో ఉపయోగకరం

## మండల విద్యాధికారి శ్రీధర్ రెడ్డి



**నేటి సాక్షి,వేమనపల్లి :** విద్యార్థులలో దాగివున్న నైపుణ్యాలను గుర్తించేందుకు సమ్మర్ క్యాంప్ ఎంతో ఉపయోగకరంగా ఉందని మండల విద్యాధికారి బొబ్బల శ్రీధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం వేమనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న యంగ్ ఇండియా సమ్మర్ క్యాంపు ముగింపు కార్యక్రమంలో మాట్లాడారు. విద్యార్థులలో చిత్రలేఖనం, డాన్స్, యోగ, ఆటలు, చతుర్విద ప్రక్రియలు, తెలుగు, ఇంగ్లీష్ చదవటంలో ఈ వేసవి శిక్షణ శిబిరం ఎంతో ఉపయోగపడ్డాయని తెలియజేశారు. శిక్షణలో భాగంగా విద్యార్థులు నేర్చుకున్న అంశాల పట్ల ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు కె.కమలాకర్, జె.అశోక్, వి.వినోద్ కుమార్, లావణ్య లు పాల్గొన్నారు

# శ్రీశ్రీశ్రీ లోకాయపల్లిలక్ష్మమ్మ దేవతకు ఘనంగా పూజలు



**నేటి సాక్షి,నారాయణపేట, మే 16 :** నారాయణపేట జిల్లాలోని ఇక్లాస్ పూర్ లోని శ్రీశ్రీశ్రీ లోకాయపల్లి లక్ష్మమ్మ దేవాలయంలో అమ్మవారిని దర్శించుకున్న భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి



**నేటి సాక్షి, ఎండపల్లి (రియాజ్) :** ఉమ్మడి మండలంలో శుక్రవారం జరిగిన పలు వివాహ వేడుకల్లో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పాల్గొన్నారు. ముందుగా రాజారాంపల్లి ఎస్.ఆర్ గార్డెన్స్ లో గిర్ధావర్ తోడేటి అన్వేష్-ప్రతిభ ల వివాహ వేడుకల్లో పాల్గొని, అనంతరం మొక్కట్రావుపేట గ్రామంలో జరిగిన దివ్య-లిఖిత్ ల వివాహ వేడుకలకు హాజరైనారు. ఈ సందర్బంగా నూతన వధువరులను నిండు మనస్సుతో ఆశీర్వదించి వారి దాంపత్య జీవితం సుఖ సంతోషంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సింహాచలం జగన్, చల్లూరి రాంచంద్రం, ప్రధాన కార్యదర్శి జుపాక కుమార్, ఏఎంసీ మాజీ చైర్మన్ ఏలేటి కృష్ణా రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు గాజుల మల్లేశం, ముగాల సత్యం, మాజీ సర్పంచ్ మారం జలేంధర్ రెడ్డి, గంధం లక్ష్మీనారాయణ, బీఆర్ఎస్ నాయకులు పడిదం వెంకటేష్, చుంచు మల్లేష్, కొప్పుల సురేష్, మేరుగు జానీ, గౌరీ చిరంజీవి, శేఖర్, కొప్పుల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# వెంపేట్ లో డెంగ్యూపై అవగాహన ర్యాలీ




**నేటి సాక్షి, మెట్ పల్లి రూరల్ :** మండలంలోని వెంపేట్ గ్రామంలోని గ్రామ పంచాయతీలో జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా డెంగ్యూ అవగాహన శుక్రవారం సమావేశము ఏర్పాటు చేసి డెంగ్యూ ర్యాలీ నిర్వహించినైనది. మరియ మండల వైద్యాధికారి అంజిత్ రెడ్డి అధ్యక్షతన సబ్ యూనిట్ ఆఫీసర్ మీర్జా విలాయత్ బిగ్. మరియు రమేష్ మాట్లాడుతూ సమాజంలో డెంగ్యూ ను నివారించాలన్నారు. దోమలను నిర్మూలించండి దోమ కాటు నుండి రక్షించండి అని పిలుపునిచ్చారు. ప్రతి మంగళవారము శుక్రవారం డ్రైడేగా పాటించి నిల్వ ఉన్న నీటిని తొలగించి ఆరబెట్టి మళ్లీ నీటిని నింపుకోవాలని తెలిపారు. ఇళ్లలోని కుండీలలో నిల్వ ఉన్న నీళ్లను టైర్లలో కూలర్ లలో ఉన్న నీటి ని తొలగించాలన్నారు. ఇంటి పక్కన నీరు నిలవకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ అంజిత్ రెడ్డి,సబ్ యూనిట్ ఆఫీస్ మీర్జా విలాయత్ బెగ్, డాక్టర్ నాగార్జున మరియు హెచ్ ఈ ఓ రమేష్, సూపర్వైజర్ అచ్యుత్ రావు,సువర్ణ ఏయన్ఎం ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# తుడా చైర్మన్ ని కలిసిన శుభాకాంక్షలు తెలిపిన..



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల ) :** తుడా చైర్మన్ గా నూతన బాధ్యతలు చేపడుతున్న "డాలర్స్ దివాకర్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన వెదురుకుప్పం మండలానికి చెందిన ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం చిత్తూరు యువత అధ్యక్షుడు జితేంద్ర రెడ్డి నాయకులతో కలిసి ఘనంగా సత్కరించారు అనంతరం వెదురుకుప్పం మండలం కూడా తుడాలో ఉన్నందున మండలాన్ని అన్నివిధాలా ఎదుగుదలకు కృషి చేస్తానని నూతన తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి హామీ ఇచ్చారని యువనేత తెలిపారు

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం
17 మే 2025


# తొలి బృందం హజ్ యాత్రికులకు ఘన సన్మానం



**నేటి సాక్షి, నారాయణపేట,మే 16 :** నారాయణపేట మున్సిపాలిటీలోని హజ్ యాత్రికుల తొలి బృందం మొత్తం 11 మంది యాత్రికులతో కూడి, తల్బియా మంత్రోచ్చారణల మధ్య స్థానిక తకీ బాబా దర్గా ప్రాంగణం నుండి హైదరాబాద్‌కు బయలుదేరింది. ఈ తొలి బృందానికి నారాయణపేట జిల్లా అడిషనల్ ఎస్పీ రియాజ్ ఉల్ హక్, నారాయణపేట మాజీ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కుంభం శివకుమార్ రెడ్డి, మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ ఎం.ఏ. రషీద్ జెండా ఊపి ఘనంగా పిలిపించారు. తదుపరి, తకీ బాబా దర్గాలో హజ్ యాత్రికుల గౌరవార్థంగా అభినందన సభ జరిగింది. ఈ సభలో దర్గా సజ్జాదానశీన్ హజ్రత్ సయ్యద్ షా గియాస్ఉద్దీన్ కాద్రీ హజ్ యాత్రికులు మరియు నారాయణపేట హజ్ సొసైటీ సభ్యులను శాలువాలు కప్పి, పూలమాలతో సత్కరించారు. అనంతరం, కాంగ్రెస్ పార్టీ తరపున కుంభం శివకుమార్ రెడ్డి కూడా హజ్ యాత్రికులను అభినందించారు. ఈ సందర్భంగా మౌలానా షఫాత్ అలీ నిజామీ, మౌలానా ఫారూక్ బిన్ మఖాషిన్ నిజామీ హజ్ యాత్ర విశేషాలు, ఆచారాలు గురించి వివరణ ఇచ్చారు. అదనపు ఎస్పీ రియాజ్ ఉల్ హక్ మరియు శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ, హజ్ యాత్రికులు మక్కా మదీనాలలో నారాయణపేట ప్రాంత శాంతి, అభివృద్ధి కోసం ప్రత్యేకంగా ప్రార్థనలు చేయాలని కోరారు. మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ ఎం.ఏ. రషీద్ నారాయణపేట యాత్రికులకు శుభాకాంక్షలు తెలియజేసి, తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, నారాయణపేట అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో డా. మౌలానా సయ్యద్ అహ్మద్ హుసైనీ అశ్రఫీ జలాలి (బారగాహ్ ఖుతాలియా కోలం పల్లి శీన్), హాఫిజ్ సయ్యద్ ముస్తఫా కాద్రీ (తకీ బాబా దర్గా శీన్), మొహసిన్ బాబా నాత్ శరీఫ్ పఠించారు. ఇక కార్యక్రమంలో పాల్గొన్న ఇతర ప్రముఖులలో మహ్మద్ నవాజ్ మూసా, అమీరుద్దీన్ అడ్వొకేట్ (హజ్ సొసైటీ అధ్యక్షుడు), అబ్దుల్ సలీం అడ్వొకేట్, మహ్మద్ రఫీక్ చాంద్, ముజాహిద్ సిద్దీకి, మహ్మద్ ఇజాజ్ హుసేన్, తాజుద్దీన్ టంగ్లీ, మహ్మద్ రియాజ్ రంగ్‌రేజ్, సర్ఫరాజ్ హుసేన్, మహ్మద్ సలీం, జాకిర్ హజారీ, మహ్మద్ ఖురేషీ, మహ్మద్ తక్కీ మెయజ్జిన్, డాక్టర్ యూసఫ్ తాజ్, ఆర్టీవో బోర్డు సభ్యుడు రాజేశ్, సతీష్ గౌడ్ అడ్వొకేట్, సుధాకర్ మరియు ఇతరులు పాల్గొన్నారు.

# ఏపీ క్లీన్ ఎనర్జీ పాలసీ హరితవిప్లవానికి బ్లూ ప్రింట్

- **తండ్రికి తగ్గ తనయుడుగా మంత్రి నారా లోకేష్ అడుగులేస్తున్నారు...**
- **లోకేష్ కు అభినందనలు తెలియజేసిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ల ప్రసాదరావు**

**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** ఆంధ్రప్రదేశ్ క్లీన్ ఎనర్జీ పాలసీ హరిత విప్లవానికి బ్లూ ప్రింట్ అని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ఓ ప్రకటనలో తెలిపారు. భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకొని.., రాయలసీమలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలియజేశారు. రెన్యూ పునరుత్పాదక ఇంధన కాంప్లెక్స్ ఏర్పాటుతో సీమకు మహర్దశ పట్టనుందని పేర్కొన్నారు. అనంతపురం జిల్లా, గుంతకల్లు నియోజకవర్గం, బేతపల్లిలో 22 వేల కోట్లతో ఏర్పాటు చేయనున్న రెన్యూ ఎనర్జీ కాంప్లెక్స్ కు శుక్రవారం రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు శంకుస్థాపన చేసిన నేపథ్యంలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. అంతేకాకుండా లోకేష్ బాబుకు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఏపీలో ఉత్పత్తి అయ్యే ప్రతి మెగావాట్ విద్యుత్ ప్రపంచానికి ఒక సందేశం ఇస్తుందని, భారతదేశాన్ని ముందుండి నడిపించే శక్తిరథానికి ఆంధ్రప్రదేశ్ సారథ్యం వహిస్తుందన్నారు. భారతదేశంలో గ్రీన్ పవర్ హౌస్ గా మారుతున్న ఆంధ్రప్రదేశ్ పై నమ్మకంతో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చిన రెన్యూ చైర్మన్, సిఇఓ సుమంత్ సిన్హాకు కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో. రాష్ట్ర మంత్రి నారా లోకేష్ .., రెన్యూ చైర్మన్ సుమంత్ సిన్హా మధ్య జరిగిన చర్చల ఫలితంగా ఈ ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్కు వచ్చిందన్నారు. ఇందులో నారా లోకేష్ బాబు కృషి ఎనలేదని, తండ్రికి తగ్గ తనయుడుగా మంత్రి నారా లోకేష్ బాబు అడుగులేస్తున్నారని చిత్తూరు ఎంపీ కొనియాడారు. పునరుత్పాదక ఇంధన పెట్టుబడులకు సంబంధించి 2029 నాటికి 72 గిగావాట్ల పునరుత్పాదక శక్తిని సాధించాలనే లక్ష్యంగా లోకేష్ బాబు ముందుకు సాగడం అభినందనీయమన్నారు. ఆంధ్రప్రదేశ్ పై నమ్మకంతో పాటు గ్రీన్ ఎనర్జీ లక్ష్యాల సాధనకు ఏపీ సిద్ధంగా ఉందనడానికి ఇదో నిదర్శనమన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఎత్తున విద్యుత్ ఉత్పత్తి చేయడమే కాకుండా ఉద్యోగ, ఉపాధి అవకాశాలను సృష్టిస్తుందనీ.,. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను శక్తివంతం చేస్తుందని చెప్పారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు.



# హెలిప్యాడ్ కోసం రాత్రికి రాత్రే ధాన్యం తరలింపు

- **మంత్రులు రాకతో ధాన్యం తరలింపు**
- **మొలకెత్తిన ధాన్యం**
- **బిఆర్ యస్ పార్టీ నాయకులు**

**నేటి సాక్షి ప్రతినిధి, రుద్రంగి : ( కోక్కుల వంశీ ) :** శుక్రవారం మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దనసారి సీతక్క, పొన్నం ప్రభాకర్ లు రుద్రంగి పర్యటన వస్తున్న నేపథ్యంలో హెలిప్యాడ్ ల్యాండింగ్ కోసం ఆ గురువారం రాత్రికి రాత్రే ఎనిమిది లారీలతో ధాన్యాన్ని తరలించారని,



మంత్రులు వస్తేనే ధాన్యాన్ని తరలిస్తారా అని బిఆర్ యస్ పార్టీ నాయకులు ప్రశ్నించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులతో కలిసి ధాన్యాన్ని పరిశీలించి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆరెస్ నాయకులు మాట్లాడుతూ. మంత్రుల పర్యటన సందర్భంగా హెలిప్యాడ్ వద్ద ఉన్న ధాన్యం కుప్పలను రాత్రికి రాత్రే ఎనిమిది లారీల్లో ధాన్యం కొనుగోలు చేసి తరలించారని అదే విదంగా రోజు ఎందుకు రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వన్నీ ప్రశ్నించారు. గ్రామంలో ఎక్కడ చూసినా ధాన్యం కుప్పలే కనిపిస్తున్నాయని 50 శాతం కూడా కొనుగోళ్లు జరగలేదని అన్నారు. అకాల వర్షం వల్ల వడ్లు తడిసి మొలకెత్తాయని అన్నారు. ఈ సందర్భంగా మహిళ రైతు మాట్లాడుతూ. మండల కేంద్రంలో మంత్రుల పర్యటన సందర్భముగా హెలిప్యాడ్ వద్ద హడవిడిగా రాత్రికి రాత్రె ఆ ప్రాంతంలోని ధాన్యాన్ని కాళీ చేసారని. మీ అవసరాల కోసం ఏదైన చేస్తరు. మా రైతుల పట్ల ఎందుకింత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసింది వర్షాలతో ధాన్యం తడిసి, మొలకలు వచ్చిన రైతుల భాదలు పట్టించుకోరా అని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి ధాన్యం సేకరణ వేగవంతం చేయాలని కోరుతున్నారు..



# అధికారులతో చంద్రగిరి ఎమ్మెల్యే సమీక్ష సమావేశం

**చంద్రగిరిలో నియోజకవర్గ స్థాయి అధికారులతో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సమీక్ష సమావేశం ముఖ్య అతిథిగా హాజరైన తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్**

**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని మండల స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ తో కలిసి



నియోజకవర్గ కొనసాగుతున్న అభివృద్ధి జరగాల్సిన అభివృద్ధి పై చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సమీక్ష సమావేశం నిర్వహించారు అందులో భాగంగా ముందుగా ప్రారంభ దశలో ఉన్న నూతన ఎంపీడీవో కార్యాలయం, గోవింద ధామం, జరగుతున్న తహసీల్దార్ కార్యాలయం నిర్మాణం పనులను పరిశీలించారు. అనంతరం ఓ ప్రైవేట్ కళ్యాణ మండపంలో అధికారులతో నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. నియోజకవర్గంలోని 6 మండలాల్లో జరుగుతున్న అభివృద్ధిపై అధికారులు నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. చంద్రగిరి నియోజకవర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయాలని కలెక్టర్ ను కోరారు అవసరమైన నిధుల వివరాలను తెలియజేస్తే పరిధిని బట్టి మంజూరు చేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు జరుగుతున్న అభివృద్ధి పనులు నాణ్యతలో రాజీ లేకుండా... వేగంగా పూర్తిచేయాలని అధికారులను ఎమ్మెల్యే కోరారు రాష్టంలోనే నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తున్నట్లు చెప్పారు ఈ సమీక్ష సమావేశంలో ఆర్డీవో గారు, నియోజకవర్గ స్థాయి, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



## ఎండాకాల దప్పికతో తోటలోకి జింక

**జింకను అటవీ అధికారులకు అప్పగించిన గ్రామస్థులు**



**నేటి సాక్షి, బెజ్జంకి:** మండలంలోని గుండారం గ్రామంలో శుక్రవారం గుర్రాల శ్రీధర్ రెడ్డి మామిడి తోటలో ఒక్కసారిగా జింక దర్శనమిచ్చింది. ఎండాకాల భయంకరమైన దప్పికతో అలసిపోయి తోటలో ఒంటరిగా కూలిపోయిన జింకను గమనించిన శ్రీధర్ రెడ్డి వెంటనే ఉప సర్పంచ్ రాము కు సమాచారం అందించగా ఎలికంటి మహేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నరేష్ గౌడ్, తిరుపతి తో కలిసి జాగ్రత్తగా రక్షించారు. తర్వాత ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ శ్రావణ్ రెడ్డి, టీ.ఏ. నరేష్ కు సమాచారం అందించి జింకను అప్పగించారు. ప్రజల స్పందన మరియు జంతుపై చూపిన మనసుకి స్థానికంగా అభినందనలు వెల్లు వెత్తుతున్నాయి.

## మిత్రునికి మేమున్నామంటూ ...



**నేటి సాక్షి,మంచిర్యాల :** మంచిర్యాల జిల్లా గద్దెరాగడిలో కేతనపల్లి సోషల్ మీడియా కోఆర్డినేటర్ సురేందర్ నాన్నగారు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబానికి తోటి మండల కోఆర్డినేటర్లు చెన్నూరు నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్& యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జలంపల్లి సృజన్ ,జైపూర్ మండల్ కాసిపేట సతీష్ కుమార్, మందమర్రి టౌన్ మండల్ మాయ తిరుపతి , మందమర్రి రూరల్ రాంటెంకి శశివర్ధన్, భీమారం మండల్ దాసరి సంపత్, కోటపల్లి మండల్ అనిల్, చెన్నూరు మండల శ్రీశైలం, రవీందర్ నవీన్,గారు పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు

## జాతీయ రహదారి పై కారు బోల్తా

**నేటి సాక్షి, మునగాల (పాముల రాఘవేందర్) :** విజయవాడ హైదరాబాద్ జాతీయ రహదారిపై కారు బోల్తా పడిన ఘటనలో ఒకరు మృతిచెందగా మరో ముగ్గురు గాయపడ్డారు 65వ నెంబర్ జాతీయ రహదారిపై సూర్యాపేట జిల్లా మునగాల మండలం బారాఖాత్ గూడెం గ్రామ సమీపంలో ఈ ప్రమాదం జరిగింది . పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గురువారం తెల్లవారుజామున సుమారు 2 గంటలకు హైదరాబాదు సనత్ నగర్ నివాసి మహమ్మద్ అబ్దుల్ ఖలీక్( 25), అతని స్నేహితులు మహమ్మద్ కైసర్ అలీ, అబ్దుల్లా అంజాద్, టీఎస్10 ఈజీ 1262 నెంబర్ గల కార్ ను తీసుకొని డ్రైవర్ మహమ్మద్ యాసీన్ ఖాన్ నడుపుచుండగా,హైదరాబాద్ నుండి విజయవాడ కు మేకలు కొనుకరావడానికి వెళుతున్న మార్గ మధ్యలో మహమ్మద్ అబ్దుల్ ఖలీక్ కారు తీసుకొని తను నడుపుకుంటు వస్తుండగా శుక్రవారం ఉదయం సుమారు 6:30 గంటలకు బరాఖత్ గూడెం గ్రామం ప్లై ఓవర్ మీదికి వచ్చేసరికి కార్ ను అతివేగంగా అజాగ్రత్తగా నడిపినందున కార్ అదుపు తప్పి కుడి వైపు డివైడర్ కు ఢీకొని రోడ్డు పై ఫల్టీ పల్టీ కొట్టింది. మహమ్మద్ అబ్దుల్ ఖలీక్ తలకు ఇతర చోట్ల బలమైన గాయాలు కావడంతో హుటా హుటిన కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు కు 108 అంబులెన్స్ లో తరలిస్తుండగా మార్గ మధ్యలోకి వెళ్ళేసరికి మృతి చెందినాడు. మృతుడు హౌస్ కీపర్ గా ప్రైవేట్ జాబ్ చేస్తున్నాడని మృతునికి అక్క, బాబాయి మహమ్మద్ అబ్దుల్ హబీబ్ ఫిర్యాదు మేరకు, ఏ ఎస్ఐ వెంకటరత్నం కేసు నమోదు చేసినట్లు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## ఎమ్మెల్యే వివేక్ చొరవతో తీరిన నీటి కష్టాలు



**నేటి సాక్షి,చెన్నూరు రూరల్ :** చెన్నూరు మండలంలోని రాయిపేట గ్రామంలో కొంతకాలంగా నెలకొన్న తాగునీటి ఇబ్బందులు తొలగిపోయాయి. నీటి కోసం అవస్థలు పడుతున్నామని బోర్ వేసి తమ కష్టాలు తీర్చాలని ఇటీవల ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి ఈ గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేశారు. సమస్య తెలపగానే వెంటనే స్పందించి వారికి విశాఖ చారిటబుల్ ట్రస్టు ద్వారా బోర్ వేయించడం వలన రాయపేట గ్రామ ప్రజలు నాయకులు సంతోషాన్ని వ్యక్తపరుస్తూ కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజులలో అభివృద్ధి పథంలో నడిపించే నాయకుడే కావాలని కోరుతున్నారుమోహన్ రెడ్డి గండు పోచం దాగం శ్రీకాంత గోగు మహేష గోగు రామయ్య ధాగంవెంకటేష్ గండు నగేష్ పొట్టల చంద్రయ్య జడి బానయ్యా జడి శేకర్ పొట్టల కిష్టయ్య పాల్గోన్నారు

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
11
శనివారం
17 మే 2025

## వట్టే వారి వివాహ వేడుకలలో పాల్గొన్న బీసీ ఉద్యమ నేత వట్టే జానయ్య యాదవ్



**నేటి సాక్షి, మునగాల (పాముల రాఘవేందర్) :** మిర్యాలగూడెం పట్టణం లోని శ్రీమన్నారాయణ గార్డెన్స్ లో శుక్రవారం వట్టె సైదులు యాదవ్ పూలమ్మ దంపతుల కుమారుని వివాహ మహోత్సవంలో తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ సమన్వయకర్త వట్టే జానయ్య యాదవ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో అవుదొడ్డి శివ యాదవ్, కేశబోయిన మల్లయ్య యాదవ్, వల్లాల సైదులు యాదవ్, పెద్దబోయిన జానకిరాములు, లింగమల్లు, ఎర్పుల రాజు, కళ్ళేట్లపల్లి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## కొయ్యలు కాల్చొద్దు..కలియదున్నండి



**నేటి సాక్షి, ఎండపల్లి (రియాజ్):** వరి కొయ్యలు కాల్చొద్దని కలియ దున్నితే మేలు అని మండల వ్యవసాయ అధికారి కమల్ల మహేష్ పత్రిక ప్రకటన ద్వారా రైతులకు సూచించారు. వరి పంటను యంత్రాలతో కోతలు చేయడం వల్ల కొయ్యలు పైకి ఉండటంతో రైతులు మరో (ఖరీఫ్) పంట వేసే క్రమంలో కొయ్యలను తగలబెట్టడం జరుగుతుందని ఇది పూర్తిగా అవగాహన రాహిత్యమని ఏవో అన్నారు. ఇలా కాల్చడం వల్ల వాతావరణ కాలుష్యంతో పాటు అధిక ఉష్ణోగ్రత వల్ల భూమిలో సేంద్రియ కర్బన శాతం తగ్గి భూసారం కోల్పోయి పంట దిగుబడికి మేలు చేయు సూక్ష్మ జీవులు నశించుతాయని, వరి కొయ్యల్లో ఉండే నత్రజని, భాస్వరం, పొటాష్ వంటి పోషకాలు ఆవిరై భూమి నిర్జీవంగా మారుతుందని దీంతో పంటల దిగుబడి తగ్గుతుందని, ఈ చర్యకు బదులుగా కొయ్యలను కలియ దున్నితే సేంద్రియ కార్బన్ శాతం పెరుగుతుందని, దీనికి తోడుగా దున్నేటప్పుడు సూపర్ పాస్ఫేట్ చల్లితే కొయ్య కర్ర మురిగి భూమికి పోషకాలు లభిస్తాయని ఇది డీఏపీ ఏరువుల వాడకం, పంట పెట్టుబడి ఖర్చులను తగ్గించి దిగుబడిని పెంచుతుందని ఇది రైతులకు మేలు చేకూర్చే అంశంగా ఏవో మహేష్ పేర్కొన్నారు.

## ఎస్సీ కులం సర్టిఫికెట్స్ అందించిన...



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** జోగులాంబ గద్వాల జిల్లాలో గత 30 సంవత్సరాలుగా ధోంబర కులం వారికి SC కులం సర్టిఫికెట్స్ లేనందువలన, వారి పిల్లల భవిష్యత్తు ఇబ్బంది పడిన పరిస్థితులలో, వారి యొక్క దొంబర రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు, ఉమ్మడి మహబూబ్నగర్ SC 57 ఉప కులాల జిల్లా అధ్యక్షుడు హెూలియ దాసరి ఆకుల రామచంద్రుడు స్పందించి, వారి యొక్క సమస్యలను విని, MRO ఆఫీస్ నందు, వారి యొక్క సమస్యలను MRO కు వినిపించి, కొన్ని నెలలపాటు నిరంతరంగా, వినతి పత్రాలు ఇస్తూ, GO కాపీలను ఇస్తూ, దొంబర కులస్తుల జీవన విధానమును, వారి యొక్క స్థితిగతులను వివరిస్తూ నేడు వారికి SC కులం సర్టిఫికెట్స్ రా వటానికి కృషి చేసినటువంటి హెూ లియ దాసరి ఆకుల రామచందర్, SC 57 ఉప కులాల ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షునికి, మేము ఎంతో రుణం పడి ఉంటామని, ధోంబర కులస్తులు కృతజ్ఞతతో తెలపడమైనది. ఈ కార్యక్రమంలో ఎస్సి 57 ఉపకులాల రాష్ట్ర ఉపాధ్యక్షులు దొబ్బర దివాకర్ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు రామచందర్ గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి పోలీస్ వందనం



**నేటి సాక్షి - జగిత్యాల జిల్లా స్టాఫర్ ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా పర్యటన కోసం రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం రాత్రి జగిత్యాల కలెక్టరేట్ కు చేరుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కలెక్టర్ సత్యప్రసాద్ ఎస్పీ అశోక్ కుమార్ అదనపు కలెక్టర్ బిఎస్ లత, అధికారులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.

# మరో సారి తెరపైకి వచ్చిన జూరాల పాకాలను అడ్డుకుంటాం

### బీజేపీ జోగులాంబ గద్వాల జిల్లా మాజీ అధ్యక్షులు .రామచంద్రారెడ్డి



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** కృష్ణ బేసిన్ నుండి గోదావరి బేసిన్ కు నీళ్లు ఎలా తరలిస్తారు గోదావరి నది నుండి ఏటా 1000 TMC లకు పైగా సముద్రం లోకి వెళుతున్నాయి ఉమ్మడి పాలమూరు జిల్లా లో ఉన్న RDS, నెట్టంపాడు, గట్టు, భీమా, కల్వకుర్తి, కోయిల్ సాగర్,పాలమూరు రంగారెడ్డి, ప్రాజెక్టులు పూర్తికాకుండా ఎలా ప్రతిపాదిస్తారు 2 లక్షల కోట్లు ఎలాతెస్తారు నిన్న ఇంజనీరింగ్ ఉన్నత అధికారుల సమావేశం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూరాల నుండి పాకాల ప్రాజెక్టు ప్రతిపాధన గురించి రావడం చాలా బాధాకరం ఉమ్మడి జిల్లాలో దశాబ్దాల కాలం నుండి పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టుల ను ప్రక్కన పెట్టి పాకాలకు అతి సమీపంలో గోదావరి నది నుండి కాకుండా 400 KM దూరం ఉన్న పాకాల కు నీళ్లు తరలిస్తాం అంటే జిల్లా ప్రజలు ఊరుకోరు అని 2014 ఈ ప్రతిపాధన వస్తే ఉమ్మడి జిల్లా లో అన్ని నియోజకవర్గాలలో పెద్దయత్తున ఉద్యమం చేశామని ముందు RDS చివరి ఆయకట్టు వరకు, నెట్టెంపాడు పూర్తి, గట్టు ప్రాజెక్టు పూర్తి, భీమా, కోయిల్ సాగర్, కల్వకుర్తి, ,పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులు వెంటనే పూర్తిచేయాలని అన్నారు లేని పక్షం లో జిల్లా లో ఉన్న రైతులు, ప్రజలు తో కలుపుకొని ఉద్యమ కార్యాచరణ సిద్ధం చేస్తామని అన్నారు ఈ కార్యక్రమం లో అయిజ పట్టణం & మండల, అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి, గోపాలకృష్ణ, నాయకులు లక్ష్మణ్ గౌడ్, నాగరాజు తదితరులు పాలుగోన్నారు...

# కామ్రేడ్ మారోజు వీరన్న 26వ వర్ధంతి వేడుక

### సిపిఐ, ఎంఎల్ ,న్యూ డెమోక్రసీ పార్టీ. జిల్లా నాయకులు



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** గద్వాల జిల్లా కేంద్రం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ, కార్యాలయంలో, కామ్రేడ్.. మారోజు వీరన్న చిత్రపటానికి నివాళులర్పించారు ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ. వందల సంవత్సరాలుగా పీడనకు గురైన తెలంగాణ విముక్తి కోసం ప్రత్యేక తెలంగాణ సాధన కోసం తెలంగాణ మహాసభ ను ఏర్పాటు చేసి మలిదశ తెలంగాణ ఉద్యమాన్ని ప్రారభించడమే కాకుండా ఏక కాలంలో తెలంగాణలో బహుజన రాజ్య స్థాపన కోసం దేశంలోనే అత్యున్నత, ఆదర్శవంతమైన పోరాటం చేసిన కామ్రేడ్ మారోజు వీరన్నను ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం బూటకపు ఎన్కౌంటర్ లో కాల్చి చంపింది అని అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే, బాబాసాహెబ్ అంబేద్కర్, కాన్షీరామ్ చూపిన సిద్ధాంత మార్గములో సామాజిక న్యాయం, బహుజన రాజ్యం కోసం దేశంలోనే వినూత్నంగా ఉద్యమాన్ని ప్రారంభించిన కా. మారోజు వీరన్న ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకొని బడుగు బలహీన వర్గాలరాజ్య స్థాపనకు కృషి చేయాల్సిన అవసరముంది అని అన్నారు. వీరన్న 26 వ వర్ధంతి పురస్కరించుకొని బహుజన రాజ్య స్థాపన కోసం బీసీ, ఎస్సీ, ఎస్టీ, సమాజం చేయి చేయి కలిపి రాజకీయంగా ముందుకు సాగాల్సిన అవసరముంది. సామాజిక న్యాయం, బహుజన రాజ్యం అనే నినాదంతో తెలంగాణలో ఉధృతంగా కొనసాగుతున్న ఉద్యమాన్ని వీరన్న స్ఫూర్తితో, వీరన్న సిద్ధాంతంతో మరింత శాస్త్రీయంగా ముందుకు తీసుకపోవాల్సిన అవసరముంది అని అన్నారు.. ఈ కార్యక్రమంలో.. ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి, జమ్మి చెడు కార్తీక్, పి వై ఎల్, జిల్లా అధ్యక్షులు. బీరెల్లి దానయ్య, సిపిఐ ఎంఎల్ నాయకులు. హరీష్ కుమార్, గంజిపేట కోళ్ల అంజి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం



**నేటిసాక్షి, మిర్యాలగూడ రూరల్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో రైతుల కోసం నిర్వహిస్తున్న వినూత్న కార్యక్రమం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం శుక్రవారం మండల పరిధిలోని జప్తి వీరప్పగూడెం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు గ్రామంలోని రైతులతో కలిసి మాట్లాడుతూ, అధిక దిగుబడులు రావడానికి ఎలాంటి విత్తనాలు, ఎలాంటి ఎరువులు వాడాలో రైతులకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ, రైతులు అధిక దిగుబడి రావడానికి కాలానికి అనుగుణంగా పంటలను మార్చడంతో పాటు పంట దిగుబడులు పెరిగే విత్తనాలు ఉపయోగించాలని, దానికి కావలసిన సలహాలు సూచనలు ఇవ్వడానికి వ్యవసాయ శాఖ అధికారులు నిత్యం రైతులకు అందుబాటులో ఉంటూ, గ్రామాలను సందర్శించాలని, ఫెస్టిసైడ్స్ ఎరువులు వాడకాలను తగ్గిస్తూ సేంద్రీయ ఎరువులు వాడకాలను పెంచాలని రైతులను కోరారు. ప్రభుత్వం విత్తనాలపై సప్సిడి అందిస్తుందని ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని, నాణ్యమైన పంటలను సాగు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు, గ్రామస్థులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషర్ పోకడపై-బిజెపి ఆధ్వర్యంలో నిరసన

### "మిర్యాలగూడ" కమిషనర్ ను వెంటనే సస్పెండ్ చేయండి.- బిజెపి నాయకులు



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట పట్టణ బిజెపి నాయకులు మున్సిపల్ కమిషనర్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ, పట్టణంలోని ప్రజా సమస్యలను మున్సిపల్ కమిషనర్ విస్మరిస్తున్నారని, ప్రజలకు అందుబాటులో ఉండకుండా శానిటేషన్, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ ప్రతి విభాగంలో కమిషనర్ విపరీతమైన లంచాలు తీసుకుంటున్నారని నాయకులు ఆరోపించారు. ప్రజా సమస్యను తెలుపుదామంటే, ఎప్పుడూ అందుబాటులో ఉండరని ఆవేదన వ్యక్తం చేశారు. మిర్యాలగూడ పట్టణంలో అక్రమ కట్టడాలు (షెటర్స్) 100 ల సంఖ్యలో అక్రమంగా నిర్మిస్తున్నారని, ప్రతి దానికి ఒక రేటు నిర్ణయించి పట్టణ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాన్నారు, గత మూడు, నాలుగు నెలలుగా షానిటేషన్ సిబ్బందికి జీతాలు కూడా చెల్లించలేదని, కమిషనర్ కు అనుకూల అనుకూలమైన వారికి మాత్రం వెంటనే జీతాలను చెల్లిస్తున్నారని ఆరోపించారు. పట్టణంలోని ప్రతి వార్డులో దోమల మందును కొట్టడం లేదన్నారు. సకాలంలో చెత్త బండ్లు కూడా రావడం లేదని, ఇలాంటి చేతకాని అవినీతి కమిషనర్ ను వెంటనే సస్పెండ్ చేయాలని బిజెపి నాయకులు మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రేపాల పురుషోత్తం రెడ్డి, బిజెపి వన్ టౌన్ అధ్యక్షులు బంటు గిరి, కార్యదర్శి కొంగరి వెంకటరమణ, మూల రాజిరెడ్డి, బంటు యాదగిరి, అనిమండ్ల సోములు, ఎడవల్లి నాగరాజు, నక్క రవి, నల్ల రమేష్, మోదాల అశోక్, నక్క శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం
17 మే 2025



# చివరి గింజ వరకు మద్దతు ధరపై ధాన్యం కొనుగోలు

- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- తడిచిన ధాన్యాన్ని రైతుల సంక్షేమం దృష్టిలో ఉంచుకొని కొనుగోలు చేయాలి
- హమాలీలు, రవాణా వాహనాల కొరత లేకుండా పకడ్బందీ చర్యలు
- ధాన్యం కొనుగోలు, రేషన్ కార్డుల జారీ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్



**నేటి సాక్షి - జగిత్యాల జిల్లా స్టాఫర్ ( రాధారపు నర్సయ్య ) :** యాసంగి సీజన్ లో తెలంగాణ రైతులు పండించిన వరి ధాన్యం చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడం జరుగుతుందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే.రామ కృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ లతో కలిసి ధాన్యం కొనుగోలు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. రైతులు పండించిన ప్రతి గింజ మద్దతు ధర పై కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని..మన దగ్గర రికార్డ్ స్థాయిలో 57 లక్షల ఎకరాలలో వరి పంట సాగు జరిగిందని, ప్రభుత్వం దాదాపు 17 వేల కోట్ల ఖర్చు చేస్తూ 70 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలు చేస్తుందని , వీటికి అదనంగా సన్న రకం ధాన్యానికి క్వింటాల్ 500 రూపాయల బోనస్ చెల్లిస్తున్నామని అన్నారు.

**48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు**

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ట్యాబ్ ఎంట్రీ పూర్తిచేసిన 48 గంటల్లో రైతులకు ఖాతాలో డబ్బు జమ అవుతుందని అన్నారు. భారీ స్థాయిలో కొనుగోలు జరుగుతున్నప్పటికీ మీడియాలో సరిగ్గా కవర్ కావడం లేదని అన్నారు. పత్రికలలో వచ్చే నెగటీవ్ వార్తలకు స్పందించాలని.. తప్పుడు వార్తలను తిప్పికొట్టాలని సమస్యలు ఏవైనా ఉంటే పరిష్కరించాలని అన్నారు.రాబోయే 15 రోజులలో కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రానున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీలు, రవాణా వాహనాల కొరత రాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని మంత్రి కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు.కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన గన్ని బ్యాగ్లు, టార్ఫాలిన్ కవర్లు అందుబాటులో పెట్టాలని అన్నారు.రైస్ మిల్లర్లతో కలెక్టర్, ఉన్నతాధికారులు చర్చించాలని, జిల్లాలలో అవసరమైతే ఇంటర్మీడియట్ గోదాములకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించాలని అన్నారు.అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. తడిచిన ధాన్యాన్ని కూడా రైతు సంక్షేమం దృష్టిలో ఉంచుకొని కొనుగోలు చేయాలని మంత్రి జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు.రైతుల దగ్గర నుంచి మద్దతు ధర పై ధాన్యం కొనుగోలు చేయడం ప్రాధాన్యతగా అత్యవసర పరిస్థితుల్లో డిఫాల్ట్ రైస్ మిల్లర్లకు దానం కేటాయింపు చేయడానికి అనుమతులు కూడా కలెక్టర్లకు జారీ చేస్తున్నామని తెలిపారు.

**కొత్త రేషన్ కార్డులు..**

జనవరి 26, 2025 తరువాత మన రాష్ట్రంలో నూతనంగా 1,57, 467 రేషన్ కార్డులను పంపిణీ చేశామని, వీటి ద్వారా 16 లక్షల 67 వేల 936 మంది ప్రజలకు అదనంగా రేషన్ అందుతుందని మంత్రి తెలిపారు. మీసేవ కేంద్రాలు, ప్రజా పాలన కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తుల విచారణ పూర్తి చేసి అర్హులకు రేషన్ కార్డులను జారీ చేయాలని మంత్రి తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణా రావు మాట్లాడుతూ.. ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని, ప్రభుత్వా నిబంధనల ప్రకారం కలెక్టర్లు ప్రణాళిక బద్ధంగా యాసంగి పంట కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని సీఎస్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను రెగ్యులర్ గా కలెక్టర్లు తనిఖీ చేయాలని, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు.ప్రతి రోజు జరుగుతున్న కొనుగోలు ప్రక్రియ పురోగతి పై కలెక్టర్ మీడియా సమాచారం అందించాలని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా కొనుగోలు ప్రక్రియలు ఇబ్బందులు వస్తే వెంటనే పరిష్కరించి ఆ సమాచారం కూడా రైతులకు మీడియా ద్వారా తెలియజేయాలని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న పౌర సరఫరాల శాఖ కమిషనర్ డివస్ చౌహన్ మాట్లాడుతూ..రాష్ట్రంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా 7 లక్షల 70 వేల 477 మంది రైతుల నుంచి 49 .53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 8 వేల 42 కోట్లు మద్దతు ధర కింద చెల్లించామని అన్నారు.గతం కంటే అధికంగా ఈ యాసంగి సీజన్ లో మనం ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు. మే 15 నాటికి 2022-23 రబీ సీజన్ లో 25.35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, 2023-24 రబీ సీజన్ లో 32.93 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యము కొనుగోలు చేస్తే ఈ సంవత్సరం 49.53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు.ప్రతి రోజు అదనపు కలెక్టర్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహిస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షిస్తున్నామని అన్నారు. మే నెలాఖరు నాటికి పకడ్బందిగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు.ధాన్యం రవాణా కు వాహనాల ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని, కలెక్టర్, ఆర్.టి.ఓ , పోలీస్ అధికారులు సమన్వయంతో ఖాళీగా ఉన్న లారీలను పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలుకు కేటాయించాలని అన్నారు. రైస్ మిల్లుల వద్ద ధాన్యం బస్తాల అన్ లోడింగ్ ఆలస్యం కాకుండా చూడాలని, హమాలీల కొరత ఉండకుండా జాగ్రత్త పడాలని అన్నారు.ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేకంగా మానిటర్ చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు తాళ్ళు, తరుగు పేరు మీద ఎటువంటి కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద గన్ని బ్యాగులు ఉండాలని రైతులకు నేరుగా ఇవ్వవద్దని, మనం కొనుగోలు చేసిన ధాన్యం నింపేందుకు మాత్రమే వినియోగించాలని అన్నారు.

**రేషన్ కార్డుల ప్రక్షాళన..**

గత ఆరు నెలల కాలంలో రేషన్ తీసుకోకపోవడం, ఇతర రాష్ట్రాలకు చెందిన డూప్లికేట్ బెనిఫిషరీ, చనిపోయిన వారి పేర్లు ఉండటం వంటి వివిధ కారణాల వల్ల భారత ప్రభుత్వం నుంచి వచ్చిన సమాచారం ప్రకారం 96 వేల 240 రేషన్ కార్డుల పరిధిలోని లక్షా 62 వేల 777 మందు లబ్ధిదారులు అనుమానాస్పదంగా ఉన్నారని, జిల్లాల వారీగా సంబంధిత జాబితా అందించామని, వీటిపై విచారణ చేసి వివరాలు సమర్పించాలని కలెక్టర్ లకు సూచించారు.ఈ సమావేశంలో జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బీఎస్ లతా, జిల్లా పౌరసరఫరాల శాఖ, వ్యవసాయ, కోపరేటివ్ అధికారులు పాల్గొన్నారు.

# చెరువు మట్టి తరలింపు-రంగంలోకి రెవెన్యూ పోలీస్

- సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం త్రిపురవరం గ్రామంలో రెవిన్యూ అధికారులను నిలదీసిన గ్రామస్తులు
- అక్రమంగా మట్టిని తరలిస్తున్న ప్రోక్లేనర్, లారీలను అడ్డుకున్న గ్రామస్తులు

**నేటి సాక్షి కోదాడ (అనంతగిరి) :** సూర్యాపేట జిల్లా అనంతగిరి మండల పరిధిలోని త్రిపురవరం గ్రామంలో అక్రమంగా అనుమతులు లేకుండా గిద్దెకుంట చెరువు





నుండి తరలిస్తున్న మట్టి వాహనాలను గ్రామస్తులు అడ్డుకున్నారు. రోడ్డు పనుల పేరుతో మట్టిని దళారులు వాణిజ్య అవసరాలకు తరలిస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు . రెవెన్యూ అధికారులు అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్న వారికి వత్తాసు పలుకుతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఓ మాజీ ఎమ్మెల్యే కుమారుడు కాంట్రాక్టర్ కావడంతో అనుమతులు లేకుండానే మట్టిని తరలిస్తున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. పోలీస్ రెవెన్యూ అధికారులు అనుమతులు లేకపోయినా ఉన్నాయని గ్రామ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని చెరువు మట్టిని వివిధ అవసరాలకు గ్రామానికి ఉపయోగపడే విధంగానే ఉపయోగించాలని మట్టిని తరలించడం ద్వారా రానున్న రోజుల్లో గ్రామ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటామని తెలియజేశారు. గ్రామం నుండి మట్టిని తరలించడం ద్వారా రోడ్లు పూర్తిగా ధ్వంసం అయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. ఉన్నత అధికారులు స్పందించి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న మట్టి తవ్వకాలను వెంటనే నిలుపుదల చేసి గ్రామంలో బహుళ ప్రయోజనాలకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు

# మానవీయ కోణంలో భూసమస్యలు పరిష్కరించాలి

- క్షేత్రస్థాయిలో పర్యటన చేయండి
- ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలి..



**నేటి సాక్షి - జగిత్యాల జిల్లా స్టాఫర్ ( రాధారపు నర్సయ్య ) :** జిల్లా కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ఎప్పటికప్పుడు భూ సమస్యలను మానవీయ కోణంలో పరిష్కరించాలనీ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. మానవీయ కోణంలో రెవెన్యూ సదస్సుల్లో ప్రజల నుంచి వచ్చిన భూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. శుక్రవారం రాత్రి జగిత్యాల కలెక్టరేట్లో పైలెట్ మండలాల్లో భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సుల నిర్వహణ తీరు తెన్నులు.. భూ సమస్యల పరిష్కారం.. ఆయా జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పై మంత్రి శ్రీనివాస్ రెడ్డి కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ లు అడ్లూరి లక్ష్మణకుమార్, ఆది శ్రీనివాస్ జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఆయా జిల్లాల్లో పైలెట్ మండలాల్లో రెవెన్యూ సదస్సుల నిర్వహణ తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్లు మానవీయ కోణంలో భూ సమస్యలు పరిష్కరించాలని ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో భూ సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఉమ్మడిజిల్లా కలెక్టర్లు సమన్వయంతో కలిసి పనిచేస్తూ భూ సమస్యలను పరిష్కరించాలని పేర్కొన్నారు.

**నిర్లక్ష్యంగా ఉండే అధికారులపై కఠినంగా ఉండండి**

ప్రజలు రైతులు ఇబ్బందులు పడకుండా ఎప్పటికప్పుడు ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం పాటుపడాలని సూచించారు. పెండింగ్లో ఉన్న భూ సమస్యల పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలో మంత్రి కలెక్టర్లకు సూచనలు సలహాలు అందజేశారు.నిర్లక్ష్యంగా వ్యవహరించే రెవెన్యూ అధికారులపై కఠినంగా వ్యవహరించాలని కలెక్టర్లకు సూచించారు. అధికారులు బాధ్యతాయుతంగా విధంగా పనిచేసేలా కలెక్టర్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని పేర్కొన్నారు. ప్రజలు రైతుల సంక్షేమం కోసమే అధికారులు పనిచేయాలని సూచించారు. అలాగే కరీంనగర్ ఉమ్మడి జిల్లాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు త్వరగా చేపట్టాలని పేర్కొన్నారు.

# ఇటుక బట్టిల యజమానులను ఆదుకోవాలి



**నేటి సాక్షి, నారాయణ పేట, మే 16 :** నారాయణపేట జిల్లాలోని గత రెండు, మూడు రోజులుగా అక్కడక్కడ అకాల వర్షాలతో ఇటుక బట్టీలు ,నీటి పాలయ్యాయని, నేలపాలయ్యాయని లక్షల రూపాయలు వెచ్చించి ఇటుకలు తయారు చేయిస్తున్న ఇటుక యజమానులకు తీవ్ర నష్టం జరిగిందని సిపిఎం జిల్లా కార్యదర్శి జి వెంకటరామిరెడ్డి శుక్రవారం రోజు ఒక ప్రకటనలో తెలిపారు.అకాల వర్షాలతో నష్టపోయిన ఇటుక బట్టి యజమానులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

# ప్రభుత్వ విద్యాధికారిణి పై ఉపాధ్యాయుడి దాడి

**నేటి సాక్షి - ధర్మపురి ప్రతినిధి ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** ధర్మపురి మండలం దోనూర్ గ్రామం లో జడ్పీహెచ్ఎస్ లో PTA సమావేశం నిర్వహించినారు ఇట్టి సమావేశంలో జడ్.పి.హెచ్.ఎస్ మరియు ఎంపీపీ ఎస్ కు చెందిన ఉపాధ్యాయులు తల్లిదండ్రులు సంయుక్తంగా పాల్గొన్నారు. సమావేశం ముగిసిన అనంతరం ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు మాట్లాడుకొనుటగా దోనూరు జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న SGT గడిపెల్లి మహేష్ అను అతను దోనూరు ఎంపీపీఎస్ లో పనిచేస్తున్న SGT కాసెట్టి రమేష్ ను మరియు ధర్మపురి ఎంఈఓ అయినా సీతా లక్ష్మిని చేతులతో కొట్టి అసభ్య పదజాలంతో తిట్టినాడు. ఎంఈఓ సీతా లక్ష్మీ గతంలో అతని ప్రవర్తపైన సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినారు దానిని మనసులో పెట్టుకొని అతడు శుక్రవారం రోజున ఈ చర్యకు పాల్పడినరని మీ అంతు చూస్తాను మరియు చంపుతా అని బెదిరించినాడు అని ఎంఈఓ సీతా లక్ష్మి ధర్మపురి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. జరిగిన సంఘటన పై కేసును నమోదు చేసుకొని దర్యాప్తు చేయటం జరుగుతుంది.అని ఎస్ ఐ పి ఉదయ్ కుమార్ తెలిపారు

# పాలనా వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే అరెస్టులు

## తిరుపతి ఎంపీ గురుమూర్తి

**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** మాజీ ఐఏఎస్ అధికారి ధనుంజయ్ రెడ్డి, మాజీ ప్రభుత్వ అధికారి కృష్ణమోహన్ రెడ్డి అక్రమ అరెస్టులను తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి తీవ్రంగా ఖండించారు. ఈ అరెస్టులు పూర్తిగా అప్రజాస్వామికమని, ఆధారాలు లేకుండా, కక్ష పూరితంగా రాజకీయ కుట్రతో ఈ అరెస్టులు జరగడం దారుణమన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడం కోసం, ప్రజల దృష్టిని మరల్చే ఉద్దేశంతో డైవర్షన్ రాజకీయాలు నడుపుతున్నారని మండిపడ్డారు. విపక్ష నాయకులతో పాటు, ప్రభుత్వానికి చెందిన మాజీ అధికారులపై అక్రమ కేసులు నమోదు చేయడం తగదని హితవు పలికారు. లిక్కర్ కేసు వ్యవహారంలో తగిన ఆధారాలు లేకుండానే అరెస్టులు జరుగుతున్నాయని, ఇది ప్రభుత్వ అరాచక పాలనకు పరాకాష్ట అని దుయ్య బట్టారు. ప్రజలు ఈ చర్యలను గమనిస్తున్నారని, ప్రజలే కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజు దగ్గరలోనే ఉందన్నారు.ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డిల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.

# మెరుగైన బోధన అందించేందుకు పటిష్ట కార్యాచరణ

## జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్





**నేటి సాక్షి - జగిత్యాల జిల్లా స్టాఫర్ ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల పట్టణంలోని ఓల్డ్ హైస్కూల్ జడ్పీహెచ్ఎస్ బాలురు, జడ్.పి.హెచ్.ఎస్ బాలికల పాఠశాలల్లో ఉపాధ్యాయులకు నిర్వహించిన వేసవి శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రభుత్వ పాఠశాలల్లో చదివేందుకు వచ్చే విద్యార్థులకు మెరుగైన బోధన అందించేందుకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు. శుక్రవారం జగిత్యాల పట్టణంలోని ఓల్డ్ హైస్కూల్ జడ్పీహెచ్ఎస్ బాలురు, జడ్.పి.హెచ్.ఎస్ బాలికల పాఠశాలల్లో ఉపాధ్యాయులకు నిర్వహించిన వేసవి శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ..విద్యా శాఖలో ఒకే రోజు మార్పు సాధ్యం కాదని, నిర్విరామంగా ప్రయత్నం జరుగుతూ ఉండాలని అన్నారు. టీచర్ వృత్తి లో మనం కొనసాగడానికి ఒకే కారణం ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే పిల్లలు మాత్రమేనని, నిరుపేద రైతులు, కూలీలు, బడుగు బలహీన వర్గాల కుటుంబాల నుంచి వచ్చిన పిల్లల జీవితాలను బాగు చేసే అవకాశం మనకు లభించిందని అన్నారు.

**సూపర్ పవర్ ఎదిగే అవకాశం ఉంది**

భారత దేశంలో యువతకు మంచి విద్య నైపుణ్యం అందించగలిగితే సూపర్ పవర్ గా ఎదుగుతామని అన్నారు. చదువుకునేందుకు సామర్థ్యం లేని పిల్లలు మన దగ్గర ఎవరూ లేరని, సమాజంలో మంచి పునాది ఉండాలంటే ఉపాధ్యాయులు కీలకమని అన్నారు.

**మే-13 నుంచి మే-31 వరకు..**

జగిత్యాల జిల్లాలోని ఉపాధ్యాయులకు మే 13 నుంచి మే 31 వరకు కంటెంట్ ఎన్ రిచ్మెంట్, డిజిటల్ ఎడ్యుకేషన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లైఫ్ స్కిల్స్ లెర్నింగ్ అవుట్ కమ్స్ వంటి అంశాల పై గణిత , సోషల్ మండల రిసోర్స్ పర్సన్, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లు, ఐఆర్పీ లకు శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు.ఉపాధ్యాయులంతా చిత్తశుద్ధితో కృషి చేస్తే విద్యార్థుల జీవితాల్లో మంచి మార్పు వస్తుందని, వేసవి శిక్షణలో నేర్చుకున్న అంశాలను బోధనలో ఉపాధ్యాయులు అమలు చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రామ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.